

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

4-1-2024 గురువారం సంపుటి : 29 సంచిక : 335, పేజీలు : 10+4 వెల : 6.50


మహిళా రిజర్వేషన్‌కు మోకాలొడ్డిన కాంగ్రెస్

అసోంలో ఘోర ప్రమాదం: 14 మంది దుర్మరణం

5లో








బుధవారం విజయవాడలో డివైఎఫ్ఐ కార్యకర్తలు బొత్స ఇంటి ముట్టడికి వెళ్తున్న దృశ్యం

# డిఎస్సీ ఇంకా ఎప్పుడు?

## నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని నిరుద్యోగుల ఆందోళన

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** డిఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేసి నిరుద్యోగ ఉపాధ్యాయులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ సిపిఎం అనుబంధ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో బుధవారం విజయవాడలో ఆందోళన చెపట్టారు. డీవైఎఫ్ఐకి చెందిన పలువురు కార్యకర్తలు ప్రదర్శనగా విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ క్యాంపు కార్యాలయం వద్దకు వెళ్లి ముట్టడికి ప్రయత్నించారు. డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలంటూ నినాదాలు చేసారు.
సిఎం జగన్,విద్యాశాఖ మంత్రి బొత్సాకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు.ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని ప్రభుత్వం ≫2

# అవ్వ, తాతల పెన్షన్ ఇక రూ. 3 వేలు



బుధవారం కాకినాడలో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న సిఎం జగన్

● రాష్ట్ర వ్యాప్తంగా 8 రోజుల పాటు పెన్షన్ల పెంపు ఉత్సవాలు ● 66.34 లక్షల మందికి లబ్ధి ● దాదాపు రూ. 2 వేల కోట్ల వ్యయం ● రాష్ట్రం మార్పు దిశగా పయనిస్తోంది: సిఎం జగన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 3, (ప్రభాతవార్త):** ప్రతీ అవ్వా.. తాత.. ముఖంలో చిరునవ్వు చూసే రోజు వైఎస్ఆర్ పింఛన్ కానుక తీసుకుంటున్న రోజు నాకు ఎంతో సంతోషంగా ఉంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి అన్నారు. కాకినాడలో జరిగిన వైఎస్ఆర్ పింఛన్ కానుక పెంపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జగన్ మాట్లాడుతూ మీ అందరి చక్కటి చిరునవ్వుల మధ్య మీరు చూపిస్తున్న ప్రేమానురాగాలు, ఆత్మీయతల మధ్య దేవుడి దయతో మరో మంచి కార్యక్రమం జరుగుతుంది. ఈ రోజు పెన్షన్ల పెంపు.. రూ.3వేల వరకు తీసుకుని పోతామని ఇచ్చిన మాట ప్రకారం దాన్ని నెరవేర్చి, మీ అందరి సంతోషాల మధ్య .. మీ సమక్షంలో ఈ కార్యక్రమం జరుపుకోవడం దేవుడు నాకిచ్చిన అదృష్టంగా భావిస్తున్నాను.
ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతీ అక్కకూ, చెల్లెమ్మకూ, ప్రతీ అవ్వాతాతలకు, ప్రతీ స్నేహితుడికి, సోదరుడికి హృదయపూర్వక కృతజ్ఞతలు. కొత్త సంవత్సరం అంటే కేవలం క్యాలెండర్‌లో ఒక మార్పు మాత్రమే కాదు. కొత్త సంవత్సరం అంటే అది ప్రతి ఒక్కరి జీవితంలో వారి ఆదాయం పెరగాలి. ఆనందంలో కూడా మెరుగైన పరిస్థితుల్లోకి వెళ్లాలి. అలాంటి గొప్ప కార్యక్రమంలో ఇవాళ పాలు పంచుకుంటున్నాను. ఇవాళ పెన్షన్ తీసుకుంటున్న వీళ్లందరి పరిస్థితిని ఒక్కసారి గమనిస్తే.. పెద్ద వయస్సు వల్ల కానీ, విధి రాత వల్ల అయితేనేమి తమను తాము పోషించుకోలేని పరిస్థితుల్లో తల్లడిల్లుతున్న, ఇబ్బందులు పడుతున్న 66.34 లక్షల మంది అవ్వా తాతలకు, అభాగ్యులకు, వితంతువులకు మంచి చేస్తూ.. మన ప్రభుత్వం సామాజిక పెన్షన్‌ను రూ.3వేలు చేసింది. ఈ రోజు మనం కేవలం ఈ66.34 లక్షల మందికి సంబంధించిన పెన్షన్‌లపై ప్రతి నెల ≫2

# రాజకీయాలను అపవిత్రం చేసిన జగన్



బుధవారం దాడి వీరభద్రరావు తదితరులకు పార్టీ కండువాకప్పి ఆహ్వానిస్తున్న చంద్రబాబు

## టిడిపి అధినేత చంద్రబాబు

పార్టీలో చేరిన వైఎస్సార్సీ సీనియర్ నేతలు సి.రామచంద్రయ్య, ద్వారకానాథ్ రెడ్డి, దాడి వీరభద్రరావు

అనంతపురం, బాపట్ల చీరాల, పార్వతీపురం నియోజకవర్గాల నుంచి పలువురు పార్టీలో చేరిక

**అమరావతి, జనవరి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రానికే జగనే పెద్ద అరిష్టమని, వైఎస్సార్సీ నేతలు రాక్షసుల మాదిరిగా రాష్ట్రాన్ని దోచుకున్నారని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అన్నారు.. జగన్ రాజకీయాల్లో లేకుండా ఉంటే రాష్ట్రంలో ఇంతటి విధ్వంసం జరిగేది కాదని, పోలవరం, రాజధాని అమరావతిని నాశనం చేశారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో వైఎస్సార్సీ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి అన్నమాటే లేదని, ఆవేదన వ్యక్తం చేశారు.. రాజకీయాలను జగన్ అపవిత్రం చేశారని, గెలిచిన ఎమ్మెల్యేలు ప్రజల కోసం 5 ఏళ్లు కష్టపడతారని అన్నారు.. కానీ వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు మాత్రం ఎంజాయ్ చేసి, రాష్ట్రాన్ని దోచుకున్నారని మండిపడ్డారు. వైఎస్సార్సీ ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య, రాయచోటి మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకానాథ్‌రెడ్డి సీనియర్ నాయకులు దాడి వీరభద్రరావు, ఆయన తనయులు దాడి రత్నాకర్, దాడి జైవీర్, బాపట్ల జిల్లా కర్లపాలెం జడ్పీటిసి పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, అనంతపురానికి చెందిన డాక్టర్ కె.రాజీవ్ రెడ్డితోపాటు పలువురు ముస్లిం నేతలు బుధవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరారు.. వీరికి చంద్రబాబు పార్టీ కండువాకప్పి సాదరంగా ఆహ్వానించారు..
అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ, మరో వంద రోజుల్లో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు అయిపోతాయని, 45 ఏళ్లుగా తాను రాజకీయాల్లో ఉన్నా 1978లో మొదటిసారి ఎమ్మెల్యే అయ్యానని చెప్పారు.. ఎంతోమంది సిఎంలను చూశానుగానీ, జగన్ లాంటి దారుణమైన సిఎంను నా జీవితంలో ఎపుడూ చూడలేదన్నారు.

**రాష్ట్రంలో ఎక్కడ చూసినా దందాలు, దోపిడీలే:** జగన్ సిఎం అయ్యాక రూ.12 లక్షల కోట్లు అప్పులు చేశారని, 75ఏళ్లుగా అభివృద్ధి చేసిన వ్యవస్థలను జగన్ విధ్వంసం చేశారన్నారు.. రాష్ట్రంలో రోడ్లు, వ్యవసాయం, విద్య, వైద్యం అన్నీ దెబ్బతిన్నాయన్నారు.. వైఎస్సార్సీ నేతల అవినీతి అక్రమాలపై ఎవరు మాట్లాడినా, దాడులు చేసికేసులు పెట్టారన్నారు. ఎక్కడ చూసినా దందాలు, దోపిడీలే అన్నారు. ప్రజలు అసహ్యించుకుంటుంటే జగన్ కొత్తగా ఆలోచించి ఎమ్మెల్యేలను మార్చుతున్నారన్నారు. ఐదేళ్లుగా మీ ఎమ్మెల్యేలు ≫2



# షర్మిలతో పాటు కాంగ్రెస్‌లో చేరుతా

## - మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీలో తాను చేరేందుకు సిద్ధంగా ఉన్నానని మంగళగిరి శాసనసభ్యుడు ఆళ్ల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు.మంగళగిరిలోని తన అనుచరులతో సమావేశమైన ఆళ్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ వైఎస్ కుటుంబంతో తన అనుబంధం కొనసాగుతుందన్నారు. షర్మిళ కాంగ్రెస్‌లో చేరిన వెంటనే తాను కాంగ్రెస్‌లో చేరతానన్నారు. తాను చంద్రబాబుపై వేసిన కేసులకు కట్టుబడి ఉంటానన్నారు.ఎట్టి పరిస్థితుల్లో ఈ విషయంలో రాజీలేదన్నారు.రాజధాని విషయంలో తన నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీలో చేరిన వెంటనే అందరికి చెబుతానన్నారు. తాను ఎన్నడు అమరావతికి వ్యతిరేకంగా న్యాయస్థానాల్లో ఎప్పుడు కేసులు వేయలేదన్నారు. సిఎం జగన్‌తో వ్యక్తిగత విబేధాలు లేవన్నారు.ఆయన తనను అనేక విషయాల్లో పక్కన పెట్టారన్నారు. మంగళగిరి అభివృద్ధి ప్రతిపాదిత నిధులు ఇవ్వలేద ≫2

# 'చిట్టి' ఇంటిదారి!

## మూడో ప్రయత్నాన్ని సఫలం చేసుకున్న వేణుగోపాల్

పంతం నెగ్గించుకున్న బోస్, జిల్లా మారిన వేణు

అమలాపురం పార్లమెంటులో ఒకరికి మొండిచేయి.. మరొకరికి జిల్లా మార్పు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 3, ప్రభాతవార్త:** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో ఉన్న వైఎస్సార్సీ అభ్యర్థులలో ఒకరికి మొండి చేయి చూపగా,మరొకరికి జిల్లా మార్పు జరిగింది.ప్రస్తుతం పి.గన్నవరం ఎమ్మెల్యేగా ఉన్న కొండేటి చిట్టిబాబుకు వైఎస్సార్సీ అధిష్ఠానం 2024లో జరగబోయే ఎన్నికలకు టికెట్ నిరాకరించడంతో ఆయన హతాశుడయ్యారు. చిట్టీ.. చిట్టీ అని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆప్యాయంగా పిలుస్తారని పలుమార్లు చెప్పుకున్న కొండేటి చిట్టిబాబు వైఎస్సార్సీ అధిష్ఠాన నిర్ణయంతో చిన్నబోయి ఇంటిదారి పట్టాల్సి వచ్చింది. పి.గన్నవరం వైసీపీ అసెంబ్లీ టికెట్ మారుస్తారని ఎప్పటినుండో ప్రచారంలో ఉన్నా గత పక్షం రోజుల క్రితం అధిష్ఠానం నుండి వచ్చినట్లు లీకులు ప్రచారం కావడంతో ఎమ్మెల్యే చిట్టిబాబు అనుకూల వర్గం ఆగ్రహం వ్యక్తం చేసింది. చిట్టిబాబుకి మరోసారి టికెట్ ఇవ్వకపోతే పార్టీ అధిష్ఠానంపై తిరుగుబాటు చేస్తామని,పార్టీ పదవులు,స్థానిక సంస్థలు, నామినేటెడ్, దేవస్థానం పాలక మండళ్లు, కార్పోరేషన్ డైరెక్టర్ పదవులకు రాజీనామా చేస్తామని బీరాలు పలికారు.ఇన్‌చార్జిని నియమిస్తున్నారని సోషల్ మీడియా ద్వారా తప్పుడు కథనాలను ప్రచారం చేస్తున్నారని,పార్టీ అధిష్ఠాన నిర్ణయంలో ఎమ్మెల్యే చిట్టిబాబుకు అన్యాయం జరిగితే మా తడాఖా చూపెడతామని నియోజకవర్గంలోని నాలుగు మండలాల వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలు రచ్చరచ్చ చేసారు. ఒకరు పెట్టారని ఇంకొకరు, ఇంకొకరు పెట్టారని మరొకరు ఇలా నాలుగు మండలాల వైఎస్సార్సీ శ్రేణులు ఎవరికి వారే ప్రెస్ మీట్లు పెట్టి ఎమ్మెల్యే చిట్టిబాబు దృష్టిలో పడాలని హడావిడిచేసారు.పార్టీ అధిష్ఠానం నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నామని చెప్పినవారు పి.గన్నవరం ఇన్‌ఛార్జిగా విప్పర్తి వేణుగోపాలరావు పేరును అధికారికంగా మంగళవారం రాత్రి ప్రకటించినాప్రగల్భాలు,బీరాలు పలికిన పి.గన్నవరం నియోజకవర్గ వైఎస్సార్సీ నాయకులు (కొంతమంది) పత్తాలేకుండా పోయారు. పార్టీ శ్రేణులు వెన్నంటి ఉంటారని భావిం ≫2

# అవార్డుల పంట

## వన్ డిస్ట్రిక్ట్, వన్ ప్రొడక్ట్‌లో ఏపి సత్తా

కాకినాడ జమధాని చీరెలు, అరకు కాఫీకి బంగారు పతకం

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** భారత ప్రభుత్వం చేపట్టిన వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ గుర్తింపులో ఆంధ్రప్రదేశ్ తన ప్రత్యేకతను రుజువు చేసుకుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ (చేనేత, జౌళి) ముఖ్య కార్యదర్శి సునీత తెలిపారు. వినూత్న రంగాలలో అగ్రగామిగా ఉంటూ, ఆంధ్రప్రదేశ్ నుండి టెక్స్‌టైల్స్, హస్తకళలు, చేనేత, మత్స్య పారిశ్రామిక రంగాల నుండి 26 దరఖాస్తులను సమర్పించగా, 14 ఉత్పత్తులు షార్ట్‌లిస్ట్ చేయబడ్డాయన్నారు. వాటిలో 6 అవార్డులు మన రాష్ట్రానికే దక్కగా, రెండు జిల్లాలకు బంగారు పతకాలు లభించాయని సునీత తెలిపారు. దేశ వ్యాప్తంగా మొత్తం 538 జిల్లాల నుండి దరఖాస్తులు రాగా, వాటిలో 64 ఉత్పత్తులను షార్ట్ లిస్ట్ చేసారు. చివరకు దేశంలోని అన్ని జిల్లాలకు కలిపి 10 అవార్డులు రాగా వాటిలో ఆరు ఆంధ్రప్రదేశ్ నుండే ఉండటం గర్వకారణమన్నారు.దేశంలోని అన్ని జిల్లాల సామాజిక ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో, ప్రతి జిల్లా నుండి ఒక ఉత్పత్తిని ఎంపిక చేసి, బ్రాండింగ్, విస్తృత ప్రచారం కల్పించటం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యంగా ఉండి.
బుధవారం ఢిల్లీ వేదికగా జరిగిన ప్రత్యేక కర్యాక్రమంలో అయా జిల్లాల కలెక్టర్లు ఈ గుర్తింపును అందుకున్నారు. కాకినాడ జిల్లా ఉప్పాడ జమధాని చీరలు, అల్లూరి సీతారామ రాజు జిల్లా అరకు కాఫీకి బంగారు పతకాలు దక్కగా, శ్రీకాకుళం జిల్లా పొందూరు కాటన్ చీరలు, కర్నూలు జిల్లా కోడుమూరు గద్వాల చీరకు కాంస్యం లభించాయి. అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టు, గుంటూరు జిల్లా మంగళగిరి చేనేత చీరలకు ప్రత్యేక ప్రస్తావన లభించింది. అవార్డు గ్రహీతల జాబితాను కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి బుధవారం ఆవిష్కరించారు. ఆర్థిక వృద్ధి, సుస్థిరతను పెంపొందించడంలో ఈజిల్లాలు, ఉత్పత్తులు ప్రదర్శించిన అంకితభావం, ఆవిష్కరణలను ఈ కార్యక్రమం ≫2

# మత్స్యకారులను ఆదుకుంటాం



బుధవారం గిలకలదిండి ప్రాంతంలో మత్స్యకారులతో ముఖాముఖిలో పాల్గొన్న కేంద్రమంత్రి పురుషోత్తం రూపాలా

## వారికి మెరుగైన జీవనోపాధి కల్పిస్తాం: కేంద్రమంత్రి పురుషోత్తం రూపాలా

ఫిషింగ్ హార్బర్ పురోగతిని పరిశీలించిన కేంద్ర మంత్రి

**విజయవాడ జనవరి 3 ప్రభాతవార్త ప్రతినిధి:** మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రధానిమంత్రి నరేంద్ర మోడీ దృష్టికి తీసికెళ్లి పరిష్కరిస్తామని, జీవనోపాధి మెరుగుపర్చడానికి కృషి చెస్తామని కేంద్ర మత్స్యకార, పశు సంవర్ధక శాఖ మంత్రి పురుషోత్తం రూపాలా హామీ ఇచ్చారు. సాగర్ పరిక్రమ - ప్రోగ్రాం ఫేజ్ - 10లో భాగంగా కృష్ణా జిల్లా మచిలీపట్నం గిలకలదిండి ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న హార్బర్ నిర్మాణ ప్రాంతానికి మంగళవారం సాయంత్రం ఆయన చేరుకొన్నారు. దశలవారీగా అభివృద్ధి చెందుతున్న ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి పురోగతిని ఆయన పరిశీలించారు. స్థానిక మత్స్యకారులు ఘన స్వాగతం పలికారు. హార్బర్ ప్రాంగణ ఆవరణలో మత్స్యకారులతో కేంద్ర మంత్రి ముఖాముఖి నిర్వహించారు.తొలుత ఆయన పిఎమ్ఎమ్ఎస్‌వై పథకం కింద ఇద్దరు ఎస్సీ లబ్దిదారులకు, ఒక ఎస్టీలబ్ధిదారునికి పంపిణీ చేయబడిన 4 చక్రాల మూడు నంబర్లు (2 లైవ్ ఫిష్ ట్రాన్స్‌పోర్ట్ వెహికల్స్, ఒక ఇన్సులేటేడ్ వెహికల్) పిఎమ్ఎమ్ఎస్‌వై పథకంకింద 3-వీలర్ (అనుకూలీకరించినఆటో) ఒకటి లబ్ధిదారునికి పంపిణీ చేశారు. అలాగే పిఎమ్ఎమ్ఎస్‌వై కింద ఫిష్ ఆంధ్రా మినీ ఫిష్ రిటైల్ అవుట్‌లెట్లను గ్రౌండింగ్ చేయడానికి మంజూరు ప్రక్రియలు నలుగురు లబ్ధిదారులకు కేంద్ర మంత్రి పంపిణీ చేశారు.
అనంతరం కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలా మాట్లాడుతూ. మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేయడానికిగల అవకాశాలను అంచనా వేసేందుకు తమిళనాడు, గోవా, మహారాష్ట్రలో పర్యటించి 2024 జనవరి 1వ తేదీ నుండి 6వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, ఎంఎంఎస్‌వై స్కీమ్‌లపై ప్రచారంతోపాటు రైతుల మాదిరిగానే మత్స్యకారులకు కూడా కిసాన్ క్రెడిట్ ≫2

# 9, 10 తేదీల్లో రానున్న ఇసి బృందం

## ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల సన్నద్ధతపై కేంద్ర ఎన్నికల సంఘం అధికారుల మరోమారు ఆఫీసరులతో సమావేశం కానున్నారు. ఇందులో భాగంగా నెల ఈనెల 9, 10 తేదీల్లో సిఇసి బృందం రాష్ట్రానికి రానుంది. సిఇసి రాజీవ్ కుమార్ నేతృత్వంలో ఎన్నికల కమిషనర్లు అనూప్ చంద్రపాండే, అరుణ్ గోయెల్ కూడా రాష్ట్రానికి వస్తున్నారు. సీఎస్, డిజీపీ సహా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో ఈ బృందం సమావేశం కానుంది.
2024 ఓటర్ల జాబితీ రూపకల్పన, ఓటర్ల జాబితీలో మార్పులు, అవకతవకల అంశం, ఇవిఎంల ఫస్ట్‌లెవల్ చెక్‌పై మరోమారు సమీక్షించనున్నారు. రాజకీయ పార్టీలు ఇచ్చిన ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేకంగా సమీక్షించనున్నట్టు సమాచారం.
అక్రమ మద్యం, నగదు అక్రమ రవాణా, చెక్ పోస్టుల ఏర్పాటు, శాంతిభద్రతల అంశంపై చర్చించ నున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణతో సంబంధం ఉన్న అధికారుల బదిలీలపై కేంద్ర ఎన్నికల సంఘం ≫2



బుధవారం తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసిన 'వార్త' సిఎండి డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ

# డిప్యూటీ సీఎం భట్టితో సంఘీ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి3:** వార్త దినపత్రిక సిఎండి డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం ప్రజాభవన్‌లోని ఆయన నివాసంలో కలిశారు. రాష్ట్ర పరిస్థితులపై చర్చించారు.

# అవ్వ, తాతల పెన్షన్ ఇక రూ. 3 వేలు

>> చేస్తున్న ఖర్చు .. దాదాపు రూ.2వేల కోట్లు. మొదటి రోజు నుంచి రూ.2250కి పెంచి, ఆ తర్వాత పెంచుకుంటూ పోయి ఈ రోజు రూ.3వేలు వరకు తీసుకుని పోయామన్నారు. అదే రాష్ట్రం, అదే బడ్జెట్, అప్పులు కూడా అప్పటికన్నా మీ బిడ్డ ప్రభుత్వంలో అప్పుల గ్రోత్ రేటు తక్కువ. కేవలం మారిందల్లా ఒక్క ముఖ్యమంత్రి స్థానంలో కూర్చున్న వ్యక్తి మాత్రమే. అప్పట్లో ఎందుకు ఈ బటన్లు నొక్కే కార్యక్రమం జరగలేదు? ఎందుకు రూ.2.46 లక్షల కోట్లు ఇవ్వలేకపోయారు? అప్పట్లో పాలన కేవలం దోచుకోవడం, దోచుకున్నది పంచుకున్నది తప్ప వేరే పాలన జరగలేదు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అమ్మఒడి అనే స్కీమే లేదు. ఈ ఒక్క స్కీమ్ ద్వారా ఈ 5ఏళ్లలో మీ బిడ్డ 44.49 లక్షల మంది అక్క చెల్లెమ్మలకు మేలు చేస్తూ రూ.26వేల కోట్లు ఖాతాల్లోకి పంపించడం జరిగింది. మారిందల్లా ముఖ్యమంత్రి మాత్రమే. చంద్రబాబు సిఎంగా ఉండగా రైతు భరోసా స్కీమే లేదు. ఇవాళ ప్రతీ సంవత్సరం 53.52 లక్షల మంది రైతన్నలకు మీ బిడ్డ బటన్‌నొక్కడం, నేరుగా రైతన్నలఖాతాల్లోకి ప్రతీసంవత్సరం రూ.13,500 పడుతోంది.

**'రాష్ట్రంలో ఏ గ్రామం తీసుకున్నా- మార్పు దిశగా'**

రాష్ట్రంలో ఇవాళ ఏ గ్రామాన్నయినా తీసుకోండి.. ఇచ్ఛాపురం నుంచి కుప్పం దాకా మీ ఇష్టం. ఏ గ్రామాన్నయినా తీసుకోండి. ఈ రోజు ప్రతీ గ్రామంలో మార్పు కనిపిస్తుంది. అడుగు పెడుతూనే ప్రతీ గ్రామం లోనూ గతంలో లేని విధంగా మార్పు కనిపిస్తూ గ్రామ సచివాలయం కనిపిస్తుంది. ప్రతీ గ్రామంలోనూ వాలంటీర్ల వ్యవస్థ కనిపిస్తుంది. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కనిపిస్తుంది. గ్రామంలో మారిన స్కూళ్లు, మారిన ఆసుపత్రులు, నాడునేడుతో మనకళ్ల ఎదుటే మార్పు కనిపిస్తున్న పరిస్థితులు కనిపిస్తాయి. మన పిల్లల చేతుల్లో ట్యాబులు, స్కూళ్లలో ఐఎఫ్‌పీ క్లాసు రూములు కనిపిస్తాయి. ఆలోచన చేయమని అడుగుతున్నాను. ప్రతీ గ్రామంలో ఈ మార్పులు కనిపిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇంతకుముందు కొన్ని కార్యక్రమా లకు సంబంధించి ప్రారంభోత్సవాలు చేసాం. రూ.9.50 కోట్లతో డాక్టర్ వైఎస్సార్ స్కేటింగ్ రింక్ ప్రారం భోత్సవంతో పాటు, రూ.20 కోట్లతో నిర్మించిన శ్రీరాగిరెడ్డి వెంకట జయరామకుమార్ కళాక్షేత్రాన్ని ప్రారంభించాం. అదేవిధంగా పెద్దలు, నేను గౌరవించే వ్యక్తుల్లో ఒకరైన ముత్తా గోపాలకృష్ణ పేరుమీద రూ.65 కోట్లతో నిర్మించిన ఆర్వోబీని కూడా ప్రారంభించుకున్నాం. రూ.15 కోట్ల ఖర్చుతో ట్రామాకేర్ సెంటర్, క్యాథ్‌లాబ్, ఐసీయూను ప్రారంభిస్తున్నాం. వీటితోపాటు ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రెడ్డి కాకినాడ మున్సిపాలిటీ పరిధిలో మంచినీటికోసం రూ. 47 కోట్లు మంజూరు చేయాలని వినతిపత్రం ఇచ్చారు. అది కూడా మంజూరు చేస్తున్నాను. మీ అందరి ముఖంలో చిరునవ్వు ఇలానే ఉండాలని, దేవుడి చల్లని దీవెనలు, ఆశీస్సులు మీ పట్ల, ప్రభుత్వం పట్ల చల్లగా ఎప్పుడూ ఉండాలని మనసారా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నానని సిఎం తన ప్రసంగం ముగించారు.



బుధవారం కాకినాడలో జరిగిన సిఎం జగన్ సభకు హాజరైన అశేష జనసందోహం

# కుమారుని పెళ్లికోసం అన్న సిఎం జగన్‌ను ఆహ్వానించిన వైఎస్ షర్మిల

**విజయవాడ,డిసెంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి నివాసానికి ఆయన చెల్లెలు షర్మిల వెళ్లారు. భర్త బ్రదర్ అనిల్‌కుమార్, కుమారుడు రాజారెడ్డి కుటుంబసభ్యులతో కలిసి కడప నుంచి ప్రత్యేక విమానంలో విజయవాడ వియానాశ్రయం (గన్నవరం) చేరుకున్నారు. ఆమె మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఘన స్వాగతం పలికారు. అక్కడ నుంచి ఆమె తాడేపల్లి లోని అన్న సిఎం జగన్ ఇంటికి చేరుకున్నారు. సిఎం జగన్, ఆయన సతీమణి భారతీ షర్మిలను ఆత్మీయంగా ఆహ్వానించినట్లు సమాచారం. సుమారు 40 నిమిషాల పాటు షర్మిల, జగన్ ఇంట్లో గడిపారు. అన్న, వదినలకు కుమారుని వివాహ ఆహ్వానపత్రికను అందించారు. షర్మిళ, సిఎం జగన్‌ల నడుమ ఎటువంటి రాజకీయాం శాలపై సంభాషణ చోటు చేసుకోలేదంటున్నారు. అయితే షర్మిళ సుదీర్ఘకాలం తరువాత తమ ఇంటికి వచ్చిన అంశంపై ప్రస్తావనకు వచ్చినప్పుడు అన్నచెల్లెలు తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారన్నది సమాచారం. సిఎం జగన్ మేనల్లుడు రాజారెడ్డితో సరదా సంభాషణ చేసారంటున్నారు. ఇక షర్మిలతో పాటు కాన్వాయ్‌లో వచ్చిన ఎంఎల్‌ఏ ఆర్కే కారుని సిఎం జగన్ కార్యాలయ భద్రతా సిబ్బంది లోపలికి తొలుత అంగీకరించలేదు. విషయం తెలిసిన సిఎం జగన్ ఆదేశాల మేరకు ఆర్కె కుడా లోనికి వెళ్లారు. అంతకు ముందు విమానాశ్రయంలో షర్మిల మీడియాతో మాట్లాడుతూ తన కుమారుడి పెళ్లికి అన్నని ఆహ్వానించడానిరి వచ్చానన్నారు. రాజకీ యంశాలు ప్రస్తావన తాను చేయనన్నారు. రాజకీ యాల్లో క్రియాశీలకమవుతారా, ఈ విషయం సిఎం జగన్‌తో ప్రస్తావిస్తారా అని ప్రశ్నిస్తే సిఎం జగన్ తన అన్న అనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. మా అనుబంధాలు ఎక్కడికి పోవు అన్నారు. అలా అనుకోవడం పొరపాటే అవుతుందన్నారు.

# మత్స్యకారులను ఆదుకుంటాం

>> కార్డులు అందిస్తున్నట్లు తెలిపారు. నూతన సంవత్సర వేడుకలు ఢిల్లీలో కాకుండా మీ ముందు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని మత్స్యకారులను ఉద్దేశించి అన్నారు. మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు దిశ నిర్దేశం చేశారు. అనంతరం మత్స్యకారులకు రాయితీ రుణాల చెక్కులు అంద జేశారు అనంతరం నూతన సంవత్సర కేక్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన పథకం ద్వారా 50 శాతం సబ్సిడీతో కూడిన రెండు ఐదర్ వాహనాలను, ఫిషాంధ్ర ఒక మొబైల్, రెండు మోపెడ్లను లబ్ధిదారులకు అందించడం జరిగింది. 30 లక్షల రూపాయల విలువచేసే కిసాన్ క్రెడిట్ కార్డులను మత్స్యకారులకు అందించారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ద్వారా మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రత్యేక బడ్జెట్ను కేటాయించిందని 20 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ ఉందని, రానున్న కాలంలో దానిని రెండు రెట్లు పెంచేవిధంగా ప్రధాని నరేంద్ర మోడీ సూచన ప్రాయంగా అంగీకరించారని తెలిపారు. మత్స్యకారుల సంక్షేమానికి అవసరమైన పథకాలను, సహాయ సహకారాలు ప్రధాని నరేంద్ర మోడీ నిరంతరం దేశవ్యాప్తంగాఉన్న ఎనిమిది కోట్ల మత్స్యకారులకు అందించడానికి సంసిద్ధంగా ఉన్నారని తెలిపారు. మత్స్యకార వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆక్వా రంగంలో సమస్యలపై కేంద్ర మంత్రికి గాదె నారాయణ, విష్ణు, అవనిగడ్డ రవీంద్రబాబు తదితరులు తమ ఇబ్బందులు తెలిపారు. ఆక్వా పరిశ్రమలో మేతల ధరలు తగ్గించాలని కేంద్ర మంత్రిని అభ్యర్థించారు. మత్స్యకారుల్లో విద్యా వంతులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, సముద్రంలో బోట్లు మునిగితే బీమా వెల్లించాలని, బోట్లు, వలలు, ఇంజన్‌కు వేర్వేరుగా సబ్సిడీ ఇవ్వాలని, కేసీసీ రుణాన్ని రూ.1.60 లక్షల నుంచి రూ.3 లక్షలకు పెంచాలని మత్స్యకారులు కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ కార్య క్రమంలో కేంద్రమంత్రి పురుషోత్తం రూపాలా దంప తులు, రాజ్యసభ సభ్యుడు బీదా మస్తాన్‌రావు, ఏపీ మత్స్యశాఖ కమిషనర్ కె కన్నబాబు, జాయింట్ సెక్రటరీ నీతూప్రసాద్, డిప్యూటీ కమిషనర్ సంజయ్ పాండే, జాయింట్ కలెక్టర్ కె శ్రీనివా సులు, కృష్ణాజిల్లా కలెక్టర్, పి రాజాబాబు, డాక్టర్ ఎల్ ఎన్ మూర్తి, ఎ డి సి ఆంటోని జేవియర్, వి శ్రీనివాసరావు, డైరెక్టర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిషరీస్, డిప్యూటీ కన్సల్టెంట్, ఫిషరీస్ విభాగం డాక్టర్ సంజయ్ పాండే, కృష్ణాజిల్లా జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ ఎన్ శ్రీనివాస రావు, ఆర్టీవో ఎం వాణి, తదితరులతో పాటు తీర ప్రాంతాల్లోని మత్స్యకారులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేడు హైదరాబాద్‌కు సిఎం జగన్
## బిఆర్‌ఎస్ జాతీయనేత కెసిఆర్‌కు పరామర్శ

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఈ నెల4వ తేది హైదరాబాద్‌కు వెళ్లనున్నారు. హైదరాబాద్‌లో ఆయన బిఆర్‌ఎస్ జాతీయనేత, తెలంగాణా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు (కెసీఆర్)ను పరామర్శించనున్నారు. తెలంగాణా ఎన్నికల ఫలితాల అనంతరం కెసీఆర్ ఎర్రవెల్లిలోని తన ఫామ్ హౌస్‌లో బాత్రూమ్‌లో కాలుజారి పడ్డారు. ఈ ఘటనలో ఆయన తుంటి ఎముక విరిగింది, దాంతో ఆయనకు హైదారాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో శస్త్ర చికిత్సను నిర్వహించారు. కొలుకొన్న అనంతరం విశాంత్రి కోసం బంజారాహిల్స్ నందినగర్‌లోని తన పాత నివాసానికి చేరుకున్నారు. ఆయన తెలంగాణా ముఖ్యమంత్రి వై.రేవంత్‌రెడ్డి, ఎపి మాజీ సిఎం చంద్రబాబునాయుడు పరామర్శి ంచారు. ఈ క్రమంలో హైదారాబాద్ వస్తున్న ఎపి సిఎం జగన్ కెసీఆర్‌ను పరామర్శిస్తారు.

# డిఎస్సీ ఇంకా ఎప్పుడు?

>> నిలబెట్టుకోలేదని వారు ఆరోపించారు. వారు మంత్రి కార్యాలయం వైపుకు ఒక్కసారిగా దూసుకునేందుకు వెళ్ళారు. ఇది గమనించిన పోలీసులు డివైఎఫ్ఐ కార్యకర్తలను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. వారు ప్రతిఘటించడంతో తోపులాట జరిగింది. పలువురు యువకులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో వారందరిని పోలీసులు అదుపులోకి తీసుకుంటున్నట్లు ప్రకటించారు. తరువాత ప్రత్యేక వాహనాల్లో సమీప పోలీసు స్టేషన్‌కు తరలించారు. అక్కడ కొంత సేపు ఉంచి వదిలిపెట్టారు. గత అయిదేళ్ల ప్రభుత్వం డీఎస్సీని నిర్వహిస్తామన్న మాటను నిలుపు కోలేదని డివైఎఫ్ఐ నాయకులు వెల్లడించారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు తగిన ఉపాధ్యాయు లు లేరన్నారు. టీచరు పోస్టులు వేల సంఖ్యలో ఖాళీగా ఉన్నాయని, వాటిని వెంటనే భర్తీ చేయాలన్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:03/01/24

DAY - SINGAM SERIES Dr No:220
1st Prize Rs.100000/- 637739
2nd Prize Rs.7000/- 23185
3rd Prize Rs.3500/-
04289 04639 10084 11258 12214
30594 52517 71744 73821 89000
4th Prize Rs.200/-
3658 3989 5223 5571 6697 7260 7426
8639 8977 9141
5th Prize Rs.100/-
0467 0570 2687 4690 4734 5692 6265
6281 8182 9407
6th Prize Rs.50/-
0014 1893 3153 4843 5944 7927 9269
0079 1979 3245 4910 6033 7953 9273
0136 2195 3315 5334 6071 8253 9370
0161 2301 3323 5408 6297 8321 9433
0354 2321 3415 5460 6448 8638 9587
0491 2398 3636 5465 6586 8668 9664
0607 2452 3638 5466 6824 8732 9742
0741 2459 3685 5569 7067 8839 9812
0913 2466 3696 5576 7221 8845 9898
0933 2607 3867 5604 7244 8895 9954
0978 2673 4120 5608 7425 8909
1030 2765 4155 5640 7471 8974
1305 2818 4157 5708 7578 9107
1374 2889 4214 5846 7654 9110
1836 2964 4809 5916 7867 9264

DAY - KUIL SERIES Dr No:220
1st Prize Rs.100000/- 247265
2nd Prize Rs.7000/- 74184
3rd Prize Rs.3500/-
06789 19725 20962 31794 33276
41401 49242 68543 69646 74049
4th Prize Rs.200/-
0292 1133 1385 2361 5091 5764 6266
6532 7229 9773
5th Prize Rs.100/-
0329 0339 1543 2008 2256 2818 2890
3085 3307 6118
6th Prize Rs.50/-
0031 1772 3128 4859 5853 7430 9113
0243 1942 3407 4875 5854 7531 9146
0299 1994 3520 4949 5933 7634 9149
0307 2042 3554 5120 6041 7689 9150
0338 2098 3640 5209 6042 7735 9183
0433 2260 3647 5251 6104 8119 9376
0460 2342 3827 5284 6253 8359 9483
0615 2404 3890 5302 6386 8384 9565
0701 2545 4048 5308 6645 8580 9844
0942 2632 4145 5339 6718 8581 9922
0983 2636 4262 5356 6969 8720
1018 2960 4306 5414 7020 8739
1306 2964 4327 5562 7033 8755
1442 3008 4571 5608 7064 8883
1655 3045 4734 5797 7253 8922

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:03/01/24

DAY - ROSA SERIES Dr No:220
1st Prize Rs.100000/- 142171
2nd Prize Rs.7000/- 30637
3rd Prize Rs.3500/-
04911 09854 21889 35037 43485
54945 67853 79618 82210 89946
4th Prize Rs.200/-
1732 2918 4247 4501 5470 6261 6405
6908 7767 9595
5th Prize Rs.100/-
1878 3184 4349 4609 5158 5773 6318
6818 7019 7930
6th Prize Rs.50/-
0099 1139 2573 3993 5190 6726 8375
0184 1453 2625 4253 5257 6762 8460
0236 1570 2881 4324 5386 6777 8548
0248 1639 2898 4387 5438 6813 8658
0341 1655 2961 4413 5594 6855 8804
0396 1684 2970 4446 5754 6872 9025
0448 1688 3038 4545 6046 6961 9315
0515 1777 3069 4702 6091 7226 9560
0612 2109 3284 4724 6287 7261 9808
0617 2327 3466 4760 6297 7320 9908
0630 2349 3544 4930 6412 7322
0849 2402 3607 4965 6451 7746
1029 2460 3740 4973 6522 7961
1066 2488 3929 5003 6653 8178
1091 2532 3967 5137 6673 8183

DAY - DEAR SERIES Dr No:220
1st Prize Rs.100000/- 475572
2nd Prize Rs.7000/- 62364
3rd Prize Rs.3500/-
29394 30756 37589 39379 41337
62965 88087 90003 90514 96623
4th Prize Rs.200/-
0973 2919 4758 7195 7854 7880 8649
8761 9845 9886
5th Prize Rs.100/-
3849 4122 5210 5755 6087 6565 6780
6790 6946 9841
6th Prize Rs.50/-
0291 1224 2762 4721 6166 7675 8875
0321 1252 2869 4786 6213 7709 8974
0372 1375 2871 4879 6246 7721 9207
0374 1467 2876 5231 6272 7901 9553
0386 1509 2903 5358 6458 7917 9587
0411 1836 3531 5385 6591 7943 9680
0598 1859 3532 5390 6593 8115 9777
0612 1907 3610 5467 6769 8159 9870
0630 1938 3924 5615 6909 8328 9930
0685 2008 3943 5644 6949 8609 9966
0752 2211 3993 5651 7181 8625
0767 2240 4157 5719 7280 8667
0803 2293 4302 5923 7595 8748
0913 2360 4371 5987 7596 8786
1183 2735 4398 6122 7612 8830

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:03/01/24

DAY - THANGAM SERIES Dr No:220
1st Prize Rs.100000/- 754234
2nd Prize Rs.7000/- 43323
3rd Prize Rs.3500/-
00063 03054 11749 14949 22191
45594 46962 82043 89681 98523
4th Prize Rs.200/-
0525 1065 1190 2374 2534 3938 4382
5144 6133 9353
5th Prize Rs.100/-
0854 0868 1000 1679 3095 3273 3296
5550 5969 6094
6th Prize Rs.50/-
0001 1465 3407 5054 5919 7805 9011
0051 1560 3409 5110 5997 7885 9315
0149 1741 3632 5160 6129 7913 9398
0267 1883 3676 5188 6280 8100 9403
0277 1897 3769 5238 6393 8102 9488
0420 1957 3808 5245 6395 8116 9518
0446 2138 3956 5299 6503 8173 9860
0621 2327 4011 5305 6538 8189 9885
0644 2505 4278 5560 6576 8408 9886
0793 2530 4298 5562 6605 8431 9999
0858 2605 4735 5630 6898 8531
0890 2657 4794 5638 7038 8555
0910 2748 4929 5878 7221 8579
1116 3218 4948 5905 7388 8663
1289 3358 5035 5906 7752 8671

DAY - VAIRAM SERIES Dr No:79
1st Prize Rs.50000/- 984601
2nd Prize Rs.7000/- 88990
3rd Prize Rs.3500/-
10492 27592 42682 52414 55601
68087 74812 88292 96593 97473
4th Prize Rs.200/-
0013 0585 1233 1814 4227 4642 5109
5731 6321 6499
5th Prize Rs.100/-
0758 3267 5425 5677 7243 7342 8372
8477 8479 8840
6th Prize Rs.50/-
0010 1907 4290 5496 6840 8396 9421
0090 1915 4313 5576 6902 8416 9441
0182 2031 4414 5603 7143 8426 9499
0302 2275 4423 5674 7170 8442 9609
0372 2696 4453 5787 7272 8510 9610
0573 2741 4457 5893 7281 8636 9634
0866 2852 4563 5911 7442 8690 9651
0947 2906 4631 5970 7637 8775 9720
1190 3131 4712 6190 7906 8887 9858
1242 3149 4792 6311 7911 8904 9955
1364 3332 4797 6420 7937 8911
1481 3351 5002 6496 8040 9084
1601 3377 5240 6588 8206 9101
1825 3584 5270 6691 8233 9148
1845 4011 5335 6796 8235 9212

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:03/01/24

DAY - NALLANERAM SERIES Dr No:220
1st Prize Rs.50000/- 551393
2nd Prize Rs.7000/- 90263
3rd Prize Rs.3500/-
01068 03493 03753 14137 56417
75423 86734 86809 87086 95702
4th Prize Rs.200/-
0244 3397 4338 4463 4574 6588 8547
8902 9131 9972
5th Prize Rs.100/-
1757 3225 3476 4278 4568 4783 5574
5742 6389 9430
6th Prize Rs.50/-
0161 1772 3295 5024 6172 7694 9165
0259 1832 3538 5086 6181 7736 9283
0299 1975 3965 5151 6313 7809 9406
0343 2050 3970 5164 6360 7962 9427
0387 2183 4060 5206 6533 7977 9438
0409 2211 4108 5240 6790 8016 9539
0416 2287 4159 5272 6852 8049 9570
0527 2291 4394 5419 6865 8067 9619
1002 2640 4407 5431 6867 8069 9759
1024 2714 4427 5575 6965 8079 9921
1065 2864 4523 5585 7193 8702
1125 2943 4548 5618 7236 8880
1182 3106 4580 5681 7267 8976
1394 3223 4582 5976 7547 9107
1612 3242 5013 5981 7692 9133

DAY - MANI SERIES Dr No:79
1st Prize Rs.50000/- 351416
2nd Prize Rs.7000/- 10979
3rd Prize Rs.3500/-
00148 12614 17604 19172 40815
41138 75581 77346 85183 97478
4th Prize Rs.200/-
0856 2095 2663 3197 4174 4966 6295
6393 7716 8517
5th Prize Rs.100/-
1307 2892 4578 5661 5713 5920 8224
8447 8879 9220
6th Prize Rs.50/-
0091 1220 2863 4024 5822 7235 8658
0265 1362 2945 4374 5946 7273 8704
0401 1447 2968 4421 5953 7430 9144
0623 1465 3116 4433 5996 7448 9409
0634 1514 3139 4442 6098 7750 9430
0729 1529 3157 4476 6228 7752 9432
0743 1626 3182 4626 6276 7760 9480
0827 1698 3193 4662 6642 7850 9558
0850 1904 3547 4682 6689 7893 9862
0876 1927 3811 4928 6756 7930 9977
0902 1937 3820 4993 6792 8035
1037 2194 3905 5244 6821 8266
1072 2320 3920 5423 6915 8271
1083 2423 3932 5732 7070 8462
1124 2752 4014 5779 7144 8475

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:03/01/24

DAY - KUMARAN SERIES Dr No:220
1st Prize Rs.50000/- 882617
2nd Prize Rs.7000/- 63314
3rd Prize Rs.3500/-
05683 06358 17523 27231 31520
42132 48771 54152 74335 90492
4th Prize Rs.200/-
0631 0651 0807 1825 2614 3948 5022
8189 9303 9749
5th Prize Rs.100/-
0439 1221 1863 3504 4315 5119 6192
8387 9506 9899
6th Prize Rs.50/-
0010 1592 2731 4098 5607 7281 9205
0253 1640 2736 4115 5962 7336 9234
0255 1674 2766 4426 5974 7399 9260
0301 1707 2959 4489 6033 7439 9331
0401 1751 2993 4599 6085 7583 9408
0601 1808 3018 4652 6188 7759 9435
0646 1839 3033 4705 6262 7788 9460
0722 2166 3134 4756 6300 7837 9575
0723 2174 3304 4963 6422 8468 9854
0940 2213 3315 5029 6507 8511 9995
1024 2299 3334 5100 6718 8590
1137 2388 3443 5305 6827 8591
1165 2552 3643 5370 6837 8883
1324 2569 3794 5376 7229 8903
1516 2634 4018 5602 7263 9053

DAY - VISHNU SERIES Dr No:220
1st Prize Rs.50000/- 153444
2nd Prize Rs.7000/- 38143
3rd Prize Rs.3500/-
16603 24212 36374 43005 59964
63813 66699 70542 83969 87003
4th Prize Rs.200/-
4601 4619 5240 5409 5949 6261 6304
6519 7106 7740
5th Prize Rs.100/-
0089 0588 1209 3747 4892 4963 7631
8445 8600 9377
6th Prize Rs.50/-
0051 2516 3821 5536 6376 7776 8753
0093 2534 3836 5589 6564 7920 8803
0174 2570 4144 5647 6641 8086 8956
0192 2601 4277 5679 6734 8089 8999
0252 2643 4746 5720 6851 8114 9138
0294 2669 4821 5793 6856 8174 9218
0491 3133 4849 5806 7045 8226 9258
0531 3170 4866 5812 7233 8324 9474
0578 3340 4974 5835 7317 8475 9502
0794 3532 5089 5839 7381 8522 9882
1318 3625 5226 5885 7529 8527
1888 3674 5254 6014 7625 8547
2188 3724 5313 6122 7628 8561
2381 3752 5354 6166 7685 8625
2423 3782 5518 6362 7738 8679

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:03/01/24

SWARNALAXMI SERIES Dr No:220
1st Prize Rs.50000/- 574343
2nd Prize Rs.7000/- 96550
3rd Prize Rs.3500/-
17513 28441 39366 41458 52986
63370 74954 85270 85831 96441
4th Prize Rs.200/-
0395 0517 2644 2728 3488 4153 5076
6372 8753 8790
5th Prize Rs.100/-
1012 2310 4265 4765 4953 5484 5700
5923 7862 9158
6th Prize Rs.50/-
0025 2087 3073 4412 5505 7104 9070
0141 2191 3082 4431 5600 7112 9122
0146 2386 3408 4505 5672 7245 9172
0282 2416 3551 4540 5771 7430 9337
0482 2430 3599 4632 5826 7526 9347
0569 2469 3614 4702 5925 7670 9372
0656 2534 3826 4947 6523 7680 9497
0734 2595 3839 4989 6671 7762 9649
0739 2732 3956 5034 6684 7942 9727
0852 2877 4047 5046 6693 8105 9742
0887 2916 4067 5069 6772 8357
0971 2984 4127 5122 6784 8591
1085 2987 4296 5368 6813 8657
1754 3022 4329 5388 6828 8748
1786 3051 4345 5479 7088 8788

DAY - LION SERIES Dr No:79
1st Prize Rs.50000/- 638855
2nd Prize Rs.7000/- 73802
3rd Prize Rs.3500/-
16394 16581 27724 38249 49956
51670 62980 73217 84231 84905
4th Prize Rs.200/-
0319 1105 2327 2825 3475 3792 6527
7998 9781 9792
5th Prize Rs.100/-
0171 1118 2745 3587 4127 5238 5361
7340 7741 8293
6th Prize Rs.50/-
0105 1747 3397 4683 6913 7771 9071
0118 1974 3410 4798 6956 7805 9152
0259 2022 3481 4859 7174 7993 9222
0411 2071 3700 5065 7196 8035 9486
0447 2197 3775 5108 7216 8061 9526
0520 2237 3780 5367 7266 8233 9551
0854 2380 3913 5402 7311 8465 9604
0957 2446 4117 5460 7394 8696 9675
1107 2504 4133 5587 7461 8702 9685
1177 2518 4247 5831 7535 8710 9886
1393 2609 4399 5846 7549 8742
1456 2713 4447 5974 7671 8877
1494 2741 4455 6084 7683 8922
1542 2999 4500 6284 7695 8967
1632 3252 4641 6627 7736 9040

# కాంగ్రెస్‌లో చేరుతా

>> న్నారు. రాష్ట్ర రాజకీయాలో రాబోయే రోజుల్లో పెనుమార్పులు చోటు చేసుకుంటున్నా యన్నారు. ప్రజలకు సిఎం జగన్ కచ్చితంగా చేసిన మంచిని గురించి ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు. తాను ప్రజల పక్షాన పోరాడతామ న్నారు. ప్రభుత్వం ప్రజలకు వ్యతిరేకంగా ఎటువంటి నిర్ణయం తీసుకున్నా తాను పోరాటానికి సిద్ధమని స్పష్టం చేసారు. తాను రాజకీయాలకు దూరంగా ఉంటానని ఎప్పుడు చెప్పలేదని స్పష్టం చేసారు.

# ఇంటిదారి!

>> చిన ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ఇంటికే పరిమితం కావాల్సి వచ్చింది. ఇదిలా ఉండగా రామచంద్రాపురం ఎమ్మెల్యేగా ఉన్న (ప్రస్తుతం రాష్ట్రమంత్రి) చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణకు స్థానచలనం జరిగి జిల్లా మారాల్సి వచ్చింది. 2019లో రామచంద్రాపురంలో స్థానికుడైన పిల్లి సుబాస్‌చంద్రబోస్‌ను కాదని స్థానికేతురుడైన వేణుగోపాలకృష్ణకు వైఎస్సార్సీ టికెట్ ఇవ్వడమే కాకుండా బోస్ చేత మంత్రి పదవికి రాజీనామా చేయించి వేణుకు కట్టబెట్టడంతో వర్గ విభేధాలు బగ్గుమన్నాయి. టిడిపి నుండి పోటీ చేసిన తోట త్రిమూర్తులు వేణు చేతిలో పరాజయం పాలై తదనంతరం వైఎస్సార్సీలో చేరడంతో ఒకే ఒరలో మూడు కత్తులు ఇమడలేక పార్టీశ్రేణులు గందరగోళానికి గురయ్యారు. దీంతో తోట త్రిమూర్తులును మండపేట నియోజకవర్గానికి ఇన్‌ఛార్జిగా పంపించినా వేణు, బోస్‌ల వర్గాల మధ్య వైరం పెరుగుతూ వచ్చింది. రాబోయే ఎన్నికల్లో రామచంద్రాపురం అసంబ్లీ సీటు తన కుమారుడు సూర్యప్రకాష్‌కు ఇవ్వాలని బోస్ తీవ్రంగా పట్టుబట్టడంతో వేణును తప్పించి బోస్ కుమారుడు పిల్లి సూర్యప్రకాష్‌కు ఇన్‌ఛార్జి బాధ్యతలను అప్పగించి వేణును రాజమహేంద్రవరం రూరల్‌కు పంపించారు. దీంతో కథ సుఖాంతయ్యిందని వైఎస్సార్సీ అధిష్ఠానం భావిస్తున్నా రాబోయే రోజుల్లో వైఎస్సార్సీ పరిస్థితి ఎలా ఉంటుందో కాలమే పరిష్కారం చూపాలి.

# అవార్డుల పంట

>> వెలుగులోకి తీసుకువచ్చింది. ఐదు చేనేత ఉత్పత్తులకు ఓడిఓపి అవార్డులు రావటం చేనేతకు ఆదరణ కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి నిదర్శనమని సునీత పేర్కొన్నారు. చేనేత కార్మికులను ఆదుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటేందని నేతన్న నేస్తం పథకం కింద 81,783 చేనేత కుటుంబాలకు రూ.24 వేల సాయంతో రూ.969.77 కోట్ల లబ్ధి చేకూర్చుతున్నా మన్నారు.

ఎన్ హెచ్ డిసి ద్వారా నేత కార్మికులకు రాయితీతో కూడిన నూలు సౌకర్యం, ఆప్కో ద్వారా చేనేత వస్త్ర మార్కెటింగ్, జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల ద్వారా బట్టల ఉత్పత్తి, మార్కెటింగ్ కోసం ప్రాథిమిక చేనేత నేత సహకార సంఘాలకు నగదు క్రెడిట్ సౌకర్యాన్ని తీసుకువచ్చామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 04-01-2024, గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
అష్టమి రా.10.05, హస్త సా.5.33
వ.రా.2.18-4.03, దు.ఉ.10.28-11.12
2) మ.2.55-3.39
శుభసమయం లేదు, ఉత్తరాషాఢ కార్తె
రాహుకాలం-మ.1.30-3.00 వరకు

# రాజకీయాలను అపవిత్రం చేసిన జగన్

>> తప్పుచేసి, ప్రజల మద్దతు కోల్పోతే నీ ఇంటెలిజెన్స్ ఏంచేస్తుందని అన్నారు.. తప్పు చేసిన ఎమ్మెల్యేలను ఎపుడైనా పిలిచి మాట్లాడారా? ఇది తప్పు అని చెప్పారా? అని అన్నారు. వ్యవస్థలు సక్రమంగా ఉంటే దాని ఫలితాలు సామాన్యులకు దక్కుతాయన్నారు.

**టిడిపి ప్రవేశ పెట్టిన వంద సంక్షేమ పథకాలు రద్దు:**

స్కూలు భవనాలకు రంగులు వేయటం అభివృద్ధి కాదని, చదువుకున్న విద్యార్థి మేధావి అయి మంచి ఉద్యోగం సాధిస్తే అది నిజమైన అభివృద్ధి అన్నారు. పైపైన రంగులు రుద్ది అదే అభివృద్ధి అని చెబుతున్నారన్నారు.. సంక్షేమ కార్యక్రమాలు టిడిపి కూడ ఇచ్చిందన్నారు.. మేం ప్రవేశపెట్టిన 100 సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వం రద్దుచేసిందన్నారు. రాజకీయాల్లో మార్పు తీసుకురావటానికి ప్రజాప్రతినిధి అనేవాడు ప్రజల్ని లీడ్ చేయాలని, పుచ్చపల్లి సుందరయ్యను ప్రజలు ఇపుడూ గుర్తుంచుకుంటున్నానిచెప్పారు.

**నా ఎస్సీ, నాఎస్టీలు అంటూనే వారినే మార్చేస్తున్నారు:**

మొన్న 11 మందిని, నిన్న 27 మందిని మార్చారని, నా బీసీలు, నా ఎస్సీలు, నాఎస్టీలు, నామైనారిటీలు అంటారని, కానీ వారినే మార్చేశారన్నారు.. సిఎంపదవి కోసం నేను ప్రయత్నం చేయటం లేదని, టిడిపి-జనసేన అధికారం కోసం ప్రయత్నం చేయటంలేదని, రాష్ట్రాన్ని కాపాడుకోవటం కోసం పోరాటం చేస్తున్నా మన్నారు. విశాఖలో యువతిపై 11 మంది గ్యాంగ్‌రేప్‌కు పాల్పడ్డారని, అసలు రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నాయా? శాంతిభద్రతల గురించి సిఎం పట్టించుకుంటున్నారా? అని ప్రశ్నించారు. తాను సిఎంగా ఉన్నపుడు పిడుగురాళ్లలో అత్యాచారం జరిగితే టాస్క్‌ఫోర్స్ కమిటీ వేసి నిందితుడు భూమ్మీద ఎక్కడున్నా పట్టుకురమ్మటే విషయం తెలుసుకున్న నిందితుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని గుర్తుచేశారు.

రాష్ట్రాన్ని కాపాడుకోవటానికి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు ఈనెల 5వ తేదీ నుంచి 'రా కదలిరా...' కార్యక్రమానికి శ్రీకారంచుట్టానని అన్నారు.. ప్రజలకు ఏం చేస్తానో చెప్పేందుకు 25 పార్లమెంట్ పరిధిలో పర్యటిస్తానని, రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన వ్యక్తి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, పారిశుద్ధ్య కార్మికులు, గురుకులాల సిబ్బంది రోడ్లపైకి వస్తే వాళ్లను బెదిరిస్తున్నారన్నారు.. న్యాయమైన కోర్కెల కోసం ఆందోళనచేస్తే సమర్థిస్తానని అన్నారు.. వాటిని పరిష్కరించేందుకు ముందుకొస్తా మని అన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, ఉండవల్లి శ్రీదేవి, మాజీ ఎమ్మెల్యేలు పీలా గోవింద్, ప్రభాకర్ చౌదరి, లింగారెడి , యరపతినేని శ్రీనివాసరావు, కాల్వ శ్రీనివాసులు, పుట్టా సుధాకర్ యాదవ్, చీరాల ఇన్‌చార్జి మాలకొండయ్య యాదవ్, నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, చల్లా రామచంద్రారెడ్డి, శ్రీరామ్ చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# 9, 10 తేదీల్లో రానున్న ఇసి బృందం

>> ఆదేశాలు జారీ చేసింది.

**ఏ అధికారి సొంత జిల్లాల్లో ఉండకూడదు- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ఉత్తర్వులు**

రాష్ట్రంలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో పాల్గొనే అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లపై కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా తక్షణం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. సంబంధిత శాఖాధిపతులు, కార్యదర్శులు వెంటనే చర్యలు తీసుకుని ఈ నెల చివరి వారంలోగా బదిలీలు, పోస్టింగ్‌ల ప్రక్రియను పూర్తిచేయాలని సూచించారు. ఈ నెలాఖరుకల్లా బదిలీలు, పోస్టింగ్‌లు పూర్తి కావాల్సి ఉంటుంది. లోక్‌సభ, శాసనసభ ఎన్నికల నిర్వహణలోని అధికారులకు వర్తింపు ఇది వర్తిస్తుంది.

సొంత జిల్లాలు, ప్రాంతాల్లో పోస్టింగ్‌లు ఇవ్వరాదని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా స్పష్టం చేసారు. డిఇఒ, డిప్యూటీ డిఇఒ, ఆర్వో, ఈఆర్వో, డిప్యూటీ కలెక్టర్, జాయింట్ కలెక్టర్, తహసిల్దారులకు ఈ ఆదేశాలు వర్తిస్తాయి. సంబంధిత శాఖాధిపతులు, కార్యదర్శులు వెంటనే బదిలీల కసరత్తు చేపట్టి పూర్తిచేయాలి ఈ నెలాఖరుకల్లా నివేధికలను కేంద్ర ఎన్నికల సంఘానికి పంపాలి.

## వార్తాఫలం

**మేషం:** నూతన మిత్రులు పరిచయమై కొత్త వ్యాపారాలకు శ్రీకారం చుడతారు. వస్తులాభం.

**వృషభం:** సంతానం నూతన ఉద్యోగ విద్యావకాశాలు దక్కుతాయి. మీ మాటకు విలువ పెరుగుతుంది.

**మిథునం:** ముఖ్యమైన వ్యవహారాలు నత్తనడకన సాగుతాయి. శ్రమకు తగిన ఫలితం కష్టమే.

**కర్కాటకం:** ఉద్యోగాలలో అదనపు బాధ్యతలు పెరిగినా సమర్ధవంతంగా నిర్వహిస్తారు.

**సింహం:** వృత్తి,వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు, చికాకులు తొలిగిపోతాయి. వస్తులాభం.

**కన్య:** ముఖ్యమైన పనులలో జాప్యం జరిగినా చివరకి పూర్తి చేస్తారు. దైవదర్శనం చేసుకుంటారు.

**తుల:** సంతానం చేసే నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**వృశ్చికం:** విద్యార్థులు సాంకేతిక విద్యావకాశాలు పటందుతారు. ఇంటాబయటా మీదే పైచేయి.

**ధనుస్సు:** వివాహ ప్రయత్నాలు కొంతవరకు కలిసివస్తాయి. నూతన అవకాశాలు లభిస్తాయి.

**మకరం:** ఇంట్లో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**కుంభం:** నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**మీనం:** కుటుంబంలో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకుంటారు. ఆరోగ్యంపట్ల మెలకువ అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. జవహర్ రెడ్డిని కలిసిన ట్రైనీ ఐపిఎస్ అధికారులు

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** శిక్షణలో ఉన్న ఐపిఎస్ అధికారులు బుధవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా కెఎస్ జవహర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. సిఎస్ ను కలిసిన ట్రైనీ ఐపిఎస్‌ల్లో ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన మండ జావలి ఆల్ఫాన్స్ విజయ నగరం జిల్లాకు కేటాయించబడ్డారు. అలాగే గుంటూరు జిల్లాకు కేటాయించినకర్నాటకకు చెందిన మనోజ్ రామనాథ్ హెగ్డే, కాకినాడకు కేటాయించ బడిన బీహార్‌కు చెందిన నవజ్యోతి మిశ్రా, తిరుపతికి కేటాయించబడిన మహారాష్ట్రకు చెందిన పాటిల్ దేవరాజ్ మనీష్, కోనసీమ జిల్లాకు కేటాయించబడిన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రోహిత్ కుమార్ చౌదరిఉన్నారు. వీరందరిని పలు అంశాలపై సీఎస్ జవహర్‌రెడ్డి మార్గదర్శనం చేసారు.శాంతి భద్రతల విషయంలో అనుసరించా ల్సిన విధానాలను గురించి వివరించారు.

## అమరావతి ఎక్స్‌ప్రెస్ నర్సాపురం వరకు పొడిగింపు

### - ఉదయ్ ఎక్స్‌ప్రెస్ గుంటూరు - నంద్యాల - కడప, రేణిగుంటల వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, జనవరి 3 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే విజయవాడ-హుబ్లీ-విజయవాడల మధ్య నడుపుతున్న అమరావతి ఎక్స్‌ప్రెస్‌ను నర్సాపూర్ వరకు పొడిగించడంతోపాటు, మరో రెండు ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసుల గమ్య స్థానాలను కూడా వివిధ ప్రాంతాల వరకు పొడిగించారు. విజయవాడ-హుబ్లీ-విజయవాడల మధ్య తిరుగుతున్న నెంబర్ 17225/26 అమరావతి ఎక్స్‌ప్రెస్, కొత్తగా నర్సాపూర్ వరకు, విశాఖపట్నం-విజయవాడ-విశాఖపట్నంల మధ్య తిరిగే నెంబర్ 22701/02 ఉదయ్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను గుంటూరు వరకు, నంద్యాల-కడప-నంద్యాల మధ్య తిరిగే నెంబర్ 07285/84 డెమో ప్రత్యేక రైలు సర్వీసులను రేణిగుంట వరకు పొడిగించారు. ఇందుకు సంబంధించిన ప్రారంభోత్సవ ప్రధాన కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ఈ నెల 06న, నర్సాపురంలో జరిగే ప్రధాన కార్యక్రమంలో ప్రారంభిస్తుండగా, గుంటూరు, రేణిగుంట, రైల్వే స్టేషన్లలో ఏర్పాటు చేసిన వర్చువల్ కార్యక్రమాల ద్వారా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆన్‌లైన్ ద్వారా ప్రారంభించనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఏర్పాట్లను డివిజన్ల డిఆర్ ఎంలు, సంబంధిత ఉన్నతాధికారులు చేస్తున్నారు.

## జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి ముత్యాల చీర, కిరీటం బహూకరణ

**శ్రీకాళహస్తి,జనవరి 3 ప్రభాతవార్త** పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న జ్ఞానప్రసూనాంబ అమ్మవారికి హైదరాబాదు వాస్తవ్యులు సుమారు రూ.పాతిక లక్షలు విలువ కల్గిన ముత్యాల చీర,కిరీటం, వడ్డాణం, హస్తం,పాదాలు బహూకరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని స్వామి అమ్మవార్ల భక్తులుగా ఉంటున్న హైదరాబాదుకు చెందిన రవి, గాయత్రీలు వారి పాప పేరు మీద విరాళం అందించారు.వీటిని వారు శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులుకు అందజేసారు.గతంలో పలుమార్లు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.అమ్మవారి వద్ద మొక్కుకున్నారు.వారు మొక్కును తీర్చుటకు బుధవారం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. తరువాత ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులుతో కలసి తాము విరాళం ఇవ్వటానికి సంబంధించి వివరించారు.విరాళం అందించిన వారు అమెరికాలో ఉంటున్నారు.భక్తితో అమ్మవారికి ముత్యాల చీర అందించాలని నిర్ణయించారు.



వారు అందించిన విరాళంను అలంకార మండపంలో ఎస్‌పిఎఫ్ సిబ్బంది సహాయంతో భద్రపరాచమని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు.ఈ కార్యక్రమాల్లో దేవస్థానం అభిషేక గురుకుల్ రాజేష్ గురుకుల్, ఇఇ నూకారత్నం, శివకిషోర్, స్థపతి కుమార్, రాజశేఖర్,సుదర్శనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయ వంశపారంపర్య పౌరోహితం 'స్థానం' వారికే!

**శ్రీకాళహస్తి,జనవరి 3 ప్రభాతవార్త** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో వంశపారంపర్య పౌరోహితం స్థానం కుటుంబానికే ఉందని ఎవరో ఉద్యోగ రీత్యావచ్చిన వారికి వంశపారం పర్యత్వం లభించదని బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దీక్షా గురుకుల్ ఎస్ఎంకె. స్వామినాధన్ గురుకుల్, సీనియర్ పౌరోహితులు సింగరాజు ప్రకాశం శాస్త్రి స్పష్టం చేసారు.ఇటీవల కొందరు తాము స్థానాచార్యులని చెప్పుకోవటం శోచనీయం అన్నారు. ఇటీవల శ్రీకాళహస్తీశ్వరాలయంలో పలు వివాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇక్కడ పురాతన కాలం నాటి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలున్నాయని వారు వివరించారు. 1983లో అప్పటి ప్రభుత్వం వంశపారంపర్యహక్కును రద్దు చేసినపుడు ఆలయానికి సంబంధించిన సమాచారంతో పాటు ఆస్తులనూ స్థానం కుటుంబం' అప్పగించిందన్నారు.

**స్థానం కుటుంబంలో ఐదుగురు . . .**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి కంటికి రెప్పలా ధూప దీప నైవేద్యాలకు అవకాశం ఆదాయాల్లేని రోజుల నుంచి పర్యవేక్షించే వారని సింగరాజు ప్రకాశం శాస్త్రి వివరించారు. స్థానం ముత్తుకుమారస్వామికి ఐదు గురు కుమారులని వివరించారు.వాకె పరశురాం గురుకుల్, చెంగల్‌రాయ గురుకుల్, కృష్ణమూర్తి గురుకుల్ వెంకటేశ్వర గురుకుల్, సదాశివగురుకుల్ అని వివరించారు.కృష్ణమూర్తి గురుకుల్ కుమారుడు ప్రస్తుత దీక్షా గురుకుల్ డాక్టర్ స్వామి నాధన్ గురుకుల్ అని వివరించారు.ప్రస్తుతం డాక్టర్ స్వామినాధన్ గురుకుల్ డాక్టర్‌గా రుయాఆసుపత్రిలో ఉద్యోగం చేసి 2014 నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయంలో పౌరోహితం చేస్తున్నట్లు వివరించారు. అయ్యావు గురుకుల్ అనే బాబూ గురుకుల్ తనకు 2014లో దీక్ష ఇచ్చారని 2015లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో తనను బాబు గురుకుల్‌తో కలసి పాల్గొన్నట్లు వివరించారు. తరువాత 2016లో మహాకుంభాభిషేకం నిర్వహణలో తానే ముందుండి నిర్వహించానన్నారు. తరువాత ఇటీవల సుమారు 8ఆలయాలకు కుంభాబిషేకం జరిపించానని తెలిపారు.

**భరద్వాజగోత్రీకులే అభిషేకానికి అర్హులు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో పూజా విధానాలు,స్వామి,అమ్మవార్ల మూరవిరాట్టులకు అభిషేకంచేసే అర్హత ఒక్క భరద్వాజ గోత్రీకులకే' ఉందని డాక్టర్ స్వామినాధన్ గురుకుల్ స్పష్టం చేసారు. ఇందుకు వివాహమై శివదీక్ష తీసుకున్న వారే అర్హులన్నారు. తాను ఇక్కడ వరదా గురుకుల్, రాజేష్,సూరి గురుకుల్, తిరుత్తణికి చెందిన మరో అర్చకునికి దీక్ష ఇచ్చామని వివరించారు,ఎవరో వచ్చి తాము స్థానాచార్యులంటే సంప్రదాయాలున్నాయని స్వామి నాధన్ స్పష్టం చేసారు. వంశపారం పర్యంకు సంబంధించి సుప్రీం కోర్టులో తీర్పు ఇస్తూ సంప్రదాయాలు, ఆచారాలకు సంబంధించి స్థానం వారిని సంప్రదించాలంటూ పేర్కొన్నట్లు వివరించారు.

**వారసుడు పరశురాం గురుకులే!**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన వంశపారంపర్యంకు సంబంధించి 76 సంవత్సరాల సీనియర్ సింగరాజు ప్రకాశం శాస్త్రి మాట్లాడుతూ రాబోవు రోజుల్లో అయ్యావు(బాబూ గురుకుల్) గురుకుల్ కుమారుడు పరశురాం గురుకుల్‌యే(అచ్చిత్రా) అని స్పష్టం చేసారు.బాబూ గురుకుల్ మరణాంతరం పూర్తి బాధ్యతలు ఆయన తమ్ముడు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్ పర్యవేక్షిస్తున్నారని ఆయన వారసుడు పరశురాం గురుకుల్ అని వివరణ ఇచ్చారు. కొంత కాలం సదాశివగురుకుల్ పర్యవేక్షించారని అయనకు వివాహం కాలేదు కాబట్టి వారసుడు అచ్చితా గురుకుల్‌యే అన్నారు.

**బీగాలు అయ్యావు గురుకుల్ ఇంటినుంచే . . .**

అయ్యావు గురుకుల్ మరణాంతరం ఆయన తమ్ముడు సదాశివగురుకుల్ ఇంటికి కొంత కాలం ఆలయానికి సంబంధించిన బీగాలు రాత్రి భద్రపరచుటకు దేవస్థానం అందించే వారని అయన మరణాంతరం మళ్ళీ అయ్యావు గురుకుల్ ఇంటికే వస్తున్నాయని ఇప్పటికీ ఆ సంప్రదాయమే అమలు జరుగుతుందన్నారు. పరశురాం గురుకుల్‌కు వివాహమైతే దీక్ష ఇస్తామని స్థానం కుటుంబం వారసుడు ఆతనే అని స్పష్టం చేసారు. అయితే 1956లో ఆలయంలోని పోటు పక్కన ఓ చిన్న గదిని స్టోర్ రూంగా నిర్మించారని ఇక్కడ ఎలాంటి దేవుని విగ్రహాల్లేవని కాబట్టి ఆ గదిని తొలగించటంలో తప్పేమి లేదని స్పష్టం చేసారు.

## రైల్వే భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలి

### - రైల్వే భద్రతా సమీక్షా సమావేశంలో జీఎం జైన్

**గుంతకల్లు రైల్వే, జనవరి 3 ప్రభాతవార్త** ప్రస్తుత శీతాకాలంలో చలి తీవ్రతకు రైలు కమ్మిలు విరగడం, ఫ్రాక్చర్ కావడం, రైలు వెల్డింగ్‌లు తొలగిపోవడం రైలు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున భద్రతా కేటగిరి విభాగాలకు చెందిన సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉంటూ రైళ్లు నడపాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ పేర్కొన్నారు. రైల్ నిలయం నుంచి ఆయన అదనపు జీఎంఆర్ ధనుంజయులుతో కలిసి రైల్వే కీలక శశాఖల ప్రిన్సిపాల్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్‌లతోపాటు, జోనల్ పరిధిలోని రైళ్ల నిర్వహణ కార్యకలాపాలు, భద్రతపై వివరణాత్మక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జోన్ పరిధిలోని వివిధ డివిజన్లకు చెందిన డిఆర్ఎంలు మనీష్ అగర్వాల్, భర్దేశ్‌కుమార్ జైన్, లోకేష్ వైష్ణవ్, నరేంద్ర ఆనందరావు పాటిల్, రామకృష్ణన్, నీతి సర్కార్‌లతో వీడియో కన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రైళ్లను సురక్షితంగా న డిపేందుకు సత్వర పరిస్థితులను అనుసరించవద్దని, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా లోకో పైలట్లు, అసిస్టెంట్ లోకో పైలట్‌లు, ట్రాక్ మెన్‌లు, రైలు రాకపోకల నిర్వహణలో నిమగ్నమైన క్షేత్రస్థాయి సిబ్బందికి సురక్షితమైన పని విధానాలను ఆచరణాత్మక ప్రదర్శనతోపాటు క్రమం తప్పకుండా రెగ్యులర్ కౌన్సెలింగ్ సెషన్‌లు అందించాలని ఆయన సూచించారు. రైళ్ల సురక్షితంగా వెళ్లేందుకు తనిఖీల ప్రక్రియను ముమ్మరం చేయాలన్నారు. పని ప్రదేశాలలో భద్రతా అవసరాలకు అనుగుణంగా ఉండేలా తరచుగా క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించాలని ఆయన అధికారులకు సూచించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భద్రతా కార్యచరణ ప్రణాళికపై ఆయన మరింత విపులంగా చర్చించారు. సిబ్బంది పని వేళలపై కూడా చర్చించి, సిబ్బందికి తగినంత విశ్రాంతిని అందించేలా పక్కాగా ప్రణాళికలను రూపొందించి అమలు చేయాలని డిఆర్ఎంలకు ఆదేశించారు. జోన్‌లో ట్రాఫిక్ పనుల పురోగతి స్థితిగతులను సమీక్షించారు. ప్రయాణికుల సౌకర్యార్థం ముఖ్యమైన పనులకు చేపట్టేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు సీనియర్ సబార్డినెట్లు తదితరులు పాల్గొన్నారు.

## పేదలంటే చంద్రబాబుకు చులకన

### : మంత్రి మేరుగు నాగార్జున



**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:**పేదలను చంద్రబాబు ఎప్పుడైనా పట్టించుకున్నారా ,ఆయన ఎస్సీలంటే చులకభావం ప్రదర్శించ లేదా ?అని మంత్రి మేరుగ నాగార్జున ప్రశ్నించారు. బీసీలు జడ్జిలుగా పనికిరారని లేఖలు రాసింది చంద్రబాబు కాదా చెప్పాలన్నారు. బుధవారం తాడేపల్లిలో మంత్రి మీడియాతో మాట్లాడారు.చంద్రబాబు ఒక పొలిటికల్ బ్రోకర్ అని మంత్రి ఫైరయ్యారు. సీఎం జగన్ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు న్యాయం జరుగుతోందన్నారు. అంబేద్కర్ కోరుకున్న పాలన ఏపీలో ఉందని చెప్పారు. గతంలో ఇచ్చిన హామీల్లో ఒక్కదానినైనా చంద్రబాబు నెరవేర్చారా అని ప్రశ్నించారు.మా పార్టీ అభ్యర్థులను చూస్తే భయం పుడుతోంది. అందుకే ఇష్టానుసారం రాతలు రాయిస్తున్నారు. ఓసీ నియోజకవర్గాలలో కూడా జగన్ ఇతరులకు అవకాశాలు కల్పిస్తున్నారు. అది చూసి భయంతో వణికిపోతున్నారు. చంద్రబాబుకు ఆయన పార్టీ ఇక కనుమరుగు అవుతుందనే భయం పుట్టింది. టీడీపీకి బీటీమ్ పురందేశ్వరి పార్టీ చంద్రబాబు కోసం తెగ తాపత్రయం పడుతోంది. ఆమె ఇంట్లో ఒక్కొకరు ఒక్కొక పార్టీలో ఉన్నారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా పురందేశ్వరి మా పార్టీ గురించి మాట్లాడుతున్నారు. రాద్ధాంతం తప్ప సిద్ధాంతం లేని వ్యకినత చంద్రబాబు మా పార్టీలో ఎస్సీలను మార్చితే ఇంకో ఎస్సీ కే అవకాశం వస్తుంది. అందరికీ అవకాశం కల్పించాలన్నదే జగన్ లక్ష్యం అందరం కలిసి జగన్‌ని గెలిపిస్తాం. ఎంఎస్ బాబు మా ఎమ్మెల్యే ఆయన మా వాడు. మా సీఎం జగన్ అందరివాడు, అందరికీ న్యాయం చేస్తారు. ఇప్పుడు టికెట్ రాకపోయినా సరైన రీతిలో జగన్ న్యాయం చేస్తారు. అని మేరుగ తెలిపారు.

## గ్రానైట్ బ్లాస్టింగ్‌లను అరికట్టాలి గ్రామస్తులు, నేతల ధర్నా

### - ఇళ్లు బీటలు వారుతున్నా పట్టించుకోవడం లేదని ఆందోళన !!



**కుప్పంరూరల్, జనవరి 3 ప్రభాతవార్త :** మండలంలోని మిట్టపల్లి పంచాయతీ పరిధిలో ఓ క ంకర ఫ్యాక్టరీ వారు చేపడుతున్న గ్రానైట్ బ్లాస్టింగ్‌లను అరికట్టాలని డిమాండ్ చేస్తూ బుధవారం గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ఉన్న రామలింగం, సోము అనే ఇద్దరు వ్యక్తులు తమ సొంత గృహాలను నిర్మించుకునా న్నరు. అయితే ఇటీవల కాలంలో కంకర పరిశ్రమ వారు చేపట్టే గ్రానైట్ బ్లాస్టింగ్‌లతో తమ ఇళ్లు బీటలు వారినట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. బ్లాసింగ్ వల్ల పంట పొలాలు సైతం దెబ్బతింటున్నాయని పశువులపై పెద్ద పెద్ద రాళ్లు సైతం వచ్చిపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంగా కంకర పరిశ్రమ నిర్వాహకుల్ని అడిగితే తమకు దిక్కున చోటు చెప్పుకోమని పేర్కొంటున్నారని వాపోయారు. వైస్ ఎంపిపి షౌకత్ అలీ మాట్లాడుతూ తమ పంచాయతీ పరిధిలో ఇళ్లు దెబ్బతిన్న బాధితులకు కంకర పరిశ్రమ వారు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంగా ఇదివరకే జిల్లా కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేశామన్నారు. అయితే ఉన్నతాధికారులు ఎందుకో తగిన చర్యలు తీసుకోలేదని వాపోయారు. తమ పంచాయతీ ప్రజలకు న్యాయం చేయాలని గ్రామస్తులు కంకర పరిశ్రమకు వెళ్లే మట్టి రోడ్డును సైతం మధ్యలో తవ్వేశారు. కాగా సమాచారం అందుకున్న రెవెన్యూఅధికారులు, పోలీసులు సంఘటనా స్థలికి చేరుకుని గ్రామస్తులకు నచ్చజెప్పారు. గ్రామస్తులకు న్యాయం చేయాలని సర పంచ్ కోడెప్ప డిమాండ్ చేశారు.ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారో చూడాలి.

## రిటర్న్‌గిఫ్ట్ ఇవ్వడానికి సిద్ధం మా సొమ్మును ఇవ్వడానికి జాప్యమెందుకు!

### - 12 గంటల దీక్షలో రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జివి రమణ

**చిత్తూరు, జనవరి 3 ప్రభాతవార్త:** ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించకుంటే ప్రభుత్వానికి 2024 ఎన్నికల్లో రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడానికి సిద్ధంగా వున్నామని రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జివి రమణ పేర్కొన్నారు. రాష్ట్ర యుటిఎఫ్ పిలుపు మేరకు చిత్తూరు వివేకానంద విగ్రహం ఆవరణలో బుధవారం ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు యుటిఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో దీక్ష జరిగింది. ఈ దీక్షను ఉద్దేవించి రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జివి రమణ మాట్లాడుతూ తాము బడ్జెట్ నుండి ఎలాంటి సొమ్మును అడుగటం లేదని తాము పొదుపు చేసిన సొమ్మును తిరిగి ఇవ్వమని అడిగితే ప్రభుత్వం రాద్ధంతం చేస్తోందని, తమ సొమ్ముపై ప్రభుత్వ పెత్తనం ఏమిటని ప్రశ్నించారు. 2019 ఎన్నికల మేనిఫెస్టోలో సకాలంలో డిఎ, మెరుగైన పిఆర్‌సి, ప్రతి ఏడాది డిఎస్సీ, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులైజేషన్, ఉద్యోగులపై నిర్భంధాలు వుండవని చెప్పిన ఈ ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల అనుచితంగా వ్యవహారిస్తోందని ధ్వజమెత్తారు. అసెంబ్లీలో సిఎం తమ విధానాలతో ఆర్థిక పరిస్థితి మెరుగుపడిందని చెప్తే అధికారులు ఆర్థిక పరిస్థితి దారుణంగా వుందని పేర్కొంటున్నారని ఇందులో ఏది నమ్మాలో తెలియని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యుటిఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.సోమశేఖర్‌నాయుడు, మణిగండన్, నాయకులు పిఆర్ మునిరత్నం, రెహానాబేగం, ప్రసన్నకుమార్, రఘుపతిరెడ్డి, దీనావతి, ఎస్‌పి బాషా, సిపి ప్రకాష్, జగన్‌మోహన్‌రెడ్డి, కృష్ణమూర్తి, రెడ్డప్పనాయుడు, దక్షిణామూర్తి, ఈశ్వర్ మహేంద్ర, డి.ఏకాంబరం, సరిత, పంటపల్లి సురేష్, గణేష్‌కుమార్, ఎంవి రమణ, మోహన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జిల్లా తిరువూరు టిడిపిలో కేశినేని బ్రో వర్గాల రచ్చ

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు తెలుగుదేశం పార్టీలో విజయవాడ ఎంపీ కేశినేని నాని,ఆయనకు స్వయనా తమ్ముడు నాని వర్గాల నడుమ తీవ్ర రచ్చ చోటు చేసుకుంది.రెండు వర్గాలు సవాల్, ప్రతిసవాళ్ళు చేసుకుని చొక్కాలు పట్టుకునే స్థాయికి చేరారు.ఒకరిపై ఒకరు కూర్చీలు విసురుకున్నారు.విజయవాడ ఎంపీ నానికి ప్రత్యామ్నయంగా ఆయన సోదరుడు చిన్ని ఎంపీ అభ్యర్థిగా పోటీకి నిలపాలని అధిష్టానం ఆలోచన చేసింది.ఈ క్రమంలో విజయవాడ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని అన్ని అసెంబ్లీలో టీడీపీ ఇన్‌చార్జ్‌లు చిన్ని ఒన్ చేసుకుని,నాని పక్కన పెట్టారు.గత మూడేళ్ళుగా ఏ ప్లెక్సీ పైన టీడీపీ నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లు నాని ఫోటోను వేసిన పరిస్థితి లేదు.ఈ క్రమంలో నాని ఆయా నియోజకవర్గాల్లో తన కంటూ ప్రత్యేక వర్గాలను తయారు చేసుకున్నారు.ఇక ఈ రోజు తిరువూరు టీడీపీ కార్యాలయంలో టీడీపీ.జనసేన కార్యకర్తల సదస్సు ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా వేసిన ప్లెక్సీల్లో నాని ఫోటోలు లేకపోవడం,ఉన్న వాటిలో చిన్నవిగా ఉండటాన్ని కొందరు టీడీపీ కార్యకర్తలు గుర్తించారు.ఆ ప్లెక్సీలు చించేసారు.వారంతా నాని వర్గీయులు కావడంతో చిన్ని వర్గీయులు వారిపైకి దాడికి దిగారు.కుర్చీలను వారిపై విసారు.ఇరు వర్గాలు పోటాపోటీగా సవాళ్ళు చేసుకుంటూతీవ్ర ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది.

# తిరుమల సమాచారం

## రూ.38లక్షలు విరాళమిస్తే దాతపేరున అన్నప్రసాదాలు వడ్డింపు



**తిరుమల,జనవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు రుచిగా, శుచిగా అన్నప్రసాదాలు వడ్డించేందుకు దాతలకు అవకాశం కల్పించారు. ఈ పథకం క్రింద దాత ఒకరోజుకు 38లక్షలు రూపాయలు విరాళాలిస్తే దాత స్వయంగా వచ్చి వడ్డించే అవకాశమేగాక దాత పేరు ప్రదర్శన చేస్తారు. తిరుమలకొండపై భక్తులు ఆకలి అనేది తెలియకుండా అక్షయపాత్రలా వచ్చిన ప్రతి ఒక్క భక్తుడికి రుచిగా అన్నప్రసాదాలు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలోనేగాక మరికొన్ని ప్రాంతాల్లో అన్నప్రసాదాలు అందిస్తున్నారు. ఇందుకుగాను ఒకరోజు విరాళ పథకం ప్రారంభించి, ఉదయం అల్పాహారం కోసం 8లక్షలు రూపాయలు, మధ్యాహ్నం భోజనం కోసం 15లక్షలు, రాత్రి భోజనం కోసం 15లక్షలు రూపాయలు అందించి దాతలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించవచ్చు.

అన్నప్రసాద భవనంలో ఉదయం 8.30గంటల నుండి 10.30గంటల వరకు చట్నీతో కలిపి ఉప్మా, పొంగళి, సేమ్యా ఉప్మా అందిస్తారు. ఉదయం 10.30గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ,తిరిగి సాయంత్రం 5గంటల నుండి రాత్రి 10.30గంటల వరకు చక్కెరపొంగలి, చట్నీ,అన్నం, కూర,సాంబారు, రసం ,మజ్జిగతో భక్తులకు వడ్డిస్తున్నారు.

## శ్రీవారి సేవలో సుగుణేంద్రతీర్థస్వామి



**తిరుమల,జనవరి 3 ప్రభాతవార్తప్రతినిధి:** కర్నాటక ఉడిపి పుత్తిగమఠం పీఠాధిపతి సుగుణేంద్ర తీర్థస్వామి బుధవారం ఉదయం శిష్యులతో కలసి తిరుమలకు వచ్చారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయం వద్దకు చేరుకున్న స్వామివారికి టిటిడి ఆలయ అధికారులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ధ్వజస్తంభం మొక్కిన సుగుణేంద్రతీర్థస్వామి సన్నిధిలో దేవదేవుడ్ని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రేపు డయల్ యువర్ టిటిడి ఇఓ

**తిరుమల,జనవరి 3 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనంలోగానీ, వసతి కల్పనలో ఎదురైన అనుభవాలు, ఇబ్బందులపై తమతమ సూచనలు,సలహాలు తెలిపేందుకు ఈనెల 5వతేదీ శుక్రవారం తిరుమలలో డయల్ యువర్ ఇఓ"కార్యక్రమం జరగనుంది.

దేశవిదేశాల్లోని భక్తులు తమతమ ఫిర్యాదులు, సూచనలను శుక్రవారం ఉదయం 9నుంచి 10గంటల వరకు 0877-2263261 నంబర్లకు



ఫోన్‌ద్వారా నేరుగా టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డితో మాట్లాడే అవకాశం కలుగుతుంది.

## జనవరి 5నుండి ప్రజాక్షేత్రంలోకి చంద్రబాబు

### - వెంకన్న ఆశీస్సుల కోసం ప్రార్థించాం

### - ఎమ్మెల్సీ శ్రీకాంత్, రాంభూపాల్‌రెడ్డి



**తిరుమల,జనవరి 3 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం తీరుపై ఎండగడుతూ ప్రజలను చైతన్యవంతుల్నిచేయడానికి జనవరి 5వతేదీ నుండి టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ప్రజాక్షేత్రంలోకి వస్తున్నారని ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్, రాంభూపాల్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాలు విజయవంతంకావాలని, తగిన శక్తిని ప్రసాదించాలని దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికలకు తెలుగుదేశంపార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు పథకాలు అమలుపై మరింత విస్తృత అవగాహన కల్పించేందుకు టిడిపి నాయకులు కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. గత నాలుగున్నరేళ్ళ వైసిపి పాలన, ప్రభుత్వంపై ప్రజలు విసిగిపోయారన్నారు. తిరుమలలో సామాన్యభక్తులకు దర్శనంలో జరుగుతున్న వివక్షత,వైసిపి నేతలకు, ఆ పార్టీ ప్రజాప్రతినిధులుకు పెద్దపీట వేస్తున్నారనివిమర్శించారు. ప్రతిపక్ష పార్టీల ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు, స్వయంగా వచ్చినా టిటిడి అధికారులు ప్రోటోకాల్ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇది మంచిదికాదని, దేవుని దగ్గర అందరూ సమానమేనని భావించాలన్నారు. బుధవారం ఉదయం టిడిపి ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్,రాంభూపాల్‌రెడ్డి కుటుంబసభ్యులతో కలసి తిరుమలేశుని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## స్థిరాస్థి వివాదాలను స్వీకరించాలి - ఆదేశించిన కోర్టు

### - న్యాయవాదులు కోర్టులకు హాజరు కావాలని విజ్ఞప్తి చేసిన వైనం

**విజయవాడ,జనవరి 3,ప్రభాతవార్త** స్థిరాస్థులకు సంబంధించిన వివాదాలను స్వీకరించమని, పెండింగ్‌లో ఉన్న కేసులను కొనసాగించాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం బుధవారం ఆదేశాలు జారీ చేసిందని రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ ఘంటా రామారావు తెలిపారు. గత సంవత్సరం డిసెంబరులో ఎపి లాండ్ టైట్లింగ్ చట్టం నిబంధనల చెల్లుబాటును సవాల చేస్తూ రిట్ పిటీషన్‌ను దాఖలు చేయాలని రాష్ట్ర బార్ కౌన్సిల్ బార్ కౌన్సిల్ సభ్యులు కె.చిదంబరం, ముప్పాళ్ళ సుబ్బారావు, జి.సుదర్శన రావులతో ఒక కమిటీని నియమించిందని తెలిపారు. సదరు కమిటీ ఈ సంవత్సరం అక్టోబర్ నెలలో ఎపి లాండ్ టైట్లింగ్ చట్ట చెల్లుబాటును సవాల్ చేస్తూ రిట్ పిటీషన్‌ను దాఖలు చేశారని ఆయన తెలిపారు. బుధవారం ఈ పిటీషన్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో విచారణకు వచ్చిందని, ఈ కేసులో అడ్వకేట్ జనరల ఇప్పటి వరకు ఎపి లాండ్ టైట్లింగ్ చట్టంకు సంబంధించి ఎటువంటి నిబంధనలు రూపొందించలేదని, సెక్షన్ 4 క్రింద ఎటువంటి నోటిఫికేషన్‌ను జారీ చేయలేదని,ఎటువంటి వ్యవస్థను ఏర్పాటు చేయలేదని తన వాదనలు వినిపించారని, వాదనలు విన్న తర్వాత రాష్ట్రం లోని అన్ని సివిల్ కోర్టులు పెండింగ్‌లో ఉన్న కేసులను కొనసాగించాలని,

స్థిరాస్థికి సంబంధించిన వివాదాలను కూడ స్వీకరించాలని ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన తెలిపారు.ఎపి లాండ్ టైట్లింగ్ చట్టం యొక్క వివిధ నిబంధనలు పరిశీలించడానికి,తదుపరి వాదనల కోసం వచ్చే నెలకు పిటీషన్‌ను వాయిదా వేసిందని,కావున న్యాయవాదులు ప్రస్తుతానికి కోర్టులకు హాజరుకావాలని,బుధవారం ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

వార్త


ఐకమత్యం ద్వారా చిన్నచిన్న రాజ్యాలు అభివృద్ధి చెందుతాయి. కాని విభేదాలు జనిస్తే పెద్దపెద్ద దేశాలే సర్వనాశనమవుతాయి.

-సాలస్ట్

# వెంటాడుతున్న వీధికుక్కలు!

కుక్కల గుంపుదాడుల్లో గాయపడేవారు, మృత్యువాతపడేవారి సంఖ్య అంతకంతకు పెరుగుతుండడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నది. ప్రధానంగా చిన్నారులను వెంటపడి దారుణంగా కరచి రక్తం కళ్లచూస్తున్నాయి. మొన్న ఆ మధ్య హైదరాబాద్‌లో శునకాలదాడిలో నాలుగేళ్లబాలుడు ప్రాణాలు కోల్పోవడం అందరిని కలచివేసింది. అంతకు ముందు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి కూతవేటు దూరంలో ఉన్న ఒక గ్రామంలో జరిగిన కుక్కల దాడిలో బాలుడు మరణించిన సంఘటన ఇప్పటికీ మరచిపోలేక పోతున్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని దంపతులు, కూలీ కోసం వెళ్లిన సమయంలో వారి నాలుగేళ్ల కుమారుడు ఆడుకుంటుండగా కుక్కల గుంపు దాడికి తెగబడింది. ఎక్కడపడితే అక్కడ కొరికివేశాయి. నడిరోడ్డుపై కుక్కలు విచక్షణారహితంగా కరుస్తుంటే ఆ బాలుడు చేసిన ఆర్తనాదాలు ఎవరి గుండెను కరిగించలేకపోయాయి. అడ్డుకొని కాపాడలేకపోయారు. తీరా అడ్డుకునేసరికి జరగాల్సింది జరిగిపోయింది. రక్తస్రావం పెరిగి ప్రాణాలు పోయాయి. ఇటీవల హైదరాబాద్ నగరంలో ఈ దాడులు పెరిగిపోయాయి. గత యేడాది కుక్కకాట్లతో ఆస్పత్రులను ఆశ్రయించిన వారిసంఖ్య దాదాపు లక్షాడెబ్బైవేలకు చేరింది. ఇది ఇనిస్ట్యూట్ ఆఫ్ ప్రీవెంటివ్ మెడిసిన్ (ఐపిఎమ్)కు ఒక దశలో రోజుకు నాలుగువందల మంది యాంటి రేబిస్ ఇంజక్షన్ కోసం వచ్చే పరిస్థితికి చేరుకున్నదంటే ఎంత తీవ్రంగా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. తెలంగాణ రాష్ట్రంలో గత యేడాది దాదాపు లక్షాఎనభైవేల వరకు కుక్కకాటుకు గురైనట్లు అధికార గణాంకాలే చెబుతున్నాయి. ప్రైవేట్‌గా చికిత్స పొందిన వారి సంఖ్య ఇంతకు రెట్టింపు ఉండవచ్చునని అంచనా. రాష్ట్రం మొత్తంలో అత్యధిక కుక్కకాటు కేసులు హైదరాబాద్‌లోనే నమోదు అవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా ఈ కుక్కకాట్లు పెరుగుతున్నాయని అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. కుక్కలను నియంత్రించేందుకు శస్త్రచికిత్సలు చేస్తున్నా ఆశించిన మేరకు లక్ష్యానికి చేరుకోలేక పోతున్నారు. దేశంలో 2012 నాటికి కోటిడెబ్బైఒక్క లక్షల వీధి కుక్కలు ఉండగా 2019 నాటికి ఈ సంఖ్య కోటియాభైమూడు లక్షలకు చేరుకుందని కేంద్రప్రభుత్వం ఇటీవల లోక్‌సభలో ప్రకటించింది. దేశవ్యాప్తంగా 2021లో పదిహేడులక్షల మంది కుక్కకాట్లకు గురికాగా 2022 నాటికి ఇరవైలక్షలకు పెరిగింది. దేశంలో సగటున రోజూ ఐదువేల మందికిపైగా శునకాల దాడులో గాయపడుతున్నారు. అత్యధికంగా మహారాష్ట్రలో ఆ తర్వాత తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఉత్తరాఖండ్ తదితర రాష్ట్రాల్లో కుక్కకాటు కేసులు భారీగానే నమోదు అవుతున్నాయి. శునకాలను పట్టుకొని వాటికి సంతానోత్పత్తి నియంత్రణ శస్త్రచికిత్సలు చేయాల్సి ఉన్నా, చేస్తున్నామని అధికారులు రికార్డుల్లో రాసుకుంటున్నా ఆచరణలో అమలులోఅంతగా నోచుకోవడం లేదు. ఒకప్పుడు విషఆహారం పెట్టి కుక్కలను చంపి పూడ్చిపెట్టేవారు. బ్లూక్రాస్ వంటి జీవకారుణ్య సంస్థలు దానిపై అభ్యంతరం వ్యక్తం చేయడంతో అలా చంపడం ఆపివేశారు. కుక్కకాటు ద్వారా వ్యాపిస్తున్న రేబిస్ వ్యాధి ప్రాణాంతకంగా తయారవుతున్నది. ప్రపంచ వ్యాప్తంగా సంభవిస్తున్న రేబిస్ మరణాల్లో ముప్పైఆరు శాతం భారత్‌లోనే చోటు చేసుకుంటున్నాయని రెండేళ్ల క్రితం ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. మృతుల్లో యాభైఒక్క శాతం మంది పదిహేనేళ్లలోపు పిల్లలేనని రేబిస్ నియంత్రణకు కృషి చేస్తున్న 'గ్లోబల్ అలయెన్స్' సంస్థ ఎన్నడో వెల్లడించింది. దీనికి చికిత్స వ్యయం భారతీయ ఆర్థిక వ్యవస్థపై ప్రతి సంవత్సరం అదనంగా దాదాపు మూడు కోట్ల రూపాయల వరకు భారం పడుతున్నది. రేబిస్ ప్రాణాంతకమే అయినా నివారించదగినదే. 2030 నాటికి దేశంలో రేబిస్ పూర్తిగా ఆరికట్టడానికి ప్రభుత్వం జాతీయ కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తుంది. ఈ లక్ష్యాన్ని సాధించాలంటే వీధికుక్కల నియంత్రణ ఎంతో కీలకం. కుక్కల నియంత్రణకు సంబంధించి రాష్ట్రాల పంచాయతీ రాజ్ శాఖల నుంచి గ్రామపంచాయతీ కార్యాలయాల వరకు అందుతున్న ఆదేశాలను నిబంధనలను మూడుదశాబ్దాలు దాటిపోవస్తున్నా త్రికరణశుద్ధిగా అమలు చేసేందుకు ప్రయత్నాలు జరగడం లేదు. ఇప్పటికీ తెలుగు రాష్ట్రాల్లో అనేక ఆస్పత్రుల్లో కుక్క కరచిన తర్వాత జరగాల్సిన చికిత్సకు అవసరమయ్యే మందులు లేవనే చెప్పొచ్చు. ఇక జనంపై పడి విచక్షణారహితంగా కరిచే పిచ్చికుక్కలను పట్టిదూరంగా వదిలి వచ్చే శిక్షణ కలిగిన సిబ్బంది కొరత తీవ్రంగానే ఉంది. కుక్కల నియంత్రణకు సంబంధించి అటు మున్సిపాలిటీలు కానీ, ఇటు పంచాయతీలు కానీ నిర్దిష్టమైన కార్యక్రమాలు తీసుకోకపోవడం వల్ల పెరిగిపోతున్నాయి. సీజన్ మారినప్పు డల్లా కొత్తనీరు వచ్చినప్పుడు వాటికి వ్యాధులు ప్రబలి పోతున్నాయి. వీధి కుక్కలకు వచ్చిన జబ్బులకు చికిత్స చేసే విధానం కానీ, సిబ్బంది కానీ చివరకు ప్రక్రియ కూడా లేదనే చెప్పొచ్చు. తెలుగు రాష్ట్రాల్లో అనేక మంది బాలలు ఈ కుక్కల బారినపడి ప్రాణాలు వదులుతున్నా పాలకులు అంతగా శ్రద్ధ తీసుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా పాలకులు ఈ విషయంలో ప్రత్యేక మైన శ్రద్ధ తీసుకోవాల్సి ఉంది. సంతతి నియంత్రణకు శస్త్రచికిత్సలు పెద్దఎత్తున చేపట్టాలి. కుక్కకాటుకు గురైన వారికి తక్షణం వైద్యసహాయం అందించే ఏర్పాటు చేయా లి. రేబిస్ చికిత్సకు అవసరమయ్యే అన్ని మందులు మండల కేంద్రాల్లో ఆస్పత్రుల్లో అందుబాటులో ఉంచాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా కుక్కకాటు తద్వారా వచ్చే రేబిస్ వ్యాధి మరెందరినో కబళించక తప్పదు.

ఔన్నత్యం గల వ్యక్తి ఎన్ని సంవత్సరాలు జీవించవచ్చుననే దాని కంటే, ఎంతటి ఉన్నత విలువలు పాటిస్తున్నామనే విషయానికే ప్రాధాన్యతిస్తాడు.



సెనెకా

గెలుపునకు తుది ఉండదు. ఓటమి ఎన్నటికీ అపాయకారి కాదు. కావలసినదంతా ధైర్యమే.



మెక్ డొనాల్డ్

# ప్రజావాక్కు



### అవగాహన కల్పించాలి

వస్తుసేవలను వినియోగించేవినియోగదారుల హక్కులను కాపాడటానికి ఏమైనా నకిలీవస్తువుల వల్లప్రజలు నష్టపోయినప్పుడు వారు ఫిర్యాదుచేయడానికి కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ 'జాగృతి పేరుతో' 2005వ సంవత్సరం నుంచి మేలుకో వినియోగదారుడా మేలుకో అని పత్రిక టీవీ వంటి ప్రసారమాధ్యమాల ద్వారా ప్రచారాన్ని నిర్వహించేది. కానీఇటువంటి ప్రచార కార్యక్రమాలు ప్రస్తుతం ఎలాంటి ప్రసార మాధ్యమాల్లో కనిపించడం లేదు. ప్రజలు కొనుగోలు చేసిన వస్తువుల్లో ఏమైనా లోపాలున్నా వాటిలోనాణ్యత ప్రమాణాలు సరిగా లేకపోయినా వాటిని విక్రయించిన వారిపై ఫిర్యాదు చేసి నష్ట పరిహారాన్ని పొందడానికి వినియోగదారుల కమిషన్ అనేది ఒకటుందని చాలామంది ప్రజలకు తెలీదు కావున వినియోగదారుల కమిషన్‌అధికారులు గ్రామస్థాయిలో ఉంటున్న ప్రజల దగ్గరి నుంచి మొదలు పట్టణ ప్రాంతాల్లోని వారందరికీ వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం గురించి తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి.

-కె.శ్రావణ్, హైదరాబాద్

### శబ్దకాలుష్యాన్ని నివారించాలి

మనిషి జీవన విధానానికి ఆటంకం, ప్రమాదం, ప్రాణాంతకం కలిగిస్తున్న వాటిలో శబ్దకాలుష్యం చాలా తీవ్రమైనది. తట్టుకోలేనంత శబ్ద ధ్వని మనిషికి, పక్షులకు, జంతువులకు ప్రాణాంతకమైంది. ఒకవైపు ప్రకృతి సృష్టించే ఉరుములు, పిడుగుల శబ్దాలతోపాటు అనేక దేశాలు ప్రయోగిస్తున్న అణుబాంబులు, యుద్ధసామాగ్రి తయారీలో వినిపించే ఘోరమైన శబ్దాలు, ఇవన్నీ కాకుండా మనిషి రోడ్డు మీద ప్రయాణించాలంటే వాహనాలసైలెన్సర్లరోద, చాలాప్రదేశాల్లో ఎయిర్ హారన్ కొట్టకూడదనే నిబంధన ఉన్నా ఎవరూ పట్టించుకోవడంలేదు. శబ్దకాలుష్యం ప్రజల ప్రాణాలకు ముప్పు.

-జి. వేణు, హైదరాబాద్

### ప్రాధాన్యత కల్పించాలి

గత దశాబ్ద కాలానికిపైగా భారతదేశంలో మహిళలకు చట్టసభల్లో 33శాతంరిజర్వేషన్‌లను కల్పించాలని చేసిన పోరాటానికి ఫలితం లభించింది. కానీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించినా దానిని అమలు చేయకపోవడం చాలా బాధాకరం. ఈ బిల్లును వెంటనే అమలు చేయాలి.

-కె.నాగమణి, కొండాపూర్, జనగామ

### ఇందిరాగాంధీ చిరస్మరణీయురాలు

ఇటీవల కాలంలో కొంత మంది వ్యక్తులు మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని విమర్శించడం బాధాకరం. 18 సంవత్సరాలు భారతదేశ ప్రధానిగా పనిచేసి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మహా మనిషి. ఇందిరాగాంధీ బ్యాంకుల జాతీయం, సరిహద్దు దేశాలతో యుద్ధం వచ్చినా వెరవకుండా దేశాన్ని రక్షించిన వనిత. స్త్రీ అయి ఉండి ఆమె ఎంతో పాలనా దక్షతతో పాలించిన స్త్రీమూర్తి. ఎంతోమంది మగవారు ప్రధానులు వచ్చినా ఆమె పరిపాలన ముందు దిగదుడుపే. ఎమర్జెన్సీ, స్వర్ణదేవాలయంపై సైనిక చర్య లాంటి కొన్ని పొరపాట్లు చేసినా ఇవాలా మనదేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి సాధించిందంటే ఇందిరాగాంధీ చలవే.

-సరికొండ రవిప్రకాశ్ రాజు, సూర్యాపేట జిల్లా

### పెరుగుతున్న యాచక వృత్తి

రోజురోజుకు యాచక వృత్తిలోకి యధేచ్ఛగా ప్రవేశిస్తున్నారు. అన్ని అంగాలు సక్రమంగా ఉన్నప్పటికీ చాలా మంది బిచ్చం ఎత్తుతున్నారు. ఇలా బిచ్చగాళ్ల మాదిరి చాలా మంది అవతారం ఎత్తుతున్నారు. ఈ వృత్తిలోకి వస్తున్న వారిని అధికారులు ప్రత్యేక నిఘాలో ఉంచాలి. అన్ని అంగాలు సక్రమంగా ఉన్న వారు ఈ వృత్తిలో ఉండకుండా వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలి. ఈ వృత్తిని కొద్దిమంది మానేసి స్వయంకృషితో బతికితే చాలా బాగుగా ఉంటుంది. ఏకారణం లేకుండా ఎవరు కూడా యాచక వృత్తిలోకి రాకుండా సంబంధిత అధికారులు చూడాలి.

-అరుణసాగర్, జోగులాంబ గద్వాల

### విద్యావ్యవస్థలో మార్పులు అవసరం

విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పుకు నాందిపలికే దిశగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరికీ ఉదయం అల్పాహారం అందించే పథకాన్ని గత ప్రభుత్వం ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్రంలో 28,807 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా ఇందులో 22,05,081మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. గ్రామాల్లో ఉంటున్న తల్లిదండ్రులు వ్యవసాయ పనుల నిమిత్తం పొద్దునే పనులకు వెళ్తుంటారు. కావునా వీరికి తమ పిల్లలకు ఉదయాన్నే వంటచేసి పెట్టే తీరిక ఉండదు. కావున పాఠశాలల్లో పొద్దున్నే అల్పాహారం పెట్టడం వల్ల మధ్యాహ్నం భోజనం పెట్టడం వల్ల విద్యార్థులు ఆకలి బాధ లేకుండా ఉంటారు. కనుక ఈ పథకాన్ని ఇలాగే కొనసాగించాలి.

-సి.చంద్రశేఖర్‌రావు, నల్గొండజిల్లా

## ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఉగ్రవాద నిర్మూలనే అన్నిదేశాల లక్ష్యం!

*ఇండియా జి-20 అధ్యక్షుడిగా ప్రధాని మోడీ నాయకత్వం ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ జి20 దేశాలు ఏకగ్రీవంగా ప్రతిపాదనలు చేశాయి. అలా జి-7, జి-10 దేశాలు కూడా ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ ప్రతిపాదనలు చేశాయి. ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ ప్రతిపాదనలు చేసిన ఏ దేశం చిత్తశుద్ధితో పనిచేయడం లేదు. భారత్ అంతర్గతంగా సమసిపోయిన 'ఖలిస్థాన్' ప్రత్యేక రాజ్యం ఏర్పాటుకు ఉగ్ర వాదం విదేశీ గడ్డపై చెలరేగుతుంది. ముఖ్యంగా కెనడా ఇంగ్లాండ్ దేశాలలో పంజాబ్ రాష్ట్రాన్ని ప్రత్యేకంగా ఖలిస్థాన్ దేశంగా ప్రకటించమని డిమాండ్ చేస్తుంది. ఈ ఖలిస్థాన్ ఉగ్రవాదానికి కెనడా ప్రభుత్వం పెంచిపోషిస్తుంది. ఏదిఏమైనా ఉగ్రవాదం మానవాళి ప్రపంచంలో ఏమూలనైనా ప్రమాదమే. కనుక దానిని భారత్‌తోపాటు అన్ని దేశాలు వ్యతిరేకి స్తున్నాయి. అది ఐఎస్ఐఎస్ ఉగ్రవాదం అయినా, హౌతీ ఉగ్రవాదమైనా వ్యతిరేకించవలసిందే. పాలస్తీనా హమాస్ ఉగ్రవాదులను పూర్తిగా మట్టుపెట్టాలని ఇజ్రాయెల్ ప్రయత్నం చేస్తూనే 90 రోజులుగా యుద్ధం చేస్తుంది.*

**డాక్టర్ కె. ఆసయ్య ఐఐఎస్**

గతంలో ప్రపంచంలో 'ఉగ్రవాదం' ఒక లక్ష్యం కోసం ఏర్పడి ఆ లక్ష్యం నెరవేరగానే ఆ ఉగ్రవాదం, ఆ సంస్థలు అంతరించిపోయేవి. కాని నేడు ఆ ఉగ్రవాద సంస్థలు దేశాల సార్వభౌమాధికారాన్ని దక్కించుకొని పనిచేస్తున్నాయి. వీటిని నేడు నియంత్రించడం ఎలా? మానవాళి మారణహోమాన్ని తగ్గించేది ఎలా? అనేది పెద్ద ప్రశ్నగా మారిందంటే నమ్మశక్యంకాదు. మొదటి, రెండవ ప్రపంచాల యుద్ధానంతరం ప్రచ్ఛన్న యుద్ధాల వలన ఆయా దేశాల మధ్య తగాదాలు తీరేవి. కాని నేడు చిన్న, పెద్ద దేశాలు ప్రత్యక్ష యుద్ధాలకు తలపడి మానవత్వం లేకుండా దేశాలను, ప్రజలను నరకం లాంటి యుద్ధానికి నెట్టివేసి సంతోషిస్తున్నాయి. ఉగ్రవాదం, ఉగ్రవాదులు నిరుద్యోగం, నిస్పృహలతో కొట్టుమాట్లాడుతూ తమ జీవితాలను, కుటుంబాలను కొనసాగించడానికి ఉగ్రవాదాన్ని ఒక ఉద్యోగంగా ఎంచుకొని ఉగ్రవాదానికి తలపడుతున్నారు. అందుకు ఆయా రాజ్యాలు ఈ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నాయి. ప్రోత్సహిస్తున్నాయి. తద్వారా ఆయా వ్యక్తుల మధ్య, దేశాల మధ్య ఉన్న పొరపచ్చలు, విభేధాలు, సమస్యలు, భూమి, సరిహద్దులు, జలపంపిణీ లాంటి అంశాలు చక్కదిద్దుకుంటున్నాయి. ఈ ఉగ్రవాదాన్ని 1960నుండి ఉన్నా 1990లోను, 2000లోను ఉగ్రవాదం పెచ్చరిల్లిపోయింది. ప్రచ్ఛన్న యుద్ధం స్థానంలో ఉగ్రవాదం చోటు చేసుకొంది. ఉగ్రవాదాన్ని అణచివేయడానికి అంతర్జాతీయ వ్యవస్థలు, ప్రాంతీయ వ్యవస్థలు, స్థానికంగా దేశాలు ఎన్నో ప్రయత్నాలు చేసినా తగ్గకపోగా మరింత పెరిగిపోయింది. 1949లోనే ఇజ్రాయెల్ అరబ్బు దేశాల మధ్య జరిగిన యుద్ధాలలో మొస్సాద్ ఇజ్రాయెల్ సీక్రెట్ సంస్థ చేసిన చర్యలకు ఇజ్రాయెల్‌ను యుఎన్ఒ ఉగ్రవాద దేశంగా మొదట గుర్తించింది. 1949 నుండి మధ్య ఆసియా దేశాలలో ఉగ్రవాదం పుట్టి పురుడుపోసుకొని ఆయా దేశాల రక్షణకు సహకరిస్తుంది. 30-40 సంవత్సరాల కాలంలో ఉగ్రవాదంతో ముడిపడిన సంస్థలను ఆయా దేశాలు పెంచిపోషిస్తున్నాయి. అందులో పాకిస్థాన్ ఉగ్రవాదసంస్థలను పెట్టి పోషిస్తుందని అగ్రరాజ్యాలు గుర్తించాయి. అంతేగాక పాకిస్థాన్ దేశాన్ని ఉగ్రవాదానికి డెన్‌లా పనిచేస్తుందని ప్రకటించాయి. ఆ ఉగ్రవాద సంస్థలు తాలిబన్, జయిషే మహ్మద్, తారిక్ ఇ తారిక్, హిజిబుల్లా, ఐఎస్ఐఎస్, హమాస్, తారిక్ -ఇ-అన్వర్, హౌతీలని చెప్పుకోవచ్చు. ఈ సంస్థలలో పని చేయడానికి నిరుద్యోగులను ఆకర్షిస్తాయి. ఈ సంస్థలలో పనిచేయడానికి ధనం, డబ్బు ఆశచూపి యువకులను చేర్చుకొంటాయి. వారికి ఇచ్చే శిక్షణ ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడేందుకు ప్రోత్సహించుతాయి. చేరిన యువతకు డబ్బు రూపేణ చెల్లింపులు అధిక మొత్తంలో ఇస్తాయి. ఇటీవల ఐఎస్ఐఎస్ ఉగ్రవాద సంస్థ అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి ఆయా దేశాలలో ఉండే తమ వ్యతిరేకుల మీద ప్రయోగిస్తాయి. ఉగ్రవాదులలో పేరెన్నికగన్న వారు ఎంతో మంది ఉన్నారు. వారి ఆచూకి తెలుసుకొని వారిని లేకుండా చేస్తా



యి. సైన్యాలు కూడా రహస్యంగా ఆయా దేశాల ఉగ్రవాద సంస్థలకు ఉపయోగపడుతున్నాయి. అమెరికా సిఐఎ సంస్థ పెంచి పోషించిన అఫ్ఘానిస్థాన్‌లోని ఒసామా బిన్‌లాడెన్, తాలిబన్‌కు చెందిన వాడు అమెరికా తనను వాడుకొని వదిలివేసిందని అక్కసుతోనే అమెరికాలో రెండు ప్రపంచ వ్యాపార సంస్థల మీద హమాస్ బాంబు పేరుతో రెండు విమానాలను కూల్చివేశాడు. అంతేకాకుండా ఇజ్రాయెల్ దేశం తన అత్యాధునిక ఆయుధాలను ఉపయోగించి పాలస్తీనా దేశాన్ని ఆక్రమించి నియంత్రించుతుందనే దానికి విరుద్ధంగా పాలస్తీనాలోని 'హమాస్' ఉగ్రవాద సంస్థ ఇజ్రాయేల్‌ను మధ్య ఆసియా నుండి పూర్తిగా తొలగించాలనే లక్ష్యంతో పనిచేస్తుంది. ఈహమాస్‌కు ఆర్థిక, రక్షణ, రాజకీయ మద్దతును ఇజ్రాయెల్‌ను వ్యతిరేకించే దేశాలు అందిస్తున్నాయి. పాలస్తీనా, లెబనాన్, సిరియా, ఈజిప్టు, ఖతార్, ఇరాన్, ఇరాక్‌లు వీరికి మద్దతును తెలిపే వాటిలో రష్యా కూడా ఆయుధాల రూపేణ సహాయం చేస్తుంది. ఇజ్రాయెల్ రహస్య వ్యవస్థకు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, జర్మనీ తదితర దేశాలు సైనిక, ఆయుధ యుద్ధ సామాగ్రిని అందించి సహాయపడుతున్నాయి. అమెరికా సైన్యం అఫ్ఘానిస్థాన్‌నుండి వైదొలగగానే అఫ్ఘానిస్థాన్‌ను తాలిబన్ ఉగ్రవాదులు ఆక్రమించుకొని ఉగ్రవాద ప్రభుత్వాన్ని నడుపుతున్నాయి. అంతకుముందున్న ప్రజాస్వామ్య పోకడలు, మహిళా స్వేచ్ఛ, చదువు ఉద్యోగం వంటివి చేయకుండా కట్టడి చేస్తూ పాకిస్థాన్, చైనా ప్రభుత్వాల మద్దతుతో పాలన వ్యవహారాలను నడుపుతుంది. 2001 నుండి అఫ్ఘానిస్థాన్‌లో తాలిబన్‌ల ఉగ్రవాదులు పరిపాలన చేస్తున్నారు. అంతేకాక హమాస్ ఉగ్రవాదులు పాలస్తీనీయులుగా గాజా, వెస్ట్‌బాంక్‌లో ప్రభుత్వాలను నడుపుతున్నాయి. హమాస్ సంస్థకు పెట్రో డాలర్ లభ్యం కావడంతో భూగర్భంలో బంకర్‌లను నిర్మించి, అండర్‌గ్రౌండ్ రహస్యస్థావరాలను కోట్లాది డాలర్లు హెచ్చించి ఆయుధాలు, రాడార్లు డ్రోన్లు నిర్మించుకొని శత్రుదేశమైన ఇజ్రాయెల్ మీద దాడులుచేస్తుంది. అంతేకాకుండా ఖతార్‌లోని హౌతీ ఉగ్రవాదసంస్థ ఇజ్రాయెలీ ఐ.డి.యస్ స్థావరాల మీద, ఎయిర్‌పోర్టు మీద బాంబుల వర్షం కురిపించి ఎంతో నష్టాన్ని ఇజ్రాయెల్‌కు కలుగ చేసింది. ఇరాన్ తన ఆయుధ సంపత్తి డ్రోన్లు రాకెట్‌ల ద్వారా ఇజ్రాయెల్ మీద దాడులు చేసింది. అయినా ఇజ్రాయెల్ తన ఆత్మవిశ్వాసాన్ని వీడకుండా అన్ని దేశాలు కార్యకలాపాలను కొనసాగిస్తుంది. ఇరాన్ రష్యా నుండి ఆయుధాలను తెచ్చుకొని యుద్ధాలకు వాడుతుంది. ఉగ్రవాదాన్ని అన్ని దేశాలు వ్యతిరేకిస్తున్నాయి. కాని పూర్తిగా ఏదేశం ఉగ్రవాద నిర్మూలను కోరుకోవడం లేదు. ఇటీవల ఇండియా జి-20 అధ్యక్షుడిగా ప్రధాని మోడీ నాయకత్వం ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ జి20 దేశాలు ఏకగ్రీవంగా ప్రతిపాదనలు చేశాయి. అలా జి-7, జి-10 దేశాలు కూడా ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ ప్రతిపాదనలు చేశాయి. ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ ప్రతిపాదనలు చేసిన ఏ దేశం చిత్తశుద్ధితో పనిచేయడం లేదు. భారత్ అంతర్గతంగా సమసిపోయిన 'ఖలిస్థాన్' ప్రత్యేక రాజ్యం ఏర్పాటుకు ఉగ్రవాదం విదేశీ గడ్డపై చెలరేగుతుంది. ముఖ్యంగా కెనడా ఇంగ్లాండ్ దేశాలలో పంజాబ్ రాష్ట్రాన్ని ప్రత్యేకంగా ఖలిస్థాన్ దేశంగా ప్రకటించమని డిమాండ్ చేస్తుంది. ఈ ఖలిస్థాన్ ఉగ్రవాదానికి కెనడా ప్రభుత్వం పెంచిపోషిస్తుంది. ఏదిఏమైనా ఉగ్రవాదం మానవాళి ప్రపంచంలో ఏమూలనైనా ప్రమాదమే. కనుక దానిని భారత్‌తోపాటు అన్ని దేశాలు వ్యతిరేకిస్తున్నాయి. అది ఐఎస్ఐఎస్ ఉగ్రవాదం అయినా, హౌతీ ఉగ్రవాదమైనా వ్యతిరేకించవలసిందే. పాలస్తీనా హమాస్ ఉగ్రవాదులను పూర్తిగా మట్టుపెట్టాలని ఇజ్రాయెల్ ప్రయత్నం చేస్తూనే 90 రోజులుగా యుద్ధం చేస్తుంది. ●

# యుద్ధం కోసం ఉబలాటపడుతున్న ఉ.కొరియా

**కనుమ ఎల్లారెడ్డి**

ఉత్తర కొరియా అధ్యక్షునికి మతి భ్రమించినట్లు ఉంది. లేకపోతే యుద్ధానికి సిద్ధంగా ఉండండి అని తమ దేశ రక్షణ వ్యవస్థను శాసిస్తాడా! నిజంగా ఇది చాలా బాధాకరం. యుద్ధాలు ఎటువంటి విపత్కర పరిస్థితులు తెస్తాయో, ఆర్థిక వ్యవస్థ ఏ విధంగా దెబ్బతింటుందో తెలిసినట్లు లేదు. ముఖ్యంగా దేశపౌరులు ఏమనుకుంటారో అనే ఇంగిత జ్ఞానం కూడా లేకుండా పోయింది. ఇప్పటికే రష్యా, ఉక్రెయిన్, తెచ్చిన, తెస్తున్న పరిణామాలు, నష్టాలు ఏస్థాయికి చేరుకున్నాయో, మళ్లీ వాటిని గాడిలో పెట్టాలంటే తలకుమించిన భారం అవుతుంది. అసలు దేశ ప్రజలు ఎన్ని ఇక్కట్లకు గురి అవుతారో, ప్రజల సంక్షేమమే పట్టని ప్రభుత్వంపై ఎన్ని విమర్శలు వస్తాయో తెలియనట్లు లేదు. ఒకపక్క గాజాపై ఇజ్రాయెల్ చేస్తున్న భీకర దాడులు, మరోపక్క, పసిపిల్లలు, గర్భిణీ స్త్రీల ఆర్తనాదాలు, వృద్ధుల పాట్లు ఇవన్నీ యుద్ధం తెచ్చే నష్టాలే. ప్రపంచశాంతితో పయనించాలి. చేతనైతే ముందు రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఆపే ప్రయత్నం చేయాలి. తదుపరి గాజాలో కాల్పుల విరమణ జరపాలి. ఆ దిశలో తన ప్రయత్నాలు జరిపితేచాలు. తర్వాత ఏ దేశంపై ముందు కాలుదువ్వుతున్నాడో ఆ ప్రయత్నం చేస్తే పర్యవసానాలు ఎలా ఉంటాయో తెలుస్తుంది. యుద్ధం అంటే మాటలు కాదు. అయినా ఉత్తర కొరియాకు అంత అవసరం ఏమొచ్చింది. ఏమి చూసుకుని యుద్ధానికి సన్నద్ధులు కండి అని పిలుపు ఇస్తుంది. తను బలంగా ఉంది. రష్యాతో స్నేహ సహకారం అదే స్థాయిలో చైనాతో కూడా సహకారం ఉండనే ఉంది. ఎటొచ్చి అమెరికాతో పోరు సల్పాలనే ఆశ ఉంది. అందుకనేమో ఇటీవల కొన్ని క్షిపణులు, బాలిస్టిక్ క్షిపణి పరీక్షించడం చేసింది. అవి విజయవంతం అయ్యాయి అని చంకలు గుద్దుకుంటుంది. అది చూసే యుద్ధానికి సై అని సంకేతాలు ఇస్తోంది. ముందు దక్షిణ కొరియాను భయపెడితే తద్వారా ఏయే దేశాలు దాని పక్షం నిలుస్తాయో తెలుస్తుంది అనే ఆలోచనలో



ఉంది. అమెరికా, దక్షిణ కొరియా పక్షం ఉంటుందని ఉత్తర కొరియాకు తెలుసు. ఆ నిమిత్తమే కిమ్ ఇటువంటి ప్రకటన చేసి ఉండొచ్చు. ఇక్కడ కిమ్ ఒకటి గుర్తుపెట్టుకోవాలి. అబేధ్యమైన అగ్రదేశం గురించి సరైన అవగాహన కిమ్‌కు తెలుసో లేక రెండు అగ్రదేశాలు (చైనా, రష్యా) తనకు మద్దతు ఇస్తాయో అనే ఆలోచనలో ఉన్నారు. ఇది కిమ్‌కు తగదు. అమెరికాతో పెట్టుకుని ఏమి సాధించలేదు. కేవలం బాలిస్టిక్ క్షిపణి విజయం అయింది అనే అపోహలో ఉన్నాడు. అమెరికా దగ్గర వాటిని మించి, వాటిని నిర్వీర్యం చేసే అస్త్రాలు ఉన్నాయి. అనవసర ప్రకటనలు చేసి అంతర్జాతీయ అశాంతికి కారకుడు కాకూడదు. ముందు ఐక్యరాజ్యసమితి ఇటువంటి ప్రకటనలు చేయకుండా నిరోధించాలి. యుద్ధానికి సంబంధించి ఏ దుకుడు ప్రకటన రాకుండా నిరోధించాలి. రష్యా, ఉక్రెయిన్, యుద్ధం తాజాగా గాజాపై ఇజ్రాయెల్ దాడులు చూసి ఐక్యరాజ్యసమితి ఎందుకు నిరోధించలేదో కిమ్ గ్రహించినట్లు ఉన్నాడు. సమితి మెతకతనం గ్రహించే దూకుడు ప్రకటనలు, యుద్ధం అన్నీ సమస్యలకు మూలం. రెచ్చగొట్టిన నిబ్బరం ఉండాలి. అది తెలిసే భారత ప్రధాని 'ఇది యుద్ధాల కాలం కాదు' అని చెప్పారు. దేశాలు నిర్మాణాత్మక అభివృద్ధి కోరుకోవాలి. సహనం ఉండాలి. సహకారం ఉండాలి. ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలి. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఆగాలని శాయశక్తుల కృషి చేశారు చేస్తున్నారు. గాజాలో కూడా కాల్పుల విరమణ జరుగుతుంది. ఈ నూతన సంవత్సరంలో అన్ని సర్దుకుంటాయి అనే నమ్మకంతో మోడీ ఉన్నారు. అదే ధోరణి కిమ్ అవలంబించి శాంతి మంత్రం పాటించాలి. కిమ్, మోడీ ఇరువురు కలసి శాంతికి బాటలు వేస్తూ అంతర్జాతీయ వేదికపై 'శాంతి మా లక్ష్యం' అని ప్రకటన చేస్తే విశ్వమంతా సంతోషిస్తుంది. దానికి ఎలాగు అమెరికా సంఘీభావం ప్రకటిస్తుంది. కనుక అంతర్జాతీయ శాంతికొత్తపుంతలు తొక్కుతుంది. చర్చల ద్వారానే అన్ని సమస్యలు పరిష్కరించబడతాయి. విశ్వం శాంతిగా ఉంటుంది. ఆ రోజు కోసం ఎదురుచూద్దాం. ●

# ఏ ఎన్నికల్లోను గెలుపే శాశ్వతం కాదు!

**నాదెండ్ల శ్రీనివాస్**

నరేంద్రమోడీ 2014లో ప్రధాని అయినప్పటి నుంచి ప్రధానంగా 2019లో రెండోసారి గెలిచినప్పటి నుంచి భారత ప్రజాస్వామ్య వ్యవస్థపై ఒత్తిడి ఎక్కువైంది. మోడీ ప్రభుత్వం ఎన్నికల పర్యవేక్షణ వ్యవస్థను బలహీనపరిచింది. తనకు అనుకూలంగా తీర్పులు ఇచ్చే విధంగా న్యాయమూర్తులను సుముఖం చేసుకున్నది. చట్టాన్ని అమలు చేసే సంస్థలను ప్రత్యర్థులపైన ప్రయోగించడం నేర్చుకొని నాయకుడు రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష విధించి, పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయించింది. ప్రభుత్వాన్ని విమర్శించే పోస్టింగులను సోషల్ మీడియా నుంచి తొలగించేందుకు నిఘా సంఘాన్ని నియమించింది. వీటన్నింటినీ అధికారంలో ఉండడం వల్ల మోడీ శక్తి పెరిగింది. ఎన్నికలలో విజయాలను ప్రత్యర్థుల నోళ్లు మూయించేందుకు వినియోగించుకోవడంలో భారతీయ జనతాపార్టీ ప్రావీణ్యం సంపాదించి, 2024లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో కూడా గెలుపు ప్రతిపక్షాలకు అసాధ్యమయ్యే విధంగా పావులు కదుపుతోంది. అయితే భారత ప్రజాస్వామ్యానికి ప్రాణభిక్ష పెట్టే ఓటు ఏమీ చేస్తుందోనని ప్రజలు నేడు ఎదురు చూస్తున్నారు. హంగరీలో ప్రజాస్వామ్యవ్యవస్థ కుంగిపోయినప్పుడు అంతర్జాతీయంగా చేసిన హడావుడి కంటే జనాభా ప్రకారం ప్రపంచంలో అతిపెద్ద దేశంగా ఉన్న ఇండియాలో ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లినప్పుడు హాహాకారాలు వినిపించాలి. కానీ ఇండియా భౌగోళికంగా ఉన్న పరిస్థితుల కారణంగా ఆ దేశంపైన ప్రపంచ ప్రజాస్వామికదేశాలు విమర్శలు అంతగా చేయడంలేదు. ఇండియాలో ప్రజాస్వామ్య వ్యవస్థకు జరుగుతున్న అపకారాన్ని గురించి మాట్లాడటం మోడీకి ఇబ్బందికరంగా పరిణమిస్తుంది. కాబట్టి మాట్లాడకుండా ఉండటమే మేలని అమెరికన్ ఎంటర్‌ప్రైజ్ ఇనిస్టిట్యూట్ సీనియర్ ఫెలోగా పనిచేస్తున్న సదానంద ధూమే వ్యాఖ్యానించారు. గుజరాత్‌లో 2002లో ముస్లింలపైన జరిగిన దాడులను ప్రోత్సహించారన్న అభిప్రాయంతో నరేంద్రమోడీ అమెరికాలో అడుగు పెట్టడాన్ని 2005లో నిషేధించారు. కానీ ఇప్పుడాయన అమెరికాలో అత్యంత విలువైన అతిథి. భారత ప్రజాస్వామ్యంలో ప్రస్తుతం నెలకొన్న సంక్షోభాన్ని అర్థం చేసుకోవాలంటే బిజెపి, ఆర్ఎస్ఎస్ గురించి తెలుసుకోవాలి. ఒకప్పుడు గాంధీ నాయకత్వంలో దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన కాంగ్రెస్‌పార్టీకి వ్యతిరేకంగా కుదురుకున్న రాజకీయ పార్టీ బిజెపి. దాని వెన్నుదన్నుగా సిద్ధాంత బలం కలిగిన ఆర్ఎస్ఎస్ ఉంది. కాంగ్రెస్ ఉదారవాద లౌకిక వ్యవస్థను కోరుకుంటే ఆర్ఎస్ఎస్ హిందూ మతవాదాన్ని అనుసరించే భారతదేశాన్ని ఆపేక్షిస్తున్నది. మోడీ ఇండియాలో ఏమి చేశారో అర్థం చేసుకోవాలంటే రెండు అజెండాలను కలిపి అమలు జరిపితే ఏమి అవుతుందో ఊహిస్తే చాలు. వాటిలో మొదటి అజెండా ప్రధానమంత్రిగా హిందుత్వ సిద్ధాంతాన్ని ప్రచారం చేసి హిందువుల సమాజాన్ని ఓటర్లనూ విభజించడం. రెండవది న్యాయవ్యవస్థ, పర్యవేక్షకసంస్థలు, స్వేచ్ఛాయుతమైన మీడియా, ప్రతిపక్షాలను బలహీనపరిచే విధంగా తన చేతుల్లో సర్వశక్తులనూ కేంద్రీకృతం చేసుకోవడం. ఈ రెండింటిలో ఒక అజెండా మరో అజెండాకు శక్తి ప్రసాదిస్తుంది. హిందువులలో ఎంతమంది తన హిందుత్వ వాదాన్ని ఆమోదిస్తారో మోడీప్రాబల్యం అంతగా పెరుగుతుంది. ఈ అజెండాల అమలు ఫలితంగా ప్రభుత్వాలు మధ్యస్థంగా వ్యవహరించాలనే నియమం నీరుగారిపోతుంది. అధికారపార్టీకి అనుకూలమైన వ్యవస్థలో ఎన్నికలు జరుగుతూ ఉంటాయి. దీనితో అధికార పార్టీ గెలుస్తూ ప్రతిపక్షం నిర్వీర్యం అవుతూ వస్తుంది. మోడీ ఎదుగుదలకు ముందు బిజెపి ఎన్నికల విజయాలు పరిమితమైనవి. సమాజంలో సంపన్నులుగా, కాషాయ పార్టీ ఆర్థిక విధానాలనూ, సామాజిక ధోరణులనూ సమర్థించేవారు మాత్రమే బిజెపికి ఓటుచేసేవారు. విద్యాసంస్థలోనూ, ప్రభుత్వ ఉద్యోగాలలోనూ రిజర్వేషన్లు అమలు చేసి చారిత్రకంగా పీడనకు గురైన వర్గాలసంక్షేమం కోసం కొనసాగుతున్న ప్రయత్నాలను సహించని అగ్రవర్ణాల వారిలో కొందరు బిజెపి సమర్థకులలో ఉన్నారు. కులవ్యవస్థను రూపుమాపడానికి జరిగే ప్రయత్నాలనూ, రిజర్వేషన్లనూ బిజెపి వ్యతిరేకిస్తుంది. మోడీహయాంలో బిజెపి పేద, నిమ్న వర్గాల హిందువులలో కొంతవరకూ వేళ్లూనింది. కానీ దాని అసలు పునాది అయిన అగ్రవర్ణాలను వదులుకోలేదు. 2019 నాటికి పేద హిందువులు కూడా సంపన్న హిందువులతో పాటు బిజెపికి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారు. మోడీఅధికారంలోకి వచ్చిన అనంతరం హిందుత్వ భావజాలాన్ని వ్యాప్తి చేయడంలో సాధించిన విజయం కీలకమైనది. ఇంతవరకూ బిజెపి సాధించిన విజయాలు భావజాలానికి సంబంధించినవే. పౌరసత్వ సవరణచట్టం, కాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తిని తొలగించే చట్టం, పాఠ్యాంశాలలో భారత చరిత్రలో ముస్లింల పాత్రను తగ్గించడంలేదా ఎత్తివేయడంలాంటివి అన్నీ బిజెపి సైద్ధాంతిక పోకడలకు నిదర్శనాలు. జమ్మూకాశ్మీర్ ఒక్కటే ముస్లింలు మెజార్టీ ఉన్న రాష్ట్రం. పాకిస్థాన్‌తో వివాదం ఉన్న రాష్ట్రం కూడా అదే. 2019లో మోడీ రద్దు చేసేవరకూ జమ్మూకాశ్మీర్‌కి ప్రత్యేకప్రతిపత్తి ఉండేది. వాస్తవానికి హిందువులలో విభేదాల పరిష్కారం చేయడంకంటే కూడా ప్రధానమైనది ముస్లింలతో హిందువులకు ఉన్న విభేదాలనే విషయాన్ని ప్రచారం చేయడంలో బిజెపి రాజ్యశక్తిని వినియోగించింది. భారత ప్రజాస్వామ్యం సంక్షోభంలో పడటం ఇది మొదటిసారి కాదు. అంతర్యుద్ధం పోకడలు స్పష్టంగా కనిపిస్తున్న దశలో మోడీలాగానే ప్రజలలో ప్రాబల్యం కలిగిన కాంగ్రెస్ ప్రధాని ఇందిరాగాంధీ అత్యయిక పరిస్థితి ఎమర్జెన్సీని 1975జూన్‌లో ప్రకటించారు. ఆర్ఎస్ఎస్ నాయకులతోసహా ఇందిరాగాంధీ రాజకీయ ప్రత్యర్థులను అరెస్టు చేసి జైల్లోకుక్కించారు. మార్చి1977లో అత్యయిక పరిస్థితిని ఆకస్మాత్తుగా ఎత్తివేశారు. ఇందిరాగాంధీ ఎన్నికలు ప్రకటించారు. కాంగ్రెస్ ఓడిపోయింది. ఐచ్ఛికంగానే ఇందిర అధికారం నుంచి తప్పుకున్నారు. తర్వాత జరిగిన ఎన్నికలలో ఘన విజయం సాధించి మళ్లీ అధికారంలోకి వచ్చారు. అప్పటి నుంచి కాంగ్రెస్ ఆధిక్యం గల వ్యవస్థ పోయి ఆరోగ్యకరమైన బహుపార్టీల వ్యవస్థ అమలులోకి వచ్చింది. మోడీ కూడా అంతే. భారత ప్రజాస్వామ్యం ఇంకా చచ్చిపోలేదనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. ఎందుకంటే 2024లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. బిజెపిని ఓడించవచ్చని ఇటీవల పశ్చిమ బెంగాల్‌లో, కర్ణాటకలో ప్రజలు నిరూపించారు. ●

# భారత్‌లో యేటేటా పెరుగుతున్న కేన్సర్ కేసులు



## మూడేళ్లక్రితం 12 లక్షల కొత్తకేసులు, 9.3 లక్షల మరణాలు

### లాన్సెట్ ఆసియా ప్రాంతీయ అధ్యయన నివేదిక వెల్లడి

**న్యూఢిల్లీ,జనవరి 3:** భారత్‌లో కేన్సర్‌కేసులు యేటికేడాది పెరుగుతున్నాయి. అంతర్జాతీయ సర్వేసంస్థల అధ్యయనంలో కేసులు గణనీయంగాపెరిగినట్లు ప్రకటించాయి. లాన్సెట్ ఆగ్నేయాసియా ప్రాంతీయ హెల్త్‌జర్నల్‌లో ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ చైనా, జపాన్‌తో పాటు భారత్‌లోకూడా భారీగా కేసులు వస్తున్నట్లు వెల్లడించింది. 2019లో అయితే 12 లక్షల కొత్తకేసులు నమోదుకాగా 9.3 లక్షల మంది మరణించినట్లు ధృవీకరించింది. ఆసియాలోని మూడు అగ్రరాజ్యాల్లో కొత్తకేసులు,మరణాలు కూడా పెరుగుతుండటం ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు. కొత్తకేసుల్లో ఒక్క చైనా దేశంలోనే 48 లక్షల వరకూ వచ్చాయి. 27 లక్షలమంది చనిపోయినట్లు లాన్సెట్‌ప్రకటించింది. జపాన్‌లో కూడా తొమ్మిది లక్షల కొత్తకేసులు రాగా 4.4 లక్షలమంది చనిపోయారని స్పష్టంచేసింది. అంతర్జాతీయంగా నిపుణులైన పరిశోధకులు ఈ సర్వేను నిర్వహించారు. వీరిలో కురుక్షేత్ర నీట్, ఎయిమ్స్ జోధ్‌పూర్ వైద్యనిపుణులు కూడా ఉన్నారు. మొత్తం 29 రకాల కేన్సర్‌లను పరీక్షిస్తే 49 ఆసియాదేశాల్లో గణనీయంగాపెరుగుతున్నాయి. 1990 నుంచి 2019వరకూ కూడా ఈకేసులుపెరుగుతూ వస్తున్నాయని, వారిఅధ్యయననివేదికలో వెల్లడించాచు. కేన్సర్లలోకూడా ఎక్కువగా టిఎబిఎల్ అంటే శ్వాసనాళం, గొంతు, ఊపిరితిత్తులు వంటి మూడు రకాల కేన్సర్లు ఎక్కువగా ఉన్నాయని, వీటిలో ఊపిరితిత్తులకేన్సర్ మరింతగా సోకుతున్నట్లు వెల్లడించింది. మొత్తం 13 లక్షలకేసులు ఈకేటగిరీలో ఉంటే 12 లక్షలమంది చనిపోయినట్లు తెలిపారు. పురుషుల్లోనే తరచూ వస్తోందని, మహిళల్లో కొంత తక్కువగానే ఉందన్నారు. ఇక మహిళలకు సంబంధించి సర్వైకల్ కేన్సర్ ఎక్కువ సోకుతోంది. అనేక ఆసియా దేశాల్లో వ్యాప్తిస్తున్న వివిధ రకాల కేన్సర్లలో ప్రత్యేకించి సర్వికల్ కేన్సర్ మహిళల్లో ఎక్కువ ఉందన్నారు. టిబిఎల్, రొమ్ముకేన్సర్,పెద్దపేగు, పురీషనాళం కేన్సర్‌లు ఎక్కువస్తున్నాయి. ఒక పొత్తిడుపు, నాన్‌మెలనోమా స్కిన్ కేన్సర్‌కూడా ఇటీవలికాలంలో ఎక్కువ సోకుతున్నది. ఇక ధూమపానం, మద్యపానం ఎక్కువ సేవించేవారిలోనే ఇవి ఎక్కువ వస్తున్నాయి. వీటివల్ల వ్యాపిస్తున్న వాతావరణ కాలుష్యం వంటివి మొత్తం 34 కారణాల్లో కీలకంగా ఉన్నట్లు వైద్యనిపుణులు వెల్లడించారు. ఆసియాలో పెరుగుతున్న వాయుకాలుష్యంకూడా ఒకందుకు కారణమన్నారు. టాప్ పది దేశాల పరంగా ఆసియాలో భారత్,నేపాల్, ఖతార్, బంగ్లాదేశ్, పాకిస్తాన్ దేశాల్లోకూడా ఎక్కువ ఉంది. ప్రపంచ వాయు సూచీ ఆధారంగా చూస్తే కేన్సర్‌కారకాలు ఎక్కువ ఈ దేశాల్లోనే ఉన్నట్లు తెలిపింది. పారిశ్రామిక అనుసంధానిత వాతావరణ కాలుష్యం, పారిశ్రామిక ఆధారిత ఆర్థిక వృద్ధి, పట్టణీకరణ, గ్రామాలనుంచి పట్టణాలకు వలసరావడం వంటి వాటితోపాటు మోటారు వాహనాల వినియోగంకూడాపెరిగిందని అంచనా వేసారు. అలాగే పొగాకు ఉత్పత్తులు ఖైనీ, ఘుట్కా, వక్కలు వంటివి పాన్‌మషాల వంటి వాటి వినియోగం ఆందోళనకరమేనని ప్రత్యేకించి భారత్, బంగ్లాదేశ్, నేపాల్‌లలో ఈ అలవాట్లు ఎక్కువ ఉన్నట్లు ప్రస్తావించింది. ప్రపంచ దేశాల్లోని మొత్తంకేసుల్లో 32.9శాతం భారత్‌లోనే కేన్సర్ మరణాలున్నాయని కొత్తకేసుల్లో 28.1 శాతం పెదవి, స్వరపేటిక కేన్సర్‌లు ఎక్కువ ఉన్నట్లు తేలింది. 50శాతం ఈ తరహా కేన్సర్‌కు పొగలేని పొగాకు సేవనం ఎక్కువయిందనిభారత్‌తోపాటు దక్షిణాసియాలో మరింతగాపెరిగిందని అన్నారు. అల్పాదాయ, మధ్యాదాయ దేశాలపరంగాచూస్తే కేన్సర్‌నుంచి విముక్తి అయ్యేందుకు రోగులకు ఆర్థికభారంకూడా పెరుగుతోందన్నారు. చికిత్స ఆలశ్యంకావడం, కేన్సర్ గుర్తింపులో జాప్యంవంటివి ప్రతికూలంగా ఉన్నాయని లాన్సెట్ నివేదిక తెలిపింది.



# జపాన్‌లో 62కు చేరిన మృతుల సంఖ్య

## పొంచిఉన్న మరో ఉపద్రవం

**టోక్యో, జనవరి 3:** జపాన్‌లో భూకంపం ధాటికి మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటి వరకు 62 మంది మృతులను గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. భవన శిథిలాలను తొలగిస్తున్న కొద్దీ ఈ సంఖ్య మరింత పెరగొచ్చని తెలిపారు. జపాన్‌లో జనవరి 1న రిక్టర్ స్కేల్‌పై 7.6 తీవ్రతతో వచ్చిన భూకంపానికి ఇషికావా ప్రిఫెక్చర్ అతలాకుతలమైన విషయం తెలిసిందే. ముఖ్యంగా నోటో ద్వీపకల్పం తీవ్రంగా ప్రభావితమైంది. వేలాది భవనాలు కుప్పకూలాయి. మరి కొన్ని ఇళ్లు మంటల్లో దగ్ధమయ్యాయి. ఈ ఘటనల్లో 62 మంది మృతి చెందడంతో పాటు మరో 300 మంది తీవ్రంగా గాయపడినట్లు అధికారులు తెలిపారు. వీరిలో 20 మంది పరిస్థితి విషమంగా ఉందన్నారు. దాదాపు 32 వేల మంది నిరాశ్రయులుగా మారారని, వారంతా పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్నట్లు తెలిపారు. తీర ప్రాంతంలోని సుజు పట్టణంలో దాదాపు 90 శాతం ఇళ్లు ధ్వంసమైనట్లు మేయర్ మషురో ఇజుమియా తెలిపారు. ఇప్పటికీ చాలా మంది సాయం కోసం వేచి చూస్తున్నారని స్వయంగా జపాన్ ప్రధానమంత్రి ఫుమియో కిషిదా బుధవారం తెలిపారు. వారందరినీ ఆదుకునేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సహా స్థానిక యంత్రాంగాలన్నీ క్షేత్రస్థాయిలో ముమ్మరంగా సహాయక కార్యక్రమాల్లో నిమ్నగమైనట్లు వెల్లడించారు. ప్రజల ప్రాణాలను కాపాడటమే తమ తొలి ప్రాధాన్యమన్నారు. మరోవైపు జపాన్‌లో బుధవారం భారీ వర్షం పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం హెచ్చరించింది. కొండచరియలు విరిగిపడే అవకాశం ఉందని ప్రజలను అప్రమత్తం చేసింది.

# ఇండియా కూటమి కన్వీనర్‌గా నితీశ్ కుమార్?



**న్యూఢిల్లీ, డిసెంబర్ 3:** కొద్ది నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరుగనున్న తరుణంలో విపక్షపార్టీల కూటమి వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లాలనుకుంటున్నట్లు కనిపిస్తోంది. ఈ క్రమంలో జేడీయూ నేత నితీశ్ కుమార్‌ను కన్వీనర్‌గా నియమించనున్నట్లు తెలుస్తోంది. విపక్షాల ఇండియా కూటమిలో బీహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ కీలకపాత్ర పోషించనున్నట్లు కనిపిస్తోంది. ఆయన కూటమి కన్వీనర్‌గా నియమితులు కానున్నట్లు సమాచారం. కొద్దిరోజుల్లో విపక్షపార్టీలన్నీ వర్చువల్‌గా సమావేశమై ఈ నిర్ణయాన్ని ఆమోదించనున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ నియామకం కాంగ్రెస్ పార్టీ జేడీయూ నేత నితీష్ కుమార్, ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌తో చర్చించిందని తెలుస్తోంది. ఈ ప్రతిపాదిత నియామకంపై కూటమిలో మిగతా పార్టీలలో సంప్రదింపులు జరిగాయి. కీలకపార్టీ అయిన ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కూడా తన మద్దదు ప్రకటించారని ఆ వర్గాలు వెల్లడించాయి. ఈ ఏడాది జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ గద్దె దించే లక్ష్యంతో కాంగ్రెస్ సహా పలు ప్రతిపక్ష పార్టీలు కలిసి 'ఇండియ్కూటమిని ఏర్పాటు చేశాయి. గత నెల కూటమి నాలుగో సమావేశం జరిగింది. ఈ భేటీలో విపక్ష కూటమి ప్రధాన మంత్రి అభ్యర్థిగా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను మమతా బెనర్జీతో పాటు పలువురు సీనియర్ నేతలు ప్రతిపాదించారు. ప్రధాని అభ్యర్థిత్వంపై ఇప్పుడే ప్రకటన చేయొద్దని ఖర్గే వారించినట్లు తెలుస్తోంది. 'తొలుత సమిష్టిగా పోరాడదాం..ఆ తర్వాత ప్రధాని అభ్యర్థిని నిర్ణయిద్దాం' అనిచెప్పినట్లు సమాచారం. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఎదుర్కొనే వ్యూహాలు ఉమ్మడి ప్రచారం, పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు వంటి అంశాలే ప్రధాన అజెండా ఈ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది.



# షార్ నుంచి జిఎస్ఎల్వి ఎఫ్14 రాకెట్ ప్రయోగానికి సిద్ధం

## ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహం కక్ష్యలోకి

**శ్రీహరికోట (తడ), జనవరి 3 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోట నుంచి త్వరలోనే జిఎస్ఎల్వి ఎఫ్14 రాకెట్ ప్రయోగానికి శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు. ఈ రాకెట్ ద్వారా భారతీయ ఉపగ్రహం ఇన్‌శాట్ 3డిఎస్‌ను ప్రయోగిస్తున్నారు. ఈ ఉపగ్రహం అంతరిక్ష కక్ష్యలోకి చేరితే దేశానికి ఎంతో సమాచార సేవలు అందుతాయి. అయితే రాకెట్ ప్రయోగం ఈ నెలలో ఉంటుందా, ఫిబ్రవరిలో జరుగుతుందా అన్నది స్పష్టం కాలేదు. శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్ ప్యాడ్‌పై రాకెట్‌ను మాత్రం సిద్ధం చేసినట్లు సమాచారం. ఇదిలావుంటే ఈ నెల 1న పిఎస్ఎల్వి సి58 రాకెట్ ద్వారా ఎక్స్‌పోశాట్‌తోపాటు మరో తొమ్మిదిపేలోడ్లను శాస్త్రవేత్తలు అంతరిక్షంలోని రెండు కక్ష్యల్లోకి విజయవంతంగా చేర్చారు. మళ్లీ అంతలోనే మరో ప్రయోగానికి సిద్ధం కావడం విశేషం.

# హేమంత్ సోరెన్ సన్నిహితుడి ఇంట్లో ఇడి సోదాలు!



**న్యూఢిల్లీ, జనవరి 3:** రాజస్థాన్, ఝార్ఖండ్‌లోని 12 ప్రాంతాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బుధవారం తెల్లవారుఝాము నుంచి సోదాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. అక్రమ మైనింగ్, మనీ లాండరింగ్‌కు సంబంధించిన కేసుల్లో తనిఖీలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ మీడియా సలహాదారు అభిషేక్ ప్రసాద్ ఇంట్లోనూ సోదాలు కొనసాగుతున్నట్లు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఒక వార్తా సంస్థ వెల్లడించింది. హజారీబాగ్ డిఎస్పీ రాజేంద్ర దూబే నివాసంలోనూ తనిఖీలు జరుగుతున్నట్లు సమాచారం. ఝార్ఖండ్, రాజస్థాన్‌లో సాహిబ్‌గంజ్ జిల్లా కలెక్టర్‌కు చెందిన ఇళ్లలోనూ సోదాలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఇడి నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

మనీలాండరింగ్ కేసుతో సంబంధముందని ఆరోపిస్తూ హేమంత్ సోరెన్‌కు గతంలోఇడి పలుసార్లు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. వీటిని తిరస్కరిస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను ఇటీవల సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీనిపై ఝార్ఖండ్ హైకోర్టుకు వెళ్లాలని సూచించింది. ఈ నేపథ్యంలో తాజాగా ఇడి విచారణకు హాజరయ్యేందుకు సోరెన్‌కు మరో అవకాశమిచ్చింది. ఏడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని, లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నోటీసుల్లో పేర్కొంది. మరోవైపు రాష్ట్రంలో అక్రమ మైనింగ్ వ్యవహారంతో సంబంధం ఉందన్న ఆరోపణలపై సోరెన్‌ను 2022 నవంబరులో ఇడి తొమ్మిది గంటలపాటు విచారించింది.

# పట్టాభిషేకం ఆశించినా వనవాసం తప్పదు!

## సొంత నియోజకవర్గం ప్రజలతో మాజీ సిఎం చౌహాన్



**భోపాల్, జనవరి 3:** తాను ఎప్పటికీ ప్రజల్లోనే ఉంటానని, ప్రజలతోనే కొనసాగుతానని, చచ్చేంత వరకూ కూడా ఇక్కడిప్రజలను వీడి వెళ్లలేనని మధ్యప్రదేశ్ మాజీ సిఎం శివరాజ్‌సింగ్ చౌహాన్ అన్నారు. కొన్నిసార్లు పట్టాభిషేకం జరగాల్సిన తరుణంలో ప్రవాసం కూడా వెళ్లాల్సివస్తుందని, కార్యకర్తల మనోధైర్యమే తన బలమని అన్నారు. రాజతిలకం దిద్దుతారని భావించిన తరుణంలో కొన్నిసార్లు వనవాసం కూడా తప్పదని ఆయన పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ ఎన్నికల్లో భారీ ఎత్తున బిజెపి విజయం సాధించినప్పటికీ పార్టీ మాత్రం మోహన్‌యాదవ్‌ను ముఖ్యమంత్రిగా ఎంపిక చేసింది. బుద్ని నియోజకవర్గంలోని షాగంజ్ పట్టణంలో జరిగిన సభలో ఆయన ఉద్వేగంగా మాట్లాడుతూ తాను ఎప్పటికీ ప్రజలమధ్యనే కొనసాగుతానని, ప్రత్యేకించి తనను ఎంతగానో ఆదరించిన సోదరీమణుల మధ్యనే గడుపుతానని అన్నారు. అంతేకాకుండా గత నరపభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలు కొనసాగేలా చూడటం తన కర్తవ్యమని అన్నారు. లాడ్లీ బెహనా సీనకంతోపాటు ప్రతి కుటుంబంలో ఒకరికి ఉదోనయగం, రైతుల సంక్షేమం వంటివి ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు.

కొత్త ప్రభుత్వం వీటిని ముందుకు తీసుకెళ్లగలదని ఆయన విశ్వాసం వ్యక్తంచేసారు. బుద్ని అసెంబ్లీ స్థానంనుంచేచౌహాన్ 1.04 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కాంగ్రెస్‌ప్రత్యర్థి విక్రమ్ మస్తాల్‌పై ఆయన భారీ మెజార్టీ సాధించారు. భయ్యా మీరెక్కడికీ వెళ్లవద్దు. మామా మాతోనే ఉండాలి అంటూ పెద్దపెట్టున మహిళలు, యువత నినాదాలు చేయడంతో చౌహాన్ ఒక్కసారిగా ఉద్విగ్నభరితం అయ్యారు.

# హమాస్ డిప్యూటీ కమాండర్ హతం!



**జెరూసలెం,జనవరి 3:** సలేహ్ అరౌరీపై దాడితో హమాస్-ఇజ్రాయెల్ యుద్ధంలో కీలక పరిణామాలు చోటు చేసుకొన్నాయి. కాల్పుల విరమణపై చర్చలు నిలిచిపోయాయి. తమ సంస్థ అగ్రనేత సలేహ్ అరౌని ఇజ్రాయెల్ డ్రోన్ మట్టుపెట్టడంపై హమాస్ ఆగ్రహంగా ఉంది. గాజాలో మిగిలిన బందీల విడుదల, కాల్పు విరమణ కోసం జరుగుతున్న చర్చలను నిలిపివేసింది. ఈ విషయాన్ని ఆల్ ఆరేబియా పేర్కొంది. హమాస్ అగ్రనేత ఇస్మాయిల్ హనియా స్పందిస్తూ.. అరౌరీ హత్యను ఉగ్రచర్యలో పోల్చారు. లెబనాన్ సార్వభౌత్వాన్ని ఇజ్రాయెల్ ధిక్కరించినదన్నారు. ఈ దాడికి ముందు.. హమాస్ -ఇజ్రాయెల్ మధ్య డీల్ కుదిరే అవకాశం ఉందన్న వాదనలు వినిపించాయి. ఇప్పటికీ హమాస్ చెరలో 129 మంది ఉన్న విషయం తెలిసిందే. బందీల కుటుంబీకులు మంగళవారం ఇజ్రాయెల్ ప్రధాని నేతన్యాహును కలిసి హమాస్‌తో ఒప్పందం కోసం ఒత్తిడి చేశారు. తాము ఇప్పటికీ చర్చలు కొనసాగిస్తున్నామని.. వీటికి తుది గడువు విధించలేదని ఇజ్రాయెల్ ప్రధాని అన్నారు. సలేహ్ అరౌరీ హమాస్ అల్-కస్సం బ్రిగేడ్ వ్యవస్థాపకుల్లో ఒకడు. లెబనాన్ రాజధాని బీరుట్‌లో ఇజ్రాయెల్ చేపట్టిన ఈ డ్రోన్ దాడి.. 2006 తర్వాత అతి పెద్దది. ఇజ్రాయెల్ బయట కూడా హమాస్ నాయకత్వాన్ని వేటాడుతామని నెతన్యాహు ప్రభుత్వం చేసిన ప్రకటనలో భాగంగా ఈ దాడి జరిగింది. దీనిని లెబనాన్ ప్రధాని నజీబ్ మికాటి ఖండించారు. తమ దేశాన్ని సంక్షోభంలోకి లాగేందుకు జరిగిన దాడికి అభివర్ణించారు. సలేహ్ అరౌరీ 2010 నుంచి హమాస్ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఈ సంస్థ ఉపనేతగా 2017లో ఎన్నికయ్యారు. ఇజ్రాయెల్ సైనికుడు గిలాద్ షలిట్ అప్పగింత ఒప్పంద చర్చల్లో కీలకపాత్ర పోషించాడు. ముఖ్యంగా ఇరాన్ హమాస్ మధ్య సంబంధాల బలోపేతంగా అరౌరీ పాత్రే చాలా కీలకం. అతడి మరణం ఒక రకంగా ఇరాన్‌కూ ఇబ్బందికరమే.

2015లో అరౌరీలో అమెరికా గ్లోబల్ టెర్రరిస్ట్‌గా పేర్కొంది. అతడి సమాచారం అందిస్తే 5 మిలియన్ డాలర్ల బహుమతిని ప్రకటించింది. బీరుట్‌లో అరౌరీపై డ్రోన్ దాడి సమాచారాన్ని ఇజ్రాయెల్ గోప్యంగా ఉంచింది. తన మిత్రదేశమైన అమెరికాతో కూడా ఉంది... సంప్రదించుకోలేదు. గాజాలోని అల్-షిఫా హాస్పిటల్‌ను హమాస్, పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్ సంస్థలు కమాండ్ సెంటర్‌గా వాడుకొన్నాయని అమెరికా ధ్రువీకరించింది. అమెరికా రహస్య ఇంటెలిజెన్స్ సమాచారం దీనిని వెల్లడించింది. హమాస్, సీజేఐ సంస్థలు ఇక్కడ బందీలను దాచినట్లు పేర్కొంది. ఇజ్రాయెల్ దళాలు ఇక్కడకు రావడానికి ముందే వారిని తరలించినట్లు వెల్లడించింది.

# అశోక్ గెహ్లాట్ కుమారుని ఆస్తులపై ఇడి సోదాలు



**జైపూర్,డిసెంబరు 3:** ఫారెక్స్ ఉల్లంఘటన కేసులో కాంగ్రెస్ నేత అశోక్ గెహ్లాట్ కుమారుడు వైభవ్ గహ్లోత్ ఆస్తులపై ఇడి నేడు సోదాలు నిర్వహిస్తోంది. రాజస్థాన్‌కు చెందిన హాస్పిటాలిటీ గ్రూప్ ట్రిటాన్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, వర్ధ ఎంటర్ ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం శివశంకర్ శర్మ, రతన్‌కాంత్ శర్మ కార్ రెంటల్ సర్వీస్‌లో వైభవ్ గెహ్లాట్ వ్యాపార భాగస్వామిగా ఉండటమే ఇందుకు ప్రధాన కారణం. వైభవ్ గెహ్లాట్ మారిషస్‌కు చెందిన 'శివ్నార్ హోల్డింగ్స్' అనే షెల్ కంపెనీ నుంచి అక్రమ నిధులను ముంబయికి చెందిన ట్రిటాన్ హోటల్స్‌కు మళ్లించారని రాజస్థాన్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులకు ఫిర్యాదు చేశారు. 2,500 షేర్లను కొనుగోలు చేసి నిధులను దారి మళ్లించారని ఆరోపించారు. ఈ కేసుకు సంబంధించి గత ఏడాది అక్టోబర్‌లో ఇడి ముందు వైభవ్ హాజరయ్యారు.

# మహిళా రిజర్వేషన్‌కు మోకాలొడ్డిన లెఫ్ట్, కాంగ్రెస్

## కేరళలో ప్రధానిమోడీ



**త్రిశూర్,జనవరి 4:** మహిళా రిజర్వేషన్ బిల్లును కావాలనే వామపక్షాల పార్టీలు, కాంగ్రెస్ పార్టీ జాప్యంచేసాయని ప్రధానిమోడీ ఆరోపించారు. అదే భారతీయ జనతాపార్టీ మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదింపచేసి తమ కర్తవ్యాన్ని నిరూపించుకున్నదని ప్రధాని అన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన నారిశక్తి వందన్ అభియాన్ ఇపుడు చట్టరూపంలోకి వచ్చిందని చెప్పిన మోడీకేరళలో భారీ ఎత్తున జరిగిన మహిళా సదస్సులో పాల్గొన్నారు. ఈ బిల్లు కారణంగానే రిజర్వేషన్లతో మహిళా సాధికారతను మరింత పెంచవచ్చన్న లక్ష్యంతోనే మహిళా రిజర్వేషన్ బిల్లు తెచ్చామన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత వామపక్ష, కాంగ్రెస్ ప్రభుత్వాలు మహిళా శక్తిని తక్కువ అంచనావేసాయని ప్రధాని ఆరోపించారు. కాంగ్రెస్, ఇతర పార్టీలు లోక్‌సభలో మహిళా బిల్లును జాప్యంచేసాయని అయినా కూడా ఇపుడు చట్టరూపంలోకి తీసుకురాగలిగామన్నారు. నిరుపేదలు, మహిళ, యువత, రైతుల సంక్షమ్రం అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉందని, వీరి అభ్యున్నతే దేశ అభివృద్ధి అని మోడీ అన్నారు. కేంద్రం అమలుచేస్తున్న అభివృద్ధి కార్యకలాపాల వల్లనే దేశంలో ఇపుడు మోడీస్ గ్యారంటీ అన్న నినాదం పెరిగిందన్నారు. ట్రిపుల్‌తలాక్‌నుంచి ముస్లిం మహిళలకు స్వేచ్ఛను ప్రసాదించామని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చినతర్వాత ఎల్డీఎఫ్, యుడిఎఫ్ కూటమిలు కేరళలో ప్రభుత్వాలు ఏర్పాటుచేసాయని తెలిపారు. మహిళలకోసం ఏకార్యక్రమాలు చేయలేదన్నారు. ట్రిపుల్ తలాక్ పట్ల గతంలోని పార్టీలు పట్టించుకోలేదని, తనను ఆశీర్వదించేందుకు ఇకనకడికి చాలామంది మహిళలు వచ్చారని అన్నారు. వారణాసినుంచి ఎంపి కావడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. కాశీని శివ నగరంగా పిలుస్తారన్నారు. మహిళా సదస్సులో పాల్గొనడంద్వారా ప్రధానిమోడీ కమ్యూనిస్టుల కంచుకోటలో కాలుపెట్టినట్లయింది. వాయనాడు నుంచి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే. అందువల్లనే కాంగ్రెస్‌పైనా పరోక్ష విమర్శలు గుప్పించారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ మోడీ కేరళ పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది.

# జపాన్ అణుప్లాంట్‌లో పెరిగిన నీటి మట్టం



**టోక్యో, జనవరి 3:** జపాన్‌లో భూకంపానికి గురైన ఇషికావా ప్రిఫెక్చర్‌లో తాజాగా ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. నోటో ప్రాంతంలోని షికా అణువిద్యుత్ ప్లాంట్‌లో నీటిమట్టం పెరిగినట్లు తనిఖీల్లో తేలింది. దీనిని నిర్వహిస్తున్న హోకురికు ఎలక్ట్రిక్ పవర్ కంపెనీ సిబ్బంది సునామీ హెచ్చరికల అనంతరం తనిఖీలు చేశారు. సముద్రపు జలాలను తీసుకొనే చోట నీటి మట్టం దాదాపు మూడు మీటర్లు పెరిగినట్లు గుర్తించారు. సాధారణంగా ఈ ప్లాంట్‌లోని కూలింగ్ వ్యవస్థ కోసం సముద్ర జలాలను వినియోగిస్తారు. ఈ ప్లాంట్‌లోని 1వ రియాక్టర్ వద్ద నిర్మించిన నాలుగు మీటర్ల రక్షణ గోడ కొన్ని సెంటిమీటర్ల మేరకు ఒరిగిపోయినట్లు సిబ్బంది గుర్తించారు. బయటి నుంచి విద్యుత్తును లోపల రియాక్టర్లకు పంపించే ట్రాన్స్‌ఫార్మర్ పైపులు దెబ్బతిన్నాయి. కొన్ని వ్యవస్థలు పనిచేయడంలేదు. దీంతోపాటు భూకంపం కారణంగా ఏర్పడ్డ పగుళ్ల నుంచి చమురు లీకేజీ అవుతున్నట్లు అనుమానాలున్నాయి. బయటకు వచ్చిన చమురును గుర్తించేందుకు వీలుగా పనులు చేపట్టారు. ఈ ప్లాంట్‌లోని 1,2 నెంబర్ల రియాక్టర్లు చాలా కాలంగా ఉపయోగంలో లేవని చెబుతున్నారు. రియాక్టర్‌లోని సంక్లిష్ట పరికరాలకు ఇతర మార్గాల్లో విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మరోవైపు ఇషికావా ప్రిఫెక్చర్‌లోని షికా న్యూక్లియర్ పవర్ ప్లాంట్‌లో స్వల్ప స్థాయి పేలుడు సంభవించి, ఏదో కాలిపోతున్న వాసన వచ్చిందని న్యూక్లియర్ రెగ్యులేషన్ అథారిటీ తెలిపింది. భూకంపం వచ్చి 48 గంటలుదాటినా మధ్యజపాన్‌లో వేల కుటుంబాలకు నీరు, విద్యుత్ అందుబాటులోకి రాలేదు. ఇషికావా, వాజిమా, సుజు నగరాల్లో 40 వేల గృహాలకు బుధవారం ఉదయం వరకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించలేదు. ఇషికావాలో 95 వేల ఇళ్లకు నీటి సరఫరా నిలిచిపోయింది.

## మరోసారి ఇడి విచారణకు

# కేజ్రీవాల్ గైర్హాజరు..

**న్యూఢిల్లీ, జనవరి 3:** మద్యం కుంభకోణం కేసులో విచారణకు హాజరుకావడం లేదని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ బుధవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు సమాచారం ఇచ్చారు. కేజ్రీవాల్‌కు ఇప్పటివరకు మూడుసార్లు ఇడి నోటీసులు ఇచ్చింది. బుధవారం ఆయన విచారణకు హాజరు కావాల్సి ఉంది. కానీ తానురావడంలేదని ఇడికి సిఎం సమాచారం ఇచ్చారు. ఈ మేరకు ఆప్ స్పందించింది. 'దర్యాప్తు సంస్థకు సహకరించడానికి కేజ్రీవాల్ సిద్ధంగాఉన్నారు. ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో ఈనోటీసులుఎందుకుపంపారు? ఎన్నికల్లో ప్రచారం చేయకుండా అడ్డుకునే ప్రయత్నం ఇది. ఆయన్ను అరెస్టుచేసే ఉద్దేశంకనిపిస్తోంది' అని పార్టీ ఆరోపించింది. మద్యంకుంభకోణం కేసులో ఇప్పటికే సిబిఐ కేజ్రీవాల్‌ను విచారించిన విషయం విదితమే.

# అసోంలో ఘోర ప్రమాదం

## 14 మంది దుర్మరణం

**దిస్‌పూర్(అసోం), జనవరి 3:** అసోంలోని దిస్‌పూర్‌ప్రాంతంలో ఘోరరోడ్డు ప్రమాదం జరిగింది. 45 మందితో వెళుతున్న బస్సు ఓ ట్రక్కుని ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో 14 మంది మరణించారు. 27 మందికి తీవ్ర గాయాలయ్యాయి. బుధవారం తెల్లవారు ఝామున ఈప్రమాదంజరిగింది. తీన్‌సుకియాలోని తిలింగ మందిర్‌కు వెళుతుండగా ప్రమాదం జరిగిందని తెలిపారు. తీన్‌కతియాలోని తిలింగ్‌మందిర్‌కు వెళ్లడానికి 45 మంది బుధవారం ఉదయం మూడు గంటలకు బయలుదేరారు. మరికొద్దినిమిషాలు అయితే గమ్యస్థానానికి చేరుకుంటారు. ఈ క్రమంలోనే దేర్గావ్‌వదనదకు రాగానే ఎదురుగా వచ్చిన ట్రక్కును ఢీకొట్టింది. మార్గరీటా బొగ్గు క్షేత్రంనుంచి బొగ్గులోడ్‌తోవస్తున్న ట్రక్కును ఈ వాహనం ఢీకొన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో 14మంది అక్కడికక్కడే మరణించారని పోలీసులు తెలిపారు.

మృతదేహాలను పోస్టుమార్టానికి పంపినట్లు వెల్లడించారు. 27 మంది తీవ్రంగా గాయపడానడరని తెలిపారు. క్షతగాత్రులను జోర్హాట్ మెడికల్‌కాలేజికి తరలించినట్లు పేర్కొన్నారు. కొందరిపరిస్థితి విషమంగా ఉందని మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని తెలిపారు.

# దుర్గమ్మ శరణుఘోషతో పరవశించిన బెజవాడ

## - దీక్ష విరమణలకు భారీగా తరలివచ్చిన భవానీలు

**ఇంద్రకీలాద్రి, జనవరి 3, ప్రభాతవార్త' :** దుర్గమ్మ భక్తులు ఎంతో ప్రీతిపాత్రంగా ధరించే భవానీ మాల విరమణలు మొదటిరోజు బుధవారం నాడు పెద్దఎత్తున భవానీలు తరలివచ్చారు. జై దుర్గ, జైజై దుర్గ అంటూ వారు చేస్తున్న శరణుఘోషతో ఉరకలేస్తున్న కృష్ణమ్మ తీరం బెజవాడ నగరం పరవశించింది. వేలాదిగా భక్తులు తరలివచ్చారు. భవానీ మాల విరమణలకు, దుర్గమ్మను దర్శించుకోటానికి వచ్చే భక్తులకు క్యూలైన్లు, కొబ్బరికాయలు కొట్టేఏర్పాట్లు, ఇరుముడి పాయింట్లు, హోమగుండాలు, ప్రసాదం కౌంటర్లు, అన్నదానం ఏర్పాట్లు తదితర ఏర్పాట్లను ఆలయ చైర్మన్ కెఎస్ రామారావు స్వయంగా పరిశీలించారు. భక్తులకందుతున్న సౌకర్యాలపై ఎప్పటికప్పుడు ఏఇఓలతో, సిబ్బందితో చర్చించి పలు సూచనలు చేశారు. బుధవారం మొదటిరోజు ఉదయం 6 గంటలకు దుర్గమ్మ దర్శనం ప్రారంభమవగా అప్పటికే తరలి వచ్చిన భవానీలు క్యూలైన్ల ద్వారా దుర్గమ్మను దర్శించుకోటానికి పెద్దఎత్తున వేచివున్నారు. ఈ సందర్భంగా ఇఓ మాట్లాడుతూ 7వ తేదీ వరకు ఉదయం 3 గంటల నుండి రాత్రి 11 గంటలవరకు దుర్గమ్మ దర్శించుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతిరోజూ సుమారుగా 50వేల నుండి లక్ష మంది వరకు భవానీ భక్తులు దుర్గమ్మ దర్శనానికి తరలి రావచ్చని, చివరి రెండు రోజులు లక్ష నుండి లక్షన్నర మంది వరకు భవానీలు తరలి రావచ్చని అంచనాతో ఏర్పాట్లు చేశామన్నారు. ఉచిత దర్శనానికి 2 క్యూలైన్లు, రు.100 ల టికెట్ దర్శనానికి, రు.300 ల టికెట్ బంగారు వాకిలి దర్శనానికి ఒక క్యూలైన్ చొప్పున మొత్తం 3 క్యూలైన్లు వినాయకుడి గుడి వద్ద నుండి ఏర్పాటు చేశామన్నారు. ఓం టర్నింగ్ పాయింట్ వద్ద అదనపు ఉచిత దర్శన క్యూలైన్, రు.300 దర్శనానికి ఒక క్యూలైన్ లతో కలిపి మొత్తం 5 క్యూలైన్లు ఏర్పాటు చేశామన్నారు. దర్శన టికెట్లు విఎంసి ఆఫీస్ (ప్రధాన మున్సిపల్ కార్యాలయం), ఆలయ టోల్‌గేట్, ఓం టర్నింగ్‌పాయింట్‌ల వద్ద కరెంట్ బుకింగ్ కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. కొండకింద శివాలయం మెట్ల దిగువన 4 హోమగుండాలు ప్రారంభించామన్నారు. 110 స్టాండ్‌లను ఇరుముడి సమర్పణలకు ఏర్పాటు చేయగా అక్కడ పెద్దఎత్తున భవానీలు ఇరుముడులు సమర్పించారు. ఈ సందర్భంగా ఇఓ 17లక్షల లడ్డూలు అందుబాటులో వుంచామన్నారు. కనకదుర్గానగర్‌లో 11 ప్రసాదం కౌంటర్లుఏర్పాటు చేశామన్నారు. సీతమ్మవారి పాదాల వద్ద 500, పున్నమి ఘాట్‌వద్ద 200, భవానీ ఘాట్ వద్ద 100 వెరసి మొత్తం 800 షవర్లు ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతమున్న 157 మందితోపాటు అదనంగా 150 మంది మొత్తం 300 మంది పారిశుద్ధ్య సిబ్బంది, మరియు 800 మంది విఎంసి వారి సిబ్బంది పారిశుద్ధ్య చర్యలు ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతమున్న 150 మందికి అదనంగా 300 మందిని కలిపి 450 మంది సెక్యూరిటీని ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతమున్న 200సిసి కెమేరాలతో పాటు అదనంగా 55 కేమరాలను ఏర్పాటు చేశామన్నారు. కమాండ్ కంట్రోల్‌రూం వద్ద, జిల్లా కలెక్టర్ కార్యాలయం, పోలీస్ కమీషనర్ కార్యాలయం వద్ద వీక్షించుటకు వీలుగా సిసి కేమెరా కంట్రోల్‌రూం ఏర్పాటు చేశామన్నారు. భక్తులకు పబ్లిక్ అడ్రసింగ్‌సిస్టం ద్వారా సూచనలు చేసేలా చర్యలు తీసుకున్నారు. భవానీలు దర్శనానంతరం గోశాల ఎదురుగా మొక్కులు చెల్లించుకున్నారు.


వేదోక్తంగా అగ్నిగుండం ప్రారంభం

# జాతీయ రహదారిపై కారు, ద్విచక్ర వాహనం ఢీకొని తండ్రి,కొడుకు మృతి

**కంభం, జనవరి 3, ప్రభాతవార్త** ప్రకాశం జిల్లా కంభం మండలం జంగంగుంట్ల సమీపంలో బుధవారం కారు, ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. ఈ ఘటనలో ద్విచక్ర వాహనంపై ఉన్న రవి అతని కుమారుడు(ఆరు)ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందడం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. బుధవారం కంభంలో కారు డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్న రవి అతని ఆరేళ్ల వయసు గల కుమారుడికి ఆరోగ్యం బాగాలేక మార్కాపురంలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు చికిత్స నిమిత్తం వెళ్లి తిరుగు ప్రయాణంలో ద్విచక్ర వాహనం చేస్తుండగా.. కంభం నివాసి అయిన ఆచారి అతని భార్య తన సొంత పనుల మీద మార్కాపురం వెళ్తుండగా ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తూ కారు అతివేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్నాడు. రవి అతని కుమారుడు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. మధ్యాహ్నం సమయం కావడంతో ఎటువంటి వాహనాలు లేకపోవడంతో అతివేగంగా వెళ్తున్నాడని ఈ ప్రమాదానికి ప్రథమ కారణమని కారు నడుపుతున్న వ్యక్తిదేనని, సమీపంలో పొలం పని చేసుకుంటున్న రైతులు వివరించారు. హఠాత్తుగా పెద్ద శబ్దం రావడంతో రైతులు ఏమి జరిగిందో అన్న భయంతో అటుగా రోడ్డు వైపు చూడగా కారు ఢీకొట్టిందని, అమాంతం ద్విచక్ర వాహనంపై ఉన్న బాలుడు సుమారు 20 అడుగుల మేర పైకి లేచి కింద పడటంతో తల నుజ్జునుజ్జు కావడంతో బాలుడు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. బాలుని తండ్రి రవి అతనికి కూడా తలకు తీవ్ర గాయాలు కాగా రెండు కాళ్లు విరిగిపోవడం, చేతులు విరిగిపోవడంతో అతను కూడా అక్కడికక్కడే మృతి చెందాడని రైతులు చెప్పారు. కార్లో ఉన్న భార్య భర్తలకు స్వల్ప గాయాలయ్యాయని ఇద్దరిని కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

విషయం తెలుసుకున్న 108 సిబ్బంది హుటాహుటీన సంఘటన స్థలానికి వచ్చే లోపలే ఇద్దరు మృతిచెందారని పోలీసు వారికి సమాచారం ఇచ్చారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అలాగే కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని కంభం పోలీసు వారు తెలిపారు.

# అంతర్జాతీయ తెలుగు మహా సభల ప్రతినిధులకు రాపిడో యాభై శాతం రాయితీ

## - పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 3, (ప్రభాతవార్త):** ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 5, 6, 7 తేదీల్లో రాజమహేంద్రవరం గైట్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ తెలుగు మహా సభల ప్రతినిధులకో ం రాపిడో సంస్థో ం యాభై శాతం రాయితీని బైక్, టాక్సీ ఆటోలపై ప్రకటించినట్లు పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ తెలిపారు. తెలుగు భాష, సంస్కృతి పరిరక్షణకు రాపిడో సంస్థ తన సేవలు అందిస్తు ందని, జనవరి 4 నుండి 8 వరకు తెలుగు మహా సభల ప్రాంగణంనకు రాజమహేంద్రవరం పట్టణం నుండి సేవలుో ం ఎపి 2024ు కూపన్ కోడ్‌ను ఉపయోగించి సేవలు పొందవచ్చని రాపిడో రైడ్ సంస్థ స్థాపకుడు గుంటుపల్లి పవన్ తెలిపారన్నారు.

# ఫిష్ ఆంధ్ర రెస్టారెంట్ ప్రారంభించిన కేంద్రమంత్రి

**పాలకొల్లు - ప్రభాతవార్త :** యువతీయువకుల ఉపాధికి కేంద్రం సహాయం ఉంటుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర మత్స్య పశుసంవర్ధక శాఖామంత్రి పర్షోత్తం రూపాల అన్నారు. పాలకొల్లులో రూ.20 లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన ఫిష్‌ఆంధ్ర రెస్టారెంట్‌ను ఆయన ప్రారంభించారు. మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకునివెళ్లి ప్రధానమంత్రి నరేంద్రమోదితో ఖచ్చితంగా సాయం అందిస్తామన్నారు. పరిశ్రమల ఏర్పాటు జీవనోపాధి విషయంలో కృషిచేస్తామన్నారు. తమిళనాడు, గోవా, మహారాష్ట్రలో పర్యటించి అవసరమైన ఎంఎస్ఎంవై స్కీమ్‌లపై ప్రచారంతో పాటు రైతులకిచ్చినట్లుగానే మత్స్యకారులకు కూడా కిసాన్ క్రెడిట్ కార్డులు ఇస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు, ఆర్డీవో అచ్యుత అంబరీష్, యడ్ల తాతాజి తదితరులు పాల్గొన్నారు.


కొప్పేడు దళితవాడలో జిమ్‌కి భూమిపూజ చేస్తున్న మంత్రివర్యులు ఆర్‌కె రోజా

# గ్రామీణ ప్రాంతాలలో ఆటలు అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం: పర్యాటక మంత్రి రోజా

**నిండ్ర,జనవరి3 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాలలో ఆటలు అభివృద్ధి చేయడమే వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం లక్ష్యంగా పని చేస్తున్నదని రాష్ట్ర పర్యాటకశాఖా మంత్రివర్యులు ఆర్‌కె రోజా తెలిపారు. బుధవారం మండలంలోని కొప్పేడు దళితవాడలో రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ,విజయవాడ ద్వారా 33.80లక్షల జిమ్ భవనమునకు రాష్ట్ర పర్యాటకశాఖా మంత్రివర్యులు ఆర్‌కె రోజా భూమిపూజ చేసారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొదలుకొని గ్రామీణ ప్రాంతాలలో కూడా క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి యువతను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి తమ పాదయాత్రలో పేద ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దనాన్ని అన్నింటిని పూర్తి చేసిన ముఖ్యమంత్రిగా దేశంలోనే పేరు సంపాదించిన ఏకైక నాయకుడని తెలిపారు. రాష్ట్రంలో ప్రజల కోసం పనిచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని, అదే సైన్యంలో పనిచేస్తున్న నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈకార్యక్రమంలో యంపిపి దీపాజలందర్‌రాజు, యంపిడిఓ అరుణ, తహశీల్దారు భగవతి, డిటి నాగరాజు, మండల వైకాపా కన్వీనర్ వేణురాజు, సచివాలయ వైకాపా కన్వీనర్ బాబురెడ్డి, కో ఆప్షన్ మెంబరు అనిల్, సింగల్‌విండో చేర్మన్ మునిక్రిష్ణారెడ్డి, విద్యాశాఖాధికారి శ్రీధర్ రాజు, ఎపియం చంద్రకళ, యంపిటిసి విజేష్ నాయకులు దామోధరం, సింగారం, చంద్ర బాబురెడ్డి, సుబ్రమణ్యంయాదవ్, శివలింగ ఆచ్చారి, దినకర్, నామదేవరెడ్డి, సుదాకర్, పాల్గొన్నారు.

# సిఎం నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాల్సిందే

## బిసిల కోసమే సీట్ల సర్దుబాటు - వైఎస్సార్సీ నేత వైవి సుబ్బారెడ్డి



**ఒంగోలు, ప్రభాతవార్త :** సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఏ నిర్ణయం తీసుకున్నా పార్టీలో అందరూ కట్టుబడి ఉండాల్సిందేనని టీడీపీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఒంగోలు పట్టణంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎవరు ఎక్కడా ఏ పార్టీలో చేరినా తమకు వచ్చిన నష్టం ఏమి లేదన్నారు. సీఎం జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలు, పాలన వైఎస్సార్‌సీపీ బలమని పేర్కొన్నారు. ఏపీలో సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందుతున్న పేదలందరూ వైసీపీని మరోసారి గెలిపించి జగన్‌ను సీఎంని చేస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బీసీలకు సీట్లు ఇవ్వడం కోసమే కొన్ని సీట్లు సర్దుబాటు చేయాల్సి వస్తుందని తెలిపారు. కొందరు వారి వ్యక్తిగత కారణాలతో బయటకువెళ్తున్నారని వెళ్లే వాళ్ల భవిష్యత్తుకు భరోసా ఇచ్చినా కూడా వెళ్తున్నారని, వారి వల్ల పార్టీకి వచ్చిన నష్టమేమి లేదని అన్నారు. ఇప్పటికి 35 నియోజకవర్గాల్లో మార్పులు, చేర్పులు చేశామన్నారు. అందరికి సమన్యాయం చేసేందుకే సీఎం జగన్ కృషి చేస్తున్నారని ఆయన ఎలా ఆదేశిస్తే అలా పనిచేస్తామని స్పష్టం చేశారు. చంద్రబాబు ఎన్ని యాత్రలు చేసినా, డ్రామాలు వేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేరన్నారు. 2019 ఎన్నికల సమయంలో చంద్రబాబు, పవన్ ఒకరిపై ఒకరు ఎన్ని ఆరోపణలు చేసుకున్నారో అందరూ చూశారని గుర్తు చేశారు. చంద్రబాబు హయాంలో ఒక్క హామీని కూడా అమలు చేయలేదని, తాము అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుండి ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ వస్తున్నామన్నారు. కరోనా సమయంలో కూడా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూశామని వివరించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్లే 175 నియోజకవర్గాల్లో గెలుస్తామని భరోసాగా ఉన్నట్లు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వార్తలకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన అన్నారు. తాను ప్రత్యక్ష రాజకీయాల్లోనే ఉన్నానని, పార్టీ అప్పగించిన బాధ్యతలు చేస్తూనే ఉన్నానని స్పష్టం చేశారు.

# సర్పంచ్‌ల ప్రొటోకాల్ బాధ్యత తీసుకుంటాం: టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు

**అమరావతి, జనవరి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో రాష్ట్రస్థాయి నుంచి జడ్పీటిసి, మేయర్లు, కార్పొరేటర్లు, వార్డు మెంబర్లు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్పీటిసిలు, కార్పొరేటర్లు సుమారు లక్ష 77వేల మంది ఉన్నారని, వీరంతా ప్రభుత్వానికో, జగన్‌మోహన్‌రెడ్డికో బానిసలు కాదని తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. ఎమ్మెల్యేలు, ప్రధాని ఇలా ఎవరికైనా ఎవరెవరికీ అధికారాలు ఏమివ్వాలనేది అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగంలో పొందుపరిచిఉందని దాని ప్రకారమే ప్రజాప్రతినిధులునడుచుకుంటారని అంతేకానీ ఎవ్వరికీ బానిసలు కాదని చంద్రబాబు పేర్కొన్నారు. బుధవారం మంగళగిరిలోని కన్వెన్షన్ సెంటర్‌లో 'పంచాయతీతోనే ప్రగతి' పేరుతో రాష్ట్రస్థాయి పంచాయతీరాజ్ సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీలకు అతీంగా రాష్ట్రవ్యాప్తంగా పలువరు స్థానిక సంస్థల ప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్పీటిసిలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా చంద్రాబాబు మాట్లాడారు. వ్యవస్థలను కాపాడుకోవటానికి త్యాగాలు చేయాలన్నారు. రాజ్యాంగం ప్రకారం ఎన్నికలు జరిగాయి కాబట్టి మీరందరూ ఈ పదవుల్లో ఉన్నారని అన్నారు. భవిష్యత్‌లో సర్పంచ్‌ల ప్రొటోకాల్ పద్ధతి పాటించే బాధ్యత తెదేపా తీసుకుంటుందని ఆయన తెలిపారు. రాజకీయాలకు అతీతంగా సర్పంచ్‌లకు గ్రామంలో నాయకత్వం ఇవ్వాలనే మా లక్ష్యమన్నారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని అన్నారు. గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుందన్నారు. ఎప్పటికపుడు స్థానిక సంస్థలను, గ్రామాలను బలోపేతం చేయాలని మహాత్మాగాంధీ చెప్పారన్నారు. ఎపుడూ మీ పోరాటం విధులు, నిధులు, మీ గౌరవం కోసం పోరాడుతున్నారని ఈ మూడింటినీ ఇచ్చిన పార్టీ తెదేపా అని అన్నారు. సర్పంచ్‌లో తొలిసారిగా రూ.వెయ్యి గౌరవ వేతనం ఇచ్చింది తెదేపానే అన్నారు. నవ్యాంధ్రలో సర్పంచ్‌లకు రూ.3వేలు ఇచ్చింది తెదేపానే అన్నారు. మూడో సారి కూడా మీ గౌరవ వేతనం పెంచే బాధ్యత తెదేపాదే అని అన్నారు. టిడిపి హయాంలో రూ. 97కోట్ల నిధులు గ్రామాలకు ఖర్చుపెట్టామన్నారు. ప్రధాని, సిఎం తర్వాత సర్పంచ్‌లకు చెక్కుపవర్ ఉందనే విషయం గుర్తుపెట్టుకోవాలన్నారు. రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికలు జరిగి మూడేళ్లు కావస్తోందని, కానీ పంచాయతీ అధ్యక్షులకు విలువలు లేవని అన్నారు. వారిని ఉత్సవ విగ్రహాలుగా జగన్‌రెడ్డి మార్చారన్నారు. పంచాయతీ రాజ్ ఛాంబర్ గౌరవాధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన అన్ని రకాల నిధులను గత మూడేళ్లుగా ఇవ్వటం లేదన్నారు. రూ,8,600 కోట్లు జగన్‌రెడ్డి దొంగిలించారన్నారు.. ఉపాధిహామీ నిధులను ఒక్క రూపాయి కూడ ఇవ్వలేదన్నారు. రాజ్యాంగం ప్రకారం ఏ సంక్షేమానికైనా గ్రామ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జరగాలని, కానీ జగన్‌రెడ్డి జడ్పీటిసిలకు, ఎంపిటిసిలకు సర్పంచ్‌లకు సంబంధం లేకుండా వలంటీర్లను పెట్టుఎకుని చేయించుకుంటున్నారని అన్నారు.. పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యమైందన్నారు.. సర్పంచ్‌లను డమ్మీలు చేశారన్నారు.. అధికారమున్నా లేకున్నా మేము చంద్రబాబుతోనే ఉన్నామన్నారు. ఏ పార్టీ చేయనన్ని పనులు చంద్రబాబు సర్పంచ్‌లకు చేశారన్నారు. పంచాయతీతోనే ప్రగతి వర్క్‌షాప్‌లో పాల్గొన్నారని సర్పంచ్ ముత్యాలును, అతని భార్యను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన వైఎస్సార్సీ. సస్పెండైన వైఎస్సార్సీ సర్పంచ్ చింతకాయల ముత్యాలు మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి చేయకపోగా, ప్రశ్నిస్తే ఇదోరకమైన సైకో పనులు చేస్తున్నారన్నారు.. తనను జగన్‌రెడ్డి సస్పెండ చేసేదేంటి నేనే నాకు ఓటు వేసిన నా గ్రామ ప్రజల కోసం ఈ క్షణమే వైకాపాకు రాజీనామా చేస్తున్నానని ప్రకటించారు.. ఎంతమందిని సస్పెండ చేస్తారో చేసుకోండని, శాశ్వతంగా మిమ్మల్ని సస్పెండ్ చేసేందుకు సర్పంచ్‌లందరూ సిద్ధంగా ఉన్నామన్నారు.


పంచాతీరాజ్ సదస్సులో మాట్లాడుతున్న చంద్రబాబు

# క్రాఫ్ట్‌మేళాతో ఉపాధి అవకాశాలు విస్తృతం

## చేనేత,జౌళిశాఖ ముఖ్యకార్యదర్శి సునీత



**విజయవాడ(గన్నవరం), జనవరి 3, ప్రభాతవార్త :** చేనేత, హస్తకళా ఉత్పత్తుల ప్రదర్శనలు నిర్వహించటం ద్వారా చేనేత, హస్తకళాకారులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని చేనేతజౌళిశాఖ ముఖ్యకార్యదర్శి జే.సునీత అభిప్రాయపడ్డారు. నాబార్డు ఏపి ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో విజయవాడ పడమటలోని మెరీస్‌స్టెల్లా కళాశాల ఇండోర్‌స్టేడియంలో చేనేత, హస్తకళలు, మహిళాసంఘాల ఉత్పత్తుల ప్రదర్శనను బుధవారం ఉదయం ఆమె ప్రారంభించారు. మన రాష్ట్రంతోపాటు, తెలంగాణా, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఒడిస్సా, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ తదితర 13రాష్ట్రాలకు చెందిన హస్తకళాకారులు, చేనేత ఉత్పత్తిదారులు తమ ఉత్పత్తులను స్టాళ్లలో ఉంచారు. వీటిన పరిశీలించిన ఆమె ఉత్పత్తుల తయారీ, విక్రయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా సునీత మాట్లాడుతూ వారసత్వసంపదను ముందు తరాలకు అందించేందుకు, స్వయంసహాయక సంఘాల మహిళలు ఆర్థికసాధికారత దిశగా అడుగులు వేసేందుకు ఇటువంటి ప్రదర్శనలు ఉపయోగపడతాయన్నారు. చేనేత హస్తకళలకు నాబార్డు చేయూతనిస్తుండటం అభినందనీయమన్నారు. బుధవారం ప్రారంభమైన ఈఎగ్జిబిషన్ ఈనెల 12వతేదీవరకు కొనసాగుతుందని వివరించారు. నాబార్డు చీఫ్ జనరల్ మేనేజర్ ఎంఆర్.గోపాల్ మాట్లాడుతూ చేనేత హస్తకళాకారులు వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ఉత్పత్తులు తయారు చేయాలని సూచించారు. సమాజంలో రోజురోజుకీ మారుతున్న ట్రెండ్‌ను అనుసరిస్తూ తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని కోరారు. చేనేత, హస్తకళలకు నాబార్డు అన్నివిధాల సహాయసహకారాలు అందిస్తుందని, దీనిని భవిష్యత్‌లోనూ కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్‌ఇండియా రీజనల్ డైరెక్టర్ ఏఓ.బషీర్, నాబార్డు జనరల్ మేనేజర్ డాక్టర్ కెవిఎస్.ప్రసాద్, డిజియం ఎమ్మెస్సార్.చంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నరసాపురం మాజీ ఎమ్మెల్యే పరకాల కాళికాంబ మృతి



**నరసాపురం - ప్రభాతవార్త :** (93) అనారోగ్యంతో బుధవారం హైదరాబాద్‌లో కన్నుమూసారు. నరసాపురం శాసన సభ్యురాలుగా ఆమె పనిచేసారు. ఎమ్మెల్యేగా ఈ ప్రాంత ప్రజలకు ఎనలేని సేవలందించారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబం నుండి కాళికాంబ వచ్చారు. వారి భర్త పరకాల శేషావతారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పలుసార్లు మంత్రిగా పనిచేసారు. ఆ తరువాత పార్టీని అంటిపెట్టుకుని కాళికాంబ తీరప్రాంత అభివృద్ధికి తోడ్పడ్డారు. వారి తనయుడు పరకాల ప్రభాకర్ చంద్రబాబు కేబినెట్‌లో ముఖ్య సలహాదారుగావుండేవారు. కేంద్ర ఆర్థికశాఖామంత్రి పరకాల నిర్మలా సీతారామన్ వీరి కోడలైవున్నారు. అత్యంత ఉన్నతస్థాయిలోవున్న కాళికాంబ ఎంతో నిరాడంబరంగావుండేవారు. పేదల పట్ల మహిళల పట్ల ఆమె ఎంతో శ్రద్ధ తీసుకునేవారు. ఎమ్మెల్యే పదవి అయిన తరువాత కూడా ఈ ప్రాంతంలోనే వారి ఇంట్లోవుంటూ సమాజసేవను అందించారు. ఆమె మృతిపట్ల స్థానిక నాయకులు బుధవారం సాయంత్రం సంతాపసభ నిర్వహించారు. వైసిపి కార్యాలయంలో జరిగిన సంతాపసభలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ ఆమె నిజాయితీ అంకితభావం ఎనలేనివన్నారు. రాజకీయంగా ఆమె ఈ ప్రాంతంలో దశాబ్దాలపాటు కృషిచేసారని ఆమె తండ్రి కామన సత్యం నుండి నేటి వరకు వారి కుటుంబం ఈ ప్రాంత అభివృద్ధికి పేద ప్రజల అభ్యున్నతికి కృషిచేస్తున్నారని ఇందుకు పరకాల శేషావతారం, ప్రభాకర్, కామన బాల సత్యనారాయణ, కామన నాగిని, స్వర్గీయ బొంతు పద్మజ రాజకీయ ప్రస్థానమే నిదర్శనమన్నారు. ఇటీవలే కాళికాంబను సత్కరించుకునే భాగ్యం దక్కిందని 2004,2006 ఎన్నికల్లో ఆమెతో కలసి పనిచేసిన అదృష్టం తనకు దక్కిందన్నారు. ఈ ప్రాంతమన్నా ఈ ప్రాంత ప్రజలన్నా ఆమె ఎంతో ప్రేమగావుండేవారన్నారు. పి.డి.రాజు, అందే భుజంగరావు, కామన బాల సత్యనారాయణ, మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రె వెంకటరమణ, వైకెఎస్, కామన నాగిని, కావలి నాని, షేక్ బుల్లిమస్తాన్, భూసారపు జయప్రకాష్, బొక్కా రాధాకృష్ణ, గుబ్బల రాధాకృష్ణ తదితర నాయకులు మాట్లాడారు. కాగా ఆమె మృతిపట్ల మాజీమంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, పితాని సత్యనారాయణ, కొత్తపల్లి జానకిరామ్, డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణరావు తదితరులు సంతాపం తెలిపారు.

# రసవత్తరంగా రాయదుర్గం రాజకీయం

## - 12న మాజీ జడ్పి చైర్మన్ పూల నాగరాజు విందుకు దీపక్‌రెడ్డి హాజరు

## - దీపక్‌రెడ్డి వాట్సాప్ మెసేజ్‌లతో టిడిపిలో చర్చ

**అనంతపురం, జనవరి 3 ప్రభాతవార్త బ్యూరో** టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు టిడిపి అధినేత చంద్రబాబునాయుడుకి అత్యంత సన్నిహితులుగా గుర్తింపు తెచ్చుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై పలు సందర్భాల్లో ఒంటి కాలిపై లేస్తూ ఒకవైపు విమర్శలు గుప్పిస్తూ మరోవైపు టిడిపి అధినేత చంద్రబాబునాయుడుకు ఉన్న కొందరి ముఖ్య నాయకుల్లో ఒకరిగా గుర్తింపు తెచ్చుకున్నారు. వచ్చే ఎన్నికల్లో అనంతపురం జిల్లా రాయదుర్గం శాసనసభ స్థానం నుంచి టిడిపి తరపున బరిలో దిగనున్నారు. ఆయన పేరు దాదాపు ఖరారు అయినట్లే చెప్పొచ్చు . మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు అనంతపురం లోక్ సభ స్థానానికి టిడిపి తరపున బరిలోకి దింపి రాయదుర్గం స్థానంలో తమలో ఒకరికి అవకాశం ఇవ్వాలని మాజీ ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి, మాజీ జడ్పి చైర్మన్ పూల నాగరాజు, టిడిపి అధిష్టాన వర్గాన్ని కోరుతూ వచ్చినట్లు తెలుస్తోంది. మాజీ ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డికి స్వయానా అల్లుడు. దీపక్‌రెడ్డి టిడిపి యువనతే లోకేష్‌బాబుకు అత్యంత సన్నిధిగా ఉంటారు. ఈ నేపథ్యంలో రాయదుర్గం నియోజకవర్గంలో త్వరలో జరగబోయే టిడిపి నేతలు పూల నాగరాజు విందు రాజకీయం చర్చనీయాంశంగా మారింది. రాయదుర్గం నియోజకవర్గంలో ప్రస్తుతం మాజీ ఎమ్మెల్సీ గుణపాటి దీపక్‌రెడ్డి పేరిట వాట్సాప్‌లో వస్తున్న మెసేజ్‌లు స్థానిక టిడిపిలో కాక రేపుతున్నాయి. ఈ నెల 12వ తేదిన గుమ్మఘట్ట మండలంలో మాజీ జడ్పి చైర్మన్ పూల నాగరాజు ఆధ్వర్యంలో గెట్ టు గెదర్ మీటింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆ సమావేశానికి దీపక్‌రెడ్డి హాజరవుతున్నట్లు వాట్సాప్‌లో మెసేజ్‌లు వస్తున్నాయి. దీపక్‌రెడ్డి పేరిట టిడిపి నాయకులకు కార్యకర్తలకు విలేకరులకు మెసేజ్‌లు పంపుతూ ఈ సమావేశానికి అందరూ తప్పక హాజరు కావాలని ఒక ముఖ్య మైన విషయం చర్చించి నిర్ణయం తీసుకునేందుకు దీప్‌రెడ్డి వస్తున్నట్లు అందులోని సారాంశం. ఈ నేపథ్యంలో రాయదుర్గంలో విందు రాజకీయాలకు టిడిపి తెరలేపడంలో రాజకీయం రసవత్తరంగా మారుతుంది.

పార్టీ రాజీనామా చేసేందుకు సిద్ధమవుతున్న కాపు మద్దతుదారులు..?
రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి మళ్లీ రాయదుర్గం నుంచి వైసీపీ తరపున పోటీ చేసేందుకు టికెట్ రాని పక్షంలో తామంతా ఆయన వెంటనే నిలుస్తూ పార్టీకి పదవులకు రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు కాపు మద్దతు దారులు అల్టీమేట్ జారీ చేస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా కాపు రామచంద్రారెడ్డి టికెట్ కోసం చివరి ప్రయత్నం చేస్తూ ప్రయత్నాలు కొనసాగిస్తుండగా మరోవైపు ఆయన భార్య జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కాపు భారతి స్థానిక నాయకులు కార్యకర్తలతో సంప్రదింపులు కొనసాగిస్తూ కాపుకు టికెట్లు రాని పక్షంలో పార్టీకి, పదవులకు రాజీనామా చేసేందుదకు సిద్ధంగా ఉండాలని, ఒకవేళ కాపుకు టికెట్ ఇవ్వక ఏపిఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డికి టికెట్ కేటాయిస్తే తాము ఆయనకు సహకరించే ప్రసక్తి లేదని స్పష్టంగా చెప్పాలని కార్యకర్తలు, నాయకులకు కోరుతున్నట్లు తెలుస్తోంది. అధిష్టానం ప్రకటించిన రెండో విడత అభ్యర్థుల జాబితాలో రాయదుర్గం అసెంబ్లీ స్థానంపై నిర్ణయం తీసుకోనందుకు వేచి చూడాలని అధిష్టానం తమకు అనుకూలంగా కాపుకు సీటు కేటాయిస్తే కాపు విపని చేయాలని లేని పక్షంలో పార్టీని వదులుకునేందుకు సిద్ధంగా కాపు ముఖ్య మద్దతుదారులు చెబుతుండడం చర్చనీయాంశంగా మారింది.

# అరకు కాఫీకి జాతీయస్థాయి అవార్డు


అవార్డు స్వీకరించిన జిసిసి వైస్ చైర్మన్ అండ్ ఎండి జి.సురేష్‌కుమార్

**విశాఖపట్నం, జనవరి 3, ప్రభాతవార్త ప్రతినిధి** గిరిజన సహకార సంస్థ (జిసిసి) సారధ్యంలో ఒక జిల్లా, ఒక ఉత్పత్తి ప్రథమ స్థానం-2023 అవార్డును గెలచుకుంది. మేరకు జిసిసి వైస్‌చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జి.సురేష్‌కుమార్ అవార్డును న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన వేడుకల్లో కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భగా జాతీయస్థాయిలో అరకుకాఫీకి విశిష్ట గుర్తింపు ఇచ్చిన అధికారులకు, అలూరి జిల్లాలోని అరకు, చింతపల్లి ప్రాంతాల గిరిజన కాఫీ రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. అరకుకాఫీకి అంతర్జాతీయ గుర్తింపు, ఆదరణ తీసుకురావడంలో సహకరిస్తున్న గిరిజన రైతులు, జిసిసి సిబ్బంది సహకారం, కృషి అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా జిసిసి ఎండి సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత రిజన కాఫీ రైతుల అభ్యున్నతికోసం తాము చేస్తున్న కృషికి తాము ఎంతో గర్విస్తున్నామన్నారు. 2022-23 కాఫీ సీజన్‌లో సూరు1000 టన్నుల అరబిక పార్చ్‌మెంట్, అరబిక చెరీ కాఫీ గింజలను కొనుగోలుచేసి గిరిజన కాఫీ రైతులకు రూ.20.07 కోట్లను చెల్లించామని అన్నారు. ప్రస్తుతం జిసిసి సేకరించి కాఫీ గింజలతో బహిరంగ మార్కెట్‌లో విక్రయిస్తున్న అరకువ్యాలీ కాఫీ ఉత్పత్తులకు దేశ, విదేశాల్లో మంచి ఆదరణ లభిస్తుందని, శాఖ, హైదరాబాద్ వంటినగరాలతో పాటు పలు విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లలో జిసిసి అరబికా హాట్‌పేరుతో ఏర్పాటు చేసిన ప్రత్యేక కాఫీ ఔట్‌లెట్లకు పర్యాటకులు, వినియోగదార్లనుంచి విశేషమైన ఆదరణ లభిస్తుందన్నారు. ఈ ఏడాదిసీజన్లో పాడేరు, చింతపల్లి, పచోడవరం డివిజన్లలోని 9 సొసైటీల ఎరిధిలో 1500 మెట్రిక్ టన్నుల కాఫీ గింజల కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. ఇప్పటివరకు3,900 రైతులకు ఆర్గానిక్ సర్టిఫికేషన్ మంజూరు చేయించడం జరిగిందన్నారు. కాఫీ రైతులకు రుణసహాయం అందించడంతోపాటు ధరలు ఆశాజనకంగా ఇస్తుండడం, రైతుల ఖాతాకు 24 గంటల్లోసొమ్ము జమచేస్తుండడంతో గిరిజన రైతులు జిసిసికేవిక్రయించేందుకు ఆసక్తి కనబరుస్తున్నారన్నారు.

గిరిజనుల నుంచి సేకరిస్తున్న కాఫీ గింజల నుంచి కాఫీ పౌడర్‌ను తయారుచేసేందుకు కొయ్యూరు మండలం డౌనూరులో 4 కోట్ల రూపాయలవ్యయంతో ఇంటిగ్రేటెడ్ కాఫీ ప్రోసెసింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్టుచెప్పారు. జాతీయ అవార్డు స్ఫూర్తితో అరకుకాఫీకి మరింత ఆదరణ లభిస్తుందని జిసిసి ఎండి జి.సురేష్‌కుమార్ ఆశాభావం వ్యక్తం చేసారు.

# కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థిగా ప్రముఖ కాంట్రాక్టర్ సురేంద్రబాబు?



## - ఆసక్తి చూపుతున్న టిడిపి అధిష్టాన వర్గం
## - వైఎస్సార్సీపీ అభ్యర్థిగా తలారి రంగయ్య

**అనంతపురం, జనవరి 3 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం శాసనసభ స్థానానికి వచ్చే ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా ప్రముఖ నిర్మాణ సంస్థ ఎస్సార్ కన్స్ట్రక్షన్ అధినేత సురేంద్రబాబు రంగంలో దిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. టిడిపి అధిష్టాన వర్గం నుంచి సురేంద్రబాబుకు సానుకూలంగా ఉన్నట్లు సమాచారం. అయితే నిర్ణయం తీసుకునేందుకు కొంత గడువు ఇవ్వాలని, ఆలోచన చేసుకుని చెబుతానని పార్టీ ముఖ్యులకు సురేంద్రబాబు తరఫున చెప్పినట్లు తెలియవచ్చింది. కరోనా వైరస్ సమయంలో జిల్లాలో తమవంతుగా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలతో అభినందనలు పొందారు. పలు సామాజిక సేవా కార్యక్రమాలు ఒకవైపు చేపడుతూ మరోవైపు పలు అభివృద్ధి పనులకు సంబంధించిన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయడంలో సురేంద్రబాబు నేతృత్వంలోని ఎస్ఆర్‌కన్స్ట్రక్షన్స్ గుర్తింపు పొందింది. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా రాజకీయాలకు అతీతంగాప్రభుత్వ భాగస్వామ్యంతో అభివృద్ధి పనులు చేస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో రాజకీయాల్లో కూడా వచ్చి ఎన్నికల బరిలో దిగాలని పలు సందర్భాల్లో సురేంద్రబాబు ప్రయత్నించారు. 2014లో అనంతపురం అసెంబ్లీ నుంచి 2019లో కళ్యాణదుర్గం అసెంబ్లీ నుంచి టిడిపి తరఫున పోటీ చేయాలని సురేంద్రబాబు ఆశించారు. రెండు సార్లు టికెట్ బీఫామ్ వరకు వచ్చి చేజారి పోయింది. 2019లో అయితే టిడిపి అధిష్టాన వర్గం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో కళ్యాణదుర్గంలో ఎన్నికల పార్టీ కార్యాలయం కూడా తీసి సన్నద్ధమయ్యారు. మాజీ ఎంపి జేసి దివాకర్‌రెడ్డి గట్టిగా పార్టీ అధిష్టాన వర్గంపై ఒత్తిడి తెచ్చి 2019 ఎన్నికల్లో ఉమా మహేశ్వర్‌నాయుడు టికెట్ ఇవ్వడంతో ఆ ఎన్నికల్లో సురేంద్రబాబుకు టికెట్ రాకుండా పోయింది. అందుకే ఈ ఎన్నికల్లో దూకుడుగా ముందుకెళ్లకూడదని, అన్ని ఆలోచించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని ప్రముఖ కాంట్రాక్టర్ సురేంద్రబాబు తన సన్నిహితులతో చెబుతున్నట్లు తెలిసింది. తమకు టిడిపితోపాటు వైసీపీ నుంచి కూడా ఆఫర్ ఉందని ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని సురేంద్రబాబు సన్నిహితుల వద్ద అభిప్రాయం పడినట్లు తెలియవస్తోంది. ఈ నేపథ్యంలో కళ్యాణదుర్గం స్థానంలో సిట్టింగ్ ఎమ్మెల్యే, మంత్రి ఉషశ్రీ చరణ్‌ను వేరే నియోజకవర్గానికి పంపడంతో కళ్యాణదుర్గం రాజకీయం చర్చి అంశంగా మారింది. తెలుగుదేశానికి బలమైన నియోజకవర్గంగా గుర్తింపు ఉన్న కళ్యాణదుర్గం శాసనసభ నియోజకవర్గానికి రాబోయే ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా ఎంపి తలారి రంగయ్య బరిలో దిగుతున్నారు. వైసీపీ అధిష్టాన వర్గం మంగళవారం తలారి రంగయ్య పేరును అధికారికంగా ప్రకటించడంతో బుధవారం కళ్యాణదుర్గం పర్యటనకు శ్రీకారం చుట్టారు. బుధవారం ఉదయం అనంతపురం నగరంలో కళ్యాణదుర్గం వైసీపీ నేత ఎల్ఎం మోహన్‌రెడ్డితో కలిసి నియోజకవర్గ సమస్యలు చర్చించారు. ఆ తర్వాత కళ్యాణదుర్గం నియోజకవర్గంలో తలారి రంగయ్య పర్యటించి వైసీపీ కార్యకర్తలు, నాయకులు కలుసుకోవడం ద్వారాప్రచారం మొదలు పెట్టినట్లు అయింది. కళ్యాణదుర్గం స్థానంలో టిడిపిలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వర్‌నాయుడు, మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి వర్గాల మధ్య అభిప్రాయ బేధాలు, గ్రూప్ తగాదాలు ఎక్కువగా ఉండటంతో ప్రస్తుతం టిడిపి అభ్యర్థిగా ప్రముఖ కాంట్రాక్టర్ సురేంద్రబాబును ఎలా ఉంటుందని యోచిస్తున్నట్లు తెలిసింది. గతంలో సురేంద్రబాబు చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షులుగా ప్రజా రాజ్యం పార్టీ తరఫున అనంతపురం టికెట్ ఆశించి అప్పట్లో భంగపడ్డాడు. గతంలో టిడిపి ప్రభుత్వంలోనూ, ఇప్పుడు వైసీపీ ప్రభుత్వంలోనూ తమ కాంట్రాక్టు సంస్థ ద్వారా పలు నిర్మాణ పనులు చేసే ఆర్థికంగా ఎదిగారు.



# ఎమ్మెల్యే దుద్దుకుంట సీటు కోల్పోవడం ఖాయం

## -వైఎస్ఆర్‌సిపి నేత లోచర్ల విజయభాస్కర్ రెడ్డి

**శ్రీసత్యసాయి జిల్లా(బ్యూరో), జనవరి 03, ప్రభాతవార్త:** పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తీరుతో అటు కార్యకర్తలు, ఇటు ప్రజలు విసుగెత్తిపోయారని, ఆయన తీరుతో ఏ ముఖం పెట్టుకొని ప్రజల్లోకి వెళ్లాలో అర్థం కావడం లేదని వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకుడు లోచర్ల విజయభాస్కర్‌రెడ్డి ఫైర్ అయ్యారు. బుధవారం ప్రశాంతి గ్రామ్‌లో తన స్వగృహంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పుట్టపర్తి సిట్టింగ్ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిపై అధికార పార్టీలోనే తీవ్ర అసమ్మతి నెలకొందని, నాయకులు, కార్యకర్తలు గుర్రుగా ఉన్నారన్నారు. ఆయనకు టికెట్ లభిస్తే 50 వేల ఓట్ల మెజారిటీతో గెలుస్తానని చెప్పుకుంటున్నారని,అయితే అటువంటి పరిస్థితి ఏమాత్రం లేదని అభిప్రాయ పడ్డారు. ఆయన తన పరిపాలనలో ఎలాంటి రాజకీయ పరిణతి చూపించలేకపోయారని, కేవలం ఒక కార్పొరేట్‌బిజినెస్‌లాగా రాజకీయాలను చూడడం వల్ల అటు ప్రజల్లో కానీ, ఇటు పార్టీ క్యాడర్‌లో కానీ ఎలాంటి నమ్మకం లేకుండా పోయిందన్నారు. ఒక వైపు రాజకీయ ప్రాధాన్యత కలిగిన నాలుగు పెద్దకుటుంబాల వారు ప్రత్యర్థులుగా ఉన్నప్పటికీ మరో వైపు ఈయన 50 వేల ఓట్ల మెజారిటీతో గెలుస్తానని ఏ విధంగా చెప్పుకుంటున్నారో అర్థం కావడం లేదన్నారు. పార్టీ పెద్దలు సైతం ఈ విషయంపై ఇప్పటివరకు విచారించలేదని, తనకు తెలిసి అన్ని సర్వేల్లో ఇక్కడ పార్టీ పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉన్నట్లు సమాచారం అందిందన్నారు. వార్డు మెంబర్ నుండి సర్పంచ్‌లు, జడ్పీటీసీలు, ఎంపిటిసీలు, ఇలా ప్రజా ప్రతినిధు లెవరూ ఆయనను గెలిపించుకోవాలన్న తలంపుతో లేరని, ఇది తాను బాధ్యత గల వైఎస్ఆర్‌సిపి నాయకుడిగా, ఒక గొప్ప చరిత్ర కలిగిన కుటుంబంలోకి వ్యక్తిగా మాత్రమే చెబుతున్నానని, తనకు శ్రీధర్ రెడ్డికి ఎలాంటి వ్యక్తిగత విభేదాలు లేవన్నారు. ఇటువంటి గందరగోళ పరిస్థితుల్లో ఎమ్మెల్యే రాజకీయ పరిపక్వత లేని తనమో, లేక అహంకారమో, గర్వమో తెలియదు కానీ 25 నుండి 30 సంవత్సరాల రాజకీయ చరిత్ర కలిగిన కుటుంబాలను ప్రక్కన పెడుతూ నేను మాత్రమే రాజకీయాల్లో ఉండాలి, వేరొకరు ఎదగకూడదన్న భావనతో ఉంటే అది ఎవరూ సహించరన్నారు. ఎమ్మెల్యే కావాలనుకుంటే ఆయనకు ఇష్టమున్నా లేకున్నా వారి సహకారం తప్పనిసరిగా తీసుకోవాలని, వారిని కాదని ఇక్కడ పార్టీ ఎలా విజయం సాధిస్తుందని నిలదీశారు. ఇప్పటికైనా పార్టీ పెద్దలు ఇక్కడ అభ్యర్థిని మారిస్తే పార్టీ గెలుస్తుందని, లేకుంటే తాను ఇక రాజకీయాలకు స్వస్తిపలికి రాజకీయ సన్యాసం తీసుకోవడం ఉత్తమంగా తోస్తోందన్నారు. లోచర్ల పెద్దారెడ్డి కుటుంబం అంటే సమాజానికి మంచిచేసేవారన్న పేరు తమకు ఉందని, రేపు ప్రజల్లోకి వెళ్తే ఓట్లు అడిగితే మీకన్నా సిగ్గులేదామయ్యా? ఏమి చేశారని ప్రజల్లోకి వచ్చారని ప్రశ్నిస్తే ఎలాంటి సమాధానం చెప్పుకోవాలని? ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధి రాష్ట్ర వ్యాప్తంగా ఒకే తీరులో అందరికి జరుగుతోందని, అయితే తన వ్యక్తిగతంగా ఇక్కడ ఏమి చేశారో చెప్పుకోదగ్గ ఒక్క అంశం కూడా లేదన్నారు. గత 5 యేళ్ళుగా 193 చెరువులకు నీళ్ళు అందిస్తామని చెప్పుకుంటూనే వస్తున్నారని, ఇంకా ఏడేళ్లపాటు అదే చెప్పుకోవచ్చని భ్రమలో ఆయన ఉన్నట్లు అనిపిస్తోందన్నారు. పార్టీ పెద్దలు దీనిని సరిదిద్దే ప్రయత్నాలు చేయకపోవడంతోనే, పార్టీకి, ప్రజలకు మంచి జరగాలన్న తలంపుతో మీడియా ముఖంగానైనా సూచిస్తే మంచి ఫలితాలు లభిస్తాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. నేషనల్ హైవే దేశానికేది ఏ యల్లయ్య, మల్లయ్య ఉన్నా జరుగుతుందని, హంద్రీనీవా కాలువ కూడా జగన్మోహన్ రెడ్డి చేస్తున్నారని, దానిని పట్టుకొని కూర్చుంటే ప్రజల్లోకి ఎలా వెళ్లగలుగుతామని ప్రశ్నించారు. తాను ఎలాంటి పదవులు ఆశించి పని చేయలేదన్నారు. తాను ఏమాత్రం టికెట్ ఆశించడం లేదని, ఇప్పుడు పోటీల్లో ఉన్న మాజీ ఎమ్మెల్యే పామిడర్తి రవీంద్రారెడ్డి కుమారుడు పామిడర్తి ఇంద్రజిత్ రెడ్డి, గతంలో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి చెంది, ఇప్పుడు టికెట్ ఆశిస్తున్న కొత్తకోట సోమశేఖర్ రెడ్డి, డా.నాగేంద్ర కుమార్ రెడ్డి, నల్లమాడకు చెందిన యువ నాయకుడు టి.డి.కృష్ణమూర్తి రెడ్డిలలో ఎవరికైనా టికెట్ కేటాయిస్తే గెలిచే అవకాశాలు మెరుగ్గా ఉన్నాయన్నారు. మంచి రాజకీయ నేపథ్యం కలిగిన ఇంత మంది ఉండగా కొత్తవాడైన శ్రీధర్ రెడ్డికి అవకాశం ఇచ్చారని, అయితే ఇలాంటి వారిని గౌరవించకుండా, పార్టీ క్యాడర్‌ను పట్టించుకోవాలనే ప్రయత్నం చేయాలన్న తపన ఎమ్మెల్యేలో ఎక్కడా కనిపించలేదన్నారు. ఇప్పటికైనా అధిష్టానం మేల్కొని పుట్టపర్తి నియోజకవర్గం వైపు దృష్టి సారించి పార్టీ గెలుపుకునకు ప్రయత్నించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# విజయవంతంగా అమలవుతున్న ఉచిత బస్సు సౌకర్యం

## టీఎస్ఆర్టీసీకి అవసరమైన ఆర్థిక సహకారం అందిస్తాం: సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, బలోపేతానికి అన్ని చర్యలు తీసుకుంటాం : మంత్రి పొన్నం

**హైదరాబాద్, జనవరి3, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించే మహాలక్ష్మి పథకం విజయవంతంగా అమలవుతోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. టీఎస్ఆర్టీసీ నిర్వహణకు సంబంధించి అవసరమైన పూర్తి ఆర్థిక సహకారాన్ని అందించాలని అధికారలను ఆదేశించారు. బుధవారం తెలంగాణ సచివాలయం లో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలసి మహాలక్ష్మి పథకం అమలు, ప్రభుత్వ ఆర్థిక సహాయం తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకం విజయవంతంగా అమలు చేస్తున్న సిబ్బంది, అధికారులను అభినందించారు. ఈ స్కీం కింద ఇప్పటి వరకు 6.5 కోట్ల మంది మహిళలు ప్రయాణించడం గొప్ప విషయమన్నారు. టీఎస్ఆర్టీసీకి ఆర్థిక శాఖ తరపున పూర్తి సహాయ సహకా రాలు అందిస్తామన్నారు. అలాగే, నిర్వహణ వ్యయం మేరకు కావాల్సిన నిధులను సంస్థకు సమకూర్చాలని ఆర్థిక శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. సిబ్బందికి రావాల్సిన బకాయిలు, సంస్థ అప్పులు, పీఎఫ్, సిసిఎస్, ఇతర సెటిల్మెంట్లకు సంబంధించిన నిధులపై సమీక్షించి త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలపై దృష్టి సారించి నిర్వహణ సామర్థ్యాన్ని పెంచుకోవాలని అధికారులకు సూచించారు. మహాలక్ష్మి పథకం కింద సగటున రోజుకు 27 లక్షల మంది మహిళలు ప్రయాణిస్తున్నారనీ, దాదాపు రూ.10 కోట్ల విలువైన జీరో టికెట్లు మంజూరు చేస్తున్నామని ఆర్టీసీ ఉన్నతాధికారులు వివరించగా రోజువారీ నిర్వహణకు అవసరమైన నిధులను ప్రభుత్వం సమకూర్చుతుందని హామీ ఇచ్చారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆర్టీసీ ప్రజల సంస్థ అనీ, దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.

సంస్థను బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన అన్ని చర్యలను తీసుకుంటామనీ, టికెట్ ఆదాయంపైనే కాకుండా లాజిస్టిక్స్, కమర్షియల్ వంటి టికెటేతర ఆదాయంపైన సైతం సంస్థ దృష్టి సారించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్అండ్‌బి ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, టీఎస్ఆర్టీసీ ఎండి సజ్జన్నార్, ఉప ముఖ్యమంత్రి ఓఎస్డీ కృష్ణ భాస్కర్, ఈడీలు మునిశేఖర్, కృష్ణకాంత్, ఫైనాన్స్ అడ్వయిజర్ పుష్ప, సీఎంఈ రఘునాథరావు, సీటీఎం జీవన్ ప్రసాద్ పాల్గొన్నారు.

# నకిలీ ఔషధాల రాకెట్‌ను ఛేదించిన డిసిఎ: రూ.22.95 లక్షల నకిలీ మందుల పట్టివేత

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నకిలీ ఔషధాలను సరఫరా చేస్తున్న ముఠాల భరతం పడుతున్న డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డిసిఎ) తాజాగా మ రో ముఠా బాగోతాన్ని రట్టు చేసింది. ఈ సందర్భంగా 22.95 లక్షల రూపాయల విలువచేసే నకిలీ మందులను పట్టుకుంది. డిసిఏ డైరక్టర్ కమలాసన్ రెడ్డి దీనికి సంబంధించిన వివరాలను బుధవారం మీడియాకు వెల్లడించారు. యుపిలోని ఘజియాబాద్ నుంచి శివార్లలోని ఉప్పల్‌లోని ఓ గోదాముకు భారీగా నకిలీ ఔషధాలు వస్తు న్నాయన్న సమాచారంతో డిసిఎ అధికారులు బుధవారం దాడిచేయగా నకిలీ మందులు పట్టుబడ్డాయి. ఈ సందర్భంగా పువ్వాడ లక్ష్మణ్ అనే వ్యక్తిని అరెస్టు చేశారు.



# 17 నాటికి అభయహస్తం దరఖాస్తుల డేటాఎంట్రీ పూర్తి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, జనవరి 3 ప్రభాతవార్త:** ప్రజాపాలనలో భాగంగా స్వీకరించిన అభయహస్తం దరఖాస్తుల డాటా ఎంట్రీలను ఈనెల 17వ తేది నాటికి పూర్తిచేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన నిర్వహణ, దరఖాస్తుల డాటా ఎంట్రీలపై జిల్లా కలెక్టర్‌లతో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో నిర్వహిస్తున్న గ్రామ సభలను ఏవిధమైన ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించడం పట్ల జిల్లా కలెక్టర్‌లను సిఎస్ అభినందించారు. ఈనెల 6వ తేదిన ప్రజాపాలన ముగిసిన వెంటనే అందిన వెంటనే దరఖాస్తుల డాటా ఎంట్రీ ప్రక్రియను మండల కేంద్రాల్లో చేపట్టి పూర్తిచేయాలని ఆదేశించారు. మండల రెవెన్యూ అధికారుల, మండల డెవలప్‌మెంట్ అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ డాటా ఎంట్రీ చేపట్టాలని, ప్రజాపాలన కార్యక్రమం సూపర్‌వైజరీ అధికారిగా ఉన్న జిల్లా స్థాయి అధికారి పర్యవేక్షించాలని తెలిపారు.

ఈ డాటా ఎంట్రీ చేపట్టేందుకుగానూ జిల్లా స్థాయిలో శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర స్థాయిలో ట్రైనీ ఆఫ్ ట్రైనర్‌లకు 4వ తేదిన శిక్షణ ఇవ్వడం జరుగుతుంది, వీరు జిల్లా స్థాయిలో డాటా ఎంట్రీ ఏవిధంగా చేయాలన్న దానిపై 5వ తేదిన శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. ఈనెల 5వ తేది నుంచి 17వ తేది వరకు అభయహస్తం దరఖాస్తుల డాటా ఎంట్రీ పూర్తిచేయాలని, ఈ డాటా ఎంట్రీ సందర్భంగా, దరఖాస్తుదారుల వివరాల నమోదులో ఆధార్‌నెంబర్, వైట్ రేషన్‌కార్డులను ప్రామాణికంగా తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇందుకుగానూ, జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న డిటిపి ఆపరేటర్ల సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. అవసరమైతే ప్రైవేటు డిటిపి ఆపరేటర్ల సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. మంగళవారం వరకు 57 లక్షల దరఖాస్తులు అందాయని తెలిపారు. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ప్రజాపాలన నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినందున, దరఖాస్తు ఇవ్వని వారు మరోసారి దరఖాస్తులు చేసుకోవచ్చునన్నారు. ఈ టెలికాన్ఫరెన్సులో రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్‌మిట్టల్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్‌సుల్తానియా, జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్‌రోస్, పంచాయతీరాజ్ కమిషనర్ హనుమంతరావులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సమీపంలో ఫార్మాసిటీ వద్దు

## పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన జాతీయ కిసాన్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ కోదండరెడ్డి-

**హైదరాబాద్,జనవరి3,ప్రభాతవార్త:** హైదరాబాద్ సమీపంలో ఫార్మసిటి ఏర్పాటుచేసి పర్యావరణం పై, వ్యవసాయంపై ప్రతికూల పరిస్థితులు కల్పిం చవద్దని జాతీయ కిసాన్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ కోదండరెడ్డి కోరారు. పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబును బుధవారం ఆయనతో పాటు తెలంగాణ కిసాన్ కాంగ్రెస్‌సెల్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, పర్యావరణవేత్త నర్సింహారెడ్డి, పర్యా వరణశాస్త్రవేత్త బాబురావ్‌లలో కలిసి ఆయన కలిసినారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం ప్రతిపాదించిన నిర్ధేశిత స్థలం నుంచి ఫార్మ సిటిని మార్పుచేయాలని వారుకోరారు.

# అమరావతి కేసుల విచారణ ఏప్రిల్‌కు వాయిదా

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతికి సంబంధించిన కేసుల విచారణను సుప్రీం కోర్టు బుధవారం విచారించింది. తదుపరి విచారణను జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం ఏప్రిల్‌కు వాయిదా వేసింది. ఏపీ రాజధానిగా అమరావతినే కొనసాగించాలంటూ రాష్ట్ర హైకోర్టు 2022 మార్చిలో తీర్పులో వెలువరించింది. రాజధాని నిర్మాణానికి సంబంధించి మాస్టర్ ప్లాన్ ప్రకారం చేయాల్సిన పనులపై కాలపరిమితిని విధించింది. నిజానికి అప్పటికే ఏపీ ప్రభుత్వం అసెంబ్లీలో మూడు రాజధానుల ప్రతిపాదన బిల్లును ఉపసంహరించుకుంది, బిల్లులను ఉపసంహరించుకున్న తరువాత ఏపీ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. సుప్రీం కోర్టు మాస్టర్ ప్లాన్ ప్రకారం రాజధాని నిర్మాణానికి కాలపరిమితి విధింపుపై అప్పట్లో కీలక వ్యాఖ్యలు చేసింది. ఏపీ హైకోర్టు విధించిన నిర్దిష్ట గడువుల ప్రకారం రాజధాని నిర్మాణం ఎలా సాధ్యమన్నది. ఈ అంశంపై సుప్రీంమకోర్టు జస్టిస్ కెఎం జోసెఫ్ నేతృత్వంలోని ధర్మాసనం స్టే విధించింది. అమరావతి రాజధాని అంశంపై విచారణ అనంతరం నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది. ఈ అంశంపై నేడు విచారణ జరిగింది. మూడు రాజధానుల చట్టా ఏపీ ప్రభుత్వం ఉపసంహరించుకుందని,

దానిపై తీర్పు నిరర్ధకమని రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రఖ్యాత న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదించారు. ఈ కేసులో పిటిషనర్ తరపున దేవదాత్ కామత్ వాదించారు.

ఈ కేసుకు సంబంధించిన వాదనలను ఏప్రిల్ నెలలోని నాన్ మిస్‌లేనియస్‌డేలో వింటామని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం స్పష్టం చేసింది.

# భాషా పండితులకు స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతులు కల్పించాలి

## విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థవిజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని భాషా పండితులకు స్కూల్ అసిస్టెంట్(భాషలు)గా పదోన్నతులు కల్పించాలని రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ, తెలంగాణ రాష్ట్రం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రెం గౌరీశంకర్‌రావు బుధవారం విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశంకు విజ్ఞప్తి చేశారు. ఉన్నత పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతి వరకు స్కూల్ అసిస్టెంట్ స్థాయి వారే పనిచేయాలన్న ప్రభుత్వ నియమాన్ని, సమాన పనికి సమాన వేతనమన్న రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తూ దశాబ్దాలుగా లాంగ్వేజ్ పండిట్(తెలుగు, హిందీ, ఉర్దూ)లను సెకండరీ గ్రేడ్ స్థాయిలో ఉంచి వెట్టిచాకిరీ చేయించుకుంటున్న విధానాన్ని రద్దు పరచి, ఉన్నత తరగతులు బోధించే భాషోపాధ్యాయులను స్కూల్ అసిస్టెంట్ భాషలుగా పదోన్నతి కల్పించాలని కోరారు. 2021 ఫిబ్రవరి 5న వచ్చిన జీవో నంబర్ 2, 3 ద్వారా ప్రభుత్వం ఎల్పీ భాషాలకు మాత్రమే ఎస్ఏ భాషలుగా పదోన్నతులు కల్పించే విధంగా ఉత్తర్వులు ఇచ్చిందని శ్రీనివాస్ గుర్తు చేశారు. దానికి వ్యతిరేకంగా కొందరు కోర్టును ఆశ్రయించగా కోర్టు వారిని సమర్థిస్తూ తీర్పు ఇచ్చిందన్నారు. ప్రభుత్వం ఆ తీర్పును అంగీకరించక పునః సమీక్షకు కోర్టును కోరిందని చెప్పారు. భాషా పండితులు తమ పూర్తి సర్వీసు కాలంలో ఎటువంటి పదోన్నతికి నోచుకోకుండా పదవీ విరమణ పొందుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో భాషా పండితులకు స్కూల్ అసిస్టెంట్ భాషలుగా పదోన్నతులు కల్పించి న్యాయంచేయాలని వారు ముఖ్యకార్యదర్శిని కోరారు.

# ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బందికి ప్రోత్సాహకాలు అందించాలి

## ఇసి వికాస్‌రాజ్‌కు ట్రెసా విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు ప్రోత్సాహక గౌరవ వేతనం చెల్లించాలని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ట్రెసా) రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్‌కు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు బుధవారం ట్రెసా ప్రతినిధి బృందం అసెంబ్లీ ఎన్నికల్లో పని చేసి ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేసిన రెవెన్యూ అధికారులు, సిబ్బందికి ప్రోత్సాహక గౌరవ వేతనం ఇవ్వాలని కోరారు. అలాగే, జిల్లా కలెక్టర్ల ప్రతిపాదనల ప్రకారం అదనపు బడ్జెట్ కేటాయించాలనీ, కోరారు. దీనిపై వికాస్ రాజ్ సానుకూలంగా స్పందించారనీ, త్వరలో రిటర్నింగ్ అధికారులు, సహాయక రిటర్నింగ్ అధికారులు, సిబ్బందికి ప్రోత్సాహక వేతనం అందిస్తామని అదనపు బడ్జెట్ కేటాయిస్తామని చెప్పారు. కాగా, ఎన్నికల ప్రధానాధికారిని కలిసిన వారిలో ట్రెసా అధ్యక్షుడు వంగ రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.గౌతమ్ కుమార్, సంయుక్త కార్యదర్శి నజీమ్ ఖాన్, మునీర్, నిజామాబాదు జగిత్యాల జిల్లా అధ్యక్షులు రమన్ రెడ్డి, షకీల్,డిప్యూటీ కలెక్టర్ మంగీలాల్, సభ్యులు రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముసారాంబాగ్ హైలెవెల్ బ్రిడ్జి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలి

## జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, జనవరి 3 ప్రభాతవార్త:** మూసినదిపై రూ.52కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న ముసారాంబాగ్ హైలెవల్ బ్రిడ్జి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిహెచ్‌ఎంసి పరిధిలో జరుగుతున్న పులు అభివృద్ధి పనులను బుధవారం కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను సమీక్షించారు. ముందుంగా చర్లపల్లి రైల్వేస్టేషన్ నుంచి ఎఫ్‌సిఐ గోడౌన్ వరకు చేపట్టనున్న ఫార్మేషన్ రోడ్డు పనులను రైల్వే, ఫారెస్టు ఎన్ఆర్‌డిపి ఉన్నతాధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. అనంతరం ముషీరాబాద్ సర్కిల్ పరిధిలో ప్రజాపాలన సందర్భంగా భోలక్‌పూర్ అంజుమాన్ స్కూల్‌లో ఏర్పాటు చేసి కౌంటర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి పరిశీలించారు. ఆ తరువాత అంబర్‌పేట సర్కిల్ గోల్నాక వార్డులో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణను పరిశీలించారు. ఆ తరువాత ముసారాంబాగ్ బ్రిడ్జి పనులను పరిశీలించారు. ఈ నబ్రిడ్జి 29.5 మీటర్ల పొడవు గల బ్రిడ్జి ఆరు లైన్లతో 20 మీటర్ల క్యారేజ్ వే 3.5 మీటర్ల పుట్‌పాత్‌తో నిర్మాణం చేపట్టనున్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం తొందరగా అందుబాటులోకి తేవడానికి యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని, దీనికి అవసరమైన భూసేకరణ పూర్తిచేయాలని ఆదేశించారు. కమిషనరన వెంట ఈఎన్‌సి జియాఉద్దీన్, ఎస్ఆర్‌డిపి సిఈ దేవానంద్, ఎస్ఈ రవీందర్‌రాజులు పాల్గొన్నారు.

**కమిషనర్‌ను కలిసి డిప్యూటీ మేయర్:** నూతన సంవత్సరం సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి కమిషనర్ రోనాల్డ్‌రోస్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో కమిషనర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

**జిహెచ్‌ఎంసి పరిధిలో ప్రజాపాలనకు 16,48,369 దరఖాస్తులు:** జిహెచ్‌ఎంసి పరిధిలోని ఏడు జోనల్ పరిధిలో మొత్తం 16,48,369 దరఖాస్తులు వచ్చాయని అధికారులు ప్రకటించారు. అభయహస్తం పథకానికి 13,49,202 దరఖాస్తులు అందగా, ఇతర వాటికి 2,99,167 దరఖాస్తులు అందాయి. బుధవారం ఒక్కరోజే అభయహస్తం పథకానికి 2,17,812 దరఖాస్తులు అందగా, ఇతరవాటికి 75,756 మొత్తం కలిపి 2,96,568 దరఖాస్తులువచ్చాయని అధికారులు పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి దావోస్ పర్యటన ఖరారు: మల్లు రవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి3,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి వేగిరతరం చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఇద్దరు దావోస్‌కు జనవరి 14న వెళ్ళుతున్నారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లురవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డిలు తెలిపారు. గాంధీభవన్‌లో టిపిసిసి కార్యవర్గ సమావేశం అనంతరం అందులో జరిగిన చర్చల సారంశంను విలేఖరులకు వివరిస్తూ దావోస్‌లో నాలుగురోజుల పాటుముఖ్యమంత్రి,పరిశ్రమల మంత్రి ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో పనిచేసిన నేతలను గుర్తించి వారి స్థాయిని బట్టి ప్రభుత్వ పాలనలో భాగస్వాములు చేసేందుకు నామినేటెడ్ పోస్టులు ఇస్తారని అన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు వేసి ప్రజల నుంచి వచ్చే సూచనలు సలహాలు తెలుసుకుంటామని పిసిసి కార్యవర్గం నిర్ణయించిందని అన్నారు. 11,12,13 తేదిల్లో పార్లమెంట్ ఇంచార్జీలు మంత్రులు నేతలతో లోక్‌సభ ఎన్నికల పై చర్చలు వుంటాయని వివరించారు. నెలరోజుల్లో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై చర్చ జరిగింది,.

# కు.ని వికటించటంతో మహిళ మృతి

**హైదరాబాద్ (చార్మినార్), జనవరి 3 ప్రభాతవార్త :** పాతబస్తీకి చెందిన ఓ మహిళ ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ వికటించటంతో మృతి చెందిన సంఘటన కాలాపత్తర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించిన వైద్యులపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కుటుంబ సభ్యులు కాలాపత్తర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇన్‌స్పెక్టర్ దాలి నాయుడు కథనం ప్రకారం పాతబస్తీకి చెందిన మహ్మద్ అలీ భార్య రేష్మా బేగంకు డిసెంబరు నెల 17వ తేదీన నవాబ్ సాహెబ్‌కుంటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి చెందిన వైద్యులు ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేశారు. ఆపరేషన్ వికవించటంతో రేష్మా బేగం అనారోగ్యం పాలైంది. తీవ్ర అనారోగ్యానికి గురైన రేష్మా బేగం డిసెంబరు నెల 26వ తేదీన మెరుగైన వైద్యం కోసం ఒవైసీ ఆసుపత్రిలో చేరింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రేష్మా బేగం జనవరి నెల 1వ తేదీన మృతి చెందింది. ఆసుపత్రికి చెందిన డాక్టర్ల నిర్లక్ష్యం వల్లనే నా భార్య మృతి చెందిందంటూ ఆరోపిస్తూ భర్త మహ్మద్ అలీ కాలాపత్తర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు ఆసుపత్రికి చెందిన వైద్యులపై 304ఎ సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. ఈ కేసును ఇన్‌స్పెక్టర్ దాలినాయుడు ఆధ్వర్యంలో ఎస్ఐ మౌనిక కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# జీవో 2ను రద్దు చేసి కొత్త జీవో జారీ చేయాలి

## జనరల్ కేటగిరీ వారిని ఎస్సీ, ఎస్టీ కేటగిరీల్లో నింపొద్దు

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు బీటీఏ విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గత రెండు దశాబ్దాలుగా ఉపాధ్యాయులకు ప్రమోషన్లలో రిజర్వేషన్‌కు సంబంధించిన జీవో ఎంఎస్ నంబర్ 2 అడిక్వసీ అనే పదంతో ప్రమోషన్లలో ఇబ్బంది కలుగుతుందని బహుజన టీచర్స్ అసోసియేషన్(బీటీఏ) ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు చైతన్య కల్పదర్శి, ప్రధాన కార్యదర్శి ఎం గంగరాజు బుధవారం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు విజ్ఞప్తి చేశారు. జీవో నంబర్ 2ను రద్దు చేసి కొత్త జీవోను జారీ చేసేలా చూడాలని కోరారు. ప్రమోషన్లలో రిజర్వేషన్లను అమలు చేసేటప్పుడు ఎస్సీ, ఎస్టీలలో ఉన్న అభ్యర్థులను జనరల్ కేటగిరీలో అర్హత కలిగి ఉండిన వారిని జనరల్ కేగటిరీలో ప్రమోషన్లు ఇవ్వడం లేదని వాటిని కూడా రిజర్వేషన్ కోటాలో భర్తీ చేయడం జరుగుతుందని.. అలా చేయడంవలన ప్రమోషన్లు రిజర్వేషన్లకు సంబంధించినటువంటి అంశం పూర్తిగా నిర్వీరమవుతుందని ఇటీవల హైకోర్టులో కేసు వేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం కోర్టులో స్టే వెకేట్ తీసుకోవడం వలన ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు తీవ్రనష్టం జరిగే ప్రమాదం ఉందని కావున దీనిని తొలగించి ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేసేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.


# ఎస్ఎస్‌సీ పరీక్ష ఫీజు గడువు 8 వరకు పెంపు

## అపరాధ రుసుం రూ. 500తో అవకాశం, ఉత్తర్వులిచ్చిన ప్రభుత్వ పరీక్షల డైరక్టర్

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో 10వతరగతి వార్షిక పరీక్షలకు సంబం ధించిన ఫీజు చెల్లింపునకు గడువును పెంచారు. అపరాధ రుసుం రూ. 500తో ఈ నెల 8 వరకు ఫీజు చెల్లించడానికి అవకాశం కల్పించినట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఏ కృష్ణారావు బుధవారం ఒక ప్రక టనలో తెలిపారు. అపరాధ రుసుంతో ఈ నెల 3వరకు ఉన్న గడువును కాస్త 8 వరకు పొడిగించారు. నవంబర్ 1నుంచి ఫీజు చెల్లింపుకు అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన 10వ తరగతి వార్షిక పరీక్షలను మార్చి 18 నుంచి నిర్వహించనున్న సంగతి తెలిసిందే. రూ. 500 అపరాధ రుసుంతో ఈ నెల 8 వరకు పరీక్ష ఫీజు చెల్లించడానికి అవకాశం కల్పించారు.

# ప్రశాంత్ వర్మ 'హను-మాన్' నుంచి అదిరేటి సాంగ్...


డైరెక్టర్ ప్రశాంత్‌వర్మ టీం హనుమాన్ దూకుడుగా ప్రమోషన్స్ చేస్తూ సినిమాపై ఆసక్తిపెంచుతోంది.. తేజ సజ్జ నటించిన ఈచిత్రం థియేట్రికల్ ట్రైలర్‌కు మంచి స్పందన రావటంతో సినిమాపై అంచనాలు పెరిగాయి.. మేకర్స్ ఇపుడు మూడు పాటలను విడుదల చేశారు.. అవన్నీ చార్ట్‌బస్టర్స్‌గా నిలిచాయి... జానర్, కంపోజిషన్ పరంగా దేనికవే ప్రత్యేకమైన పాటలుగా అలరించాయి.. తాజాగా బుధవారం మేకర్స్ నాలుగోపాటను విడుదల చేశారు. శ్రీఆంజనేయ స్తోత్రం థండర్స్‌తో కూడిన బీట్స్‌కి అనుగుణంగా గౌరి హరి అద్భుతంగా కంపోజ్ చేశారు. సాయి



చరణ్ భాస్కరుని, లోకేశ్వర్ , హర్షవర్ధన్ చావలి ఎనర్జిటిక్ వాయిస్‌పాట థీమ్‌తో ఇంటెన్స్‌ను జోడిస్తుంది.. ఈ లిరికల్ వీడియో 3డి ప్రజంటేషన్ చాలా అమేజింగ్‌గా ఉంది.. విజువల్స్‌తో చూసినపుడు ఇది గూస్‌బంప్స్‌ను కల్గించింది.. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీమతి చైతన్య సమర్పిస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా అస్రిన్‌రెడ్డి, లైన్‌ప్రొడ్యూసర్‌గా వెంకట్ కుమార్ జెట్టి, అసోసియేట్ ప్రొడ్యూర్‌గా కుశాల్ రెడ్డి వ్యవ హరిస్తున్నారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న మొదటి సినిమా హనుమాన్ సినిమా ముఖ్యంగా అంజనాద్రి అనే ఇమాజనరీ ప్లేస్‌లో సెట్ చేయబడింది.. సినిమా కాన్సెప్ట్ యూనివర సలగా ఉండటంతో ప్రపంచ వ్యాప్తంగా మంచి విజయం సాధించే అవకాశం ఇది... హనుమాన్ జనవరి 12న తెలుగు, హిందీ, మరాఠీ, తమిళ, కన్నడ, మలయాళ, ఇంగ్లీషు, స్పానిష్, కొరియన్, చైనీస్, జపనీస్ సహాపలు భారతీయ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది..

# ప్రణం దేవరాజ్ కొత్త చిత్రం ప్రారంభం

ప్రణం దేవరాజ్ ప్రధాన పాత్రలో శంకర్ దర్శకత్వంలో పి.హరికృష్ణ గౌడ నిర్మాణంలో ఓ కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ రూపొందుతోంది.. హరి క్రియేషన్స్ ప్రొడక్షన్ నెం1గా తెలుగు, కన్నడ, భాషల్లో ఏకకాలంలో తెరకెక్కనున్న ఈచిత్రం పూజా కార్యక్రమాలతో తాజాగా ప్రారంభమైంది.. తొలిసన్నివేశానికి ఆకాష్ పూరి క్లాప్ కొట్టగా, దేవరాజ్ కెమెరా స్విచ్చాన్ చేశారు. తనికెళ్ల భరణి మేకర్స్‌కు స్క్రిప్టు అందించారు. తొలి సన్నివేశానికి దర్శకత్వం వహించారు. ప్రముఖ సాంకేతిక నిపుణులు ఈచిత్రానికి పనిచేస్తున్నారు. స్టార్ కంపోజర్ శేఖర్ చంద్ర సంగీతం అందిస్తున్నారు.. బాల సరస్వతి డిఓపిగా పనిచేస్తున్నారు. సినిమా లాంచింగ్ ఈవెంట్‌లో దర్శకుడు శంకర్




మాట్లాడారు.. ఇది నా మొదటి సినిమా అన్నారు. ఈ అవకాశం ఇచ్చిన నిర్మాత హరిగౌడ్‌గారికి ధన్యవాదాలు అన్నారు. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఉండే కంప్లీట్ ఫ్యామిలీ మూవీ అన్నారు. తెలుగు, కన్నడ, ఏకకాలంలో ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నామన్నారు. మొదటి షెడ్యూల్ జనవరి మూడో వారం నుంచి ప్రారంభం అవుతుందన్నారు.. తనికెళ్ల భరణి మాట్లాడుతూ, సినిమా నిర్మాణం అంటే చాలా ప్యాషన్ ఉండాలన్నారు. అలాంటి ప్యాషన్‌తో నిర్మాత హరిగౌడ్, హరి క్రియేషన్స్ బ్యానర్‌ను స్థాపించి నిర్మాణ రంగంలోకి రావటం ఆనందంగా ఉందన్నారు. హీరో ప్రణం దేవరాజ్ మాట్లాడుతూ, ఇది తెలుగులో నాకు మూడో చిత్రం అన్నారు. చాలా బాగా వచ్చిందన్నారు. మంచి లవ్‌స్టోరీ, యాక్షన్ ఉందన్నారు. అందరి ప్రోత్సాహం కావాలన్నారు. కార్యక్రమంలో దేవరాజ్ మాట్లాడుతూ, శంకర్ చాలా అద్భుతమైన కథను రాసుకున్నారన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ, ఇది మా మొదటి ప్రొడక్షన్ అన్నారు.

# ఊహించని ట్విస్టులతో 'శశివదనే'

పలాస ఫేం 1978 ఫేం రక్షిత్ అట్లూరి, కోమలీ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం శశివదనే.. గౌరీనాయుడు సమర్పణలో ఏజీ ఫిల్మ్‌కంపెనీ, ఎస్‌విఎస్ స్టూడియోస్ బ్యానర్లపై అహితేజ బెల్లంకొండ, అభిలాష్‌రెడ్డి గోడల నిర్మిస్తున్నారు.. గోదావరి నేపథ్యంలో లవ్ అండ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది.. ఈసినిమాకు సాయి మోహన్ ఉబ్బర దర్శకత్వం వహిస్తున్నారు.. చిత్రీకరణను ముగించుకునన ఈచిత్రం ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమలను పూర్తిచేసుకుంది.. శశివదనే సినిమా



టీజర్‌ను మేకర్స్ బుధవారం విడుదల చేశారు.. టీజర్‌ను గమనిస్తే విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఆహ్లాదకరమైన ప్రేమకథలా ఉంది.. హీరో హీరోయిన్ కోసం ఆమె ఇంటి దగ్గర వెయిట్ చేయటం, ఆమె కనపడకపోయేసరికి ఆమెకు డిఫరెంట్‌గా సిగ్నల్ పంపటం వంటి సన్నివేశాలు వైవిధ్యంగా ఉన్నాయి.. అలాగే హీరో, హీరోయిన్ మధ్య ఉన్న ప్రేమ సన్నివేశాలు హృదయాన్ని హత్తుకునేలా ఉన్నాయి.. ఇక టీజర్ ఎండింగ్‌లో హీరో రక్షిత్ లుక్ చూస్తుంటే కథలో ఎవరూ ఊహించని ట్విస్ట్ ఉండబోతోందని తెలుస్తోంది.. ఈచిత్రం నుంచి ఇప్పటి వరకు విడుదలైన మూవీ టైటిల్ సాంగ్ శశివదనే..డీజో పిల్లా అనే సాంగ్‌కు మంచి స్పందన వచ్చింది. ఇపుడు విడుదలైన టీజర్ ఈ అంచనాలను పెంచేసింది.. నిర్మాణానంతర కార్యక్రమాలతో బిజీగా ఉన్న శశివదనే చిత్రంట్రైలర్, రిలీజ్ డేట్‌పై మేకర్స్ త్వరలో క్లారిటీ ఇవ్వబోతున్నారు.



లేటెస్ట్ ఫొటో షూట్ కపూర్ సిస్టర్స్

# బెల్లంకొండ సాయి శ్రీనివాస్ 'టైసన్ నాయుడు'

ప్రామిసింగ్ యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ప్రస్తుతం సాగర్ కె.చంద్ర దర్శకత్వంలో ఓ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చేస్తునానరు.. బిఎస్‌ఎస్10 తాత్కాలిక టైటిల్‌తో రూపొందు తున్న ఈచిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ నిర్మిస్తోంది..రామ్ ఆచంట, గోపీఆచంట నిర్మాతలు హరీష్ కట్టా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.. హైబడ్జెట్‌తో రూపొందుతున్న ఈచిత్రం టైటిల్‌ను బెల్లంకొండ శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా అనౌన్స్‌చేశారు. ఈచిత్రానికి టైసన్ నాయుడు అనే ఇంట్రెస్టింగ్ టైటిల్ పెట్టారు.



ఈసినిమా ఫస్ట్‌లుక్ అద్భుతంగా ఉంది.. బెల్లంకొండ శ్రీనివాస్‌ను బాక్సిగ్ ఎక్స్‌పర్ట్, లెజెండ్ మైక్ టైసన్ అభిమానిగా పరిచయం చేసే గ్లింప్స్ ప్రేక్షకులను కట్టిపడసింది.. బాక్సింగ్ రింగ్‌లో నిలబమడి తనను తాను శక్తివంతుడిగా నిరూపించుకోవటానికి తాను ఎగురుతూ ఎద్దును కొట్టగలనని గొప్పలు చెప్పుకునే సర్దార్ వాయిస్ ఓవర్‌తో గ్లింప్స్ ప్రారంభమవుతుంది.. సర్దార్ మాటతో కథానాయకుడు పగలబడి నవ్వి యాక్షన్‌లోకి దిగుగాడు. హీరో డిఎస్పీగా పరిచయం అవు తాడు.. బ్యాగ్రౌండ్‌లో మైక్‌టైసన్ మెరుస్తున్న పోస్టర్‌తో అతను బాక్సింగ్ రింగ్‌లోకి ప్రవేశించిన చివరి ఎపిసోడ్ ఆడియెన్స్‌కు మాస్‌స్టఫ్ అందించింది... బెల్లంకొండ సాయిశ్రీనివాస్ మజిల్డ్ బాడీ, గడ్డంతో మాస్‌గా కన్పించి ఎనర్జిటిక్ పెర్ఫామెన్స్‌తో ఆకట్టుకున్నారు. యాక్షన్ బ్లాక్ ఇంటెన్స్ ఫెరోషియస్‌గా ఉన్నాయి. సాగర్ కె.చంద్ర తన హీరోను అద్భుతంగా చూపించారు.. బెల్లంకొండ సాయిశ్రీనివాస్‌ను మునుపెన్నడూ లేని మాస్, యాక్షన్ అవతార్‌లో చూపించారు..

# నా కెరీర్‌లో ఇదొక బెస్ట్ ఫిల్మ్: విక్టరీ వెంకటేష్

విక్టరీ వెంకటేష్ మైల్‌స్టోన్ 75వ చిత్రం సైంధవ్... శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందిన ఈ యూనిక్ యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ససంక్రాంతి కానుకగా జనవరి 13న విడుదల కానుంది.. తాజాగా మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. పాప డ్యాన్స్ చేస్తూ తన తండ్రిని అనుకరిస్తూ చాలా ప్లజెంట్‌గా ట్రైలర్ ప్రారంభమైంది.. ఓపెనింగ్ సీక్వెన్స్ తండ్రీ కూతుళ్ల బంధాన్ని అద్భుతంగా ఎస్టాబ్లిష్ చేసింది. తండ్రికి తన కూతురే సర్వస్వం.. కూతురుకి తండ్రి సూపర్‌హీరో, దురదృష్టవశాత్తూ ఆమెకు స్పైనల్ మస్కులర్ అట్రోఫీ అనే వ్యాధి ఉన్నట్టు నిర్ధారణ అవుతుంది.. వ్యాధిని నయం చేస్తే ఇంజక్షన్ ధర రూ.17కోట్లు.. దీంతో కథానాయకుడు తన పాత్ర స్నేహితులను ప్రత్యర్థులను తిరిగి కలవాలని నిర్ణయించుకుంటాడు.. అతని గతం ఏంటి? అనే అంశాలను ఆసక్తికంగా మలిచారు.. సైకోగా వెంకటేష్ ఈచిత్రాన్ని తన భుజాలపై మోశారు.. అతని స్క్రీన్ ప్రజెన్స్ క్లాస్,మాస్ అభిమానులకు ఆనందాన్ని కల్గిస్తుంది...అతను సాధారణ మధ్య తరగతి తండ్రిగా కన్పించినప్పటికీ తన శత్రువలతో పోరాడినపుడు వైల్డ్‌గా కన్పించారు., వెంకటేష్‌మాట్లాడుతూ, ట్రైలర్ అద్భుతంగా వచ్చిందన్నారు.. సినిమా తప్పకుండా అందరికీ నచ్చుతుందన్నారు. సంక్రాంతి రోజు సినిమా రిలీజ్ చేస్తున్నామన్నారు. ఎప్పటిలాగే మీ అభిమానం ప్రోత్సాహం కావాలన్నారు. 75వ చిత్రంగా సైంధవ్ లాంటి సినిమా చేయటం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు.. దర్శకుడు, డిఓపి , మ్యూజిక్ డైరెక్టర్ మా టీం అతా అద్భుతంగా వర్క్‌చేశారన్నారు. మా నిర్మాతలు సినిమాకు కావాల్సిన ప్రతిది సమకూర్చారన్నారు.. న్యూఏజ్ యాక్షన్‌థ్రిల్లర్ చేయాలని ఎప్పటి నుంచో ఉండేదని, సైంధవ్‌మంచి ఎమోషన్‌తో న్యూఏజ్ యాక్షన్ చిత్రమన్నారు. తప్పకుండా అందరికీ నచ్చుతుందన్నారు. దర్శ కుడు శైలేష్ కొలను మాట్లాడుతూ, వెంకటేష్‌గారి 75వ చిత్రం చేయటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. వెంకటేష్‌గారికి ఎన్ని సార్లు




థాంక్స్ చెప్పినా సరిపోదన్నారు.. ట్రైలర్‌లో కథ చెప్పేశానని, ఇంత ధైర్యంగా కథ చెప్పానంటే సినిమా లోపల ఎంత ఉందో మీ ఇమాజినేషన్‌కే వదిలేస్తున్నానని అన్నారు. వెంకీగారు నాలుగు అడుగులు వేస్తేనే ఆడియెన్స్ అరుస్తున్నారని అన్నారు. థియేటర్‌లో ఇంకేం చేస్తారేమో అన భయం వేస్తోంది అని (నవ్వుతూ) అన్నారు. ఇది నా బెస్ట్ ఫిల్మ్ అని అన్నారు. నాకు వచ్చిన ఫిల్మ్ మేకింగ్ అంతా వాడేశానని, హాలీవుడ్‌లో ఈక్వెలైజర్, టేకెన్ లాంటి సినిమా లుచూస్తున్నపుడు మన తెలుగులో కూడ ఆ ఏజ్ గ్రూప్ హీరోలు, ఆ తరహా సినిమాలుచేస్తే యంగర్ ఆడియెన్స్ ఎంజాయ్ చేస్తారు కదా అన్పించేదని, అలాంటి సమయంలో వెంకీగారు పిలిచి ఈ అవకాశం ఇచ్చారన్నారు. వెంకటేష్‌గారు ప్రాణం పెట్టి సినిమా చేశారన్నారు.. నిర్మాత వెంకట్ బోయనపల్లి మాట్లాడుతూ, వెంకటేష్‌గారంటే చాలా ఇష్టం, గౌరవం అన్నారు.. అంత పెద్దస్టార్‌తోసినిమా చేసే అవకాశం రావటం నా అదృష్టం అన్నారు.. ఆయన ఇచ్చిన సపోర్ట్ మర్చిపోలేదని అన్నారు.. వెంకటేష్‌గారుమాకు స్ఫూర్తి అన్నారు.. ఆయనతోసినిమా చేయటం కల నెరవేరినట్టు అయ్యిందన్నారు.

# 'రాఘవరెడ్డి' మూవీ అందరినీ మెప్పిస్తుంది..

శివ కంఠమనేని హీరోగా రాశీ, నందితా శ్వేత ప్రధాన పాత్రధారులుగా రూపొందుతున్న చిత్రం రాఘవరెడ్డి. స్పేస్ విజన్ నరసింహారెడ్డి సమర్పణలో లైట్ హైస్ సినీ మ్యూజిక్ బ్యానర్‌పై సంజీవ్ మేగోటి దర్శకత్వంలో కెఎస్ శంకర్ రావ్, జి.రాంబాబుయాదవ్, ఆర్ వెంకటేశ్వరరావు ఈచిత్రాన్ని నిర్మించారు.. ఈమూవీ జనవరి 5న విడుదల కానుంది.. ఈసందర్భంగా తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. సీనియర్ నిర్మాత కళ్యాణ్ మాట్లాడుతూ శివ కంఠమనేని సినిమా సినిమాకు పరిధిని పెంచుకుంటూ వస్తున్నాడని అన్నారు. చక్కటి కమర్షియల్ మూవీని ఇపుడు చేశారన్నారు. రాఘవరెడి సినిమా సాంగ్స్ బాగున్నాయని తెలిపారు. డైరెక్టర్ సినిమాను



చక్కగా తెరకెక్కించారని, శ్రీహరి ఎలా మంచి స్టార్‌గా ఎదిగారో శివ కంఠమనేని అలాగే ఎదగాలని కోరుకుంటున్నానని అన్నారు. జనవరి 5న రిలీజ్ అవుతున్న ఈ మూవీకి థియేటర్స్ దొరికాయన్నారు.. ఈసినిమాను హిట్ చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. తుమ్మల ప్రస్నకుమార్ మాట్లాడుతూ, శివ కంఠమనేని చక్కటి ప్లానింగ్‌తో మంచి సినిమాలు చేస్తున్నారన్నారు. దర్శకుడు మంచి కథతో రాఘవరెడ్డిని రూపొందించారని అన్నారు. యాక్షన్, ఫ్యాక్షన్, లవ్‌స్టోరీ , ఎమో షన్స్, ఫ్యామిలీ స్టోరీ ఇలా అన్ని ఎలిమెంట్స్‌ను చక్కగా ప్రజెంట్ చేసి ప్రేక్షకులకు ఏది కావాలో ఆ ఎలిమెంట్స్ అన్నీ ఉండేలా చేశారన్నారు.. నిర్మాత ఆర్ వెంకటేశ్వరరావు విషయానికొస్తే 33 ఏళ్లుగా అందరికీ చేదోడు వాదోడుగా ఉంటూ వస్తున్నారన్నారు. ఘంటా శ్రీనివాస్‌గారు కూడ ప్రొడక్షనలో భాగం కావలం ఎంతో ప్లస్ అయ్యిందన్నారు.. నిర్మాత ఆర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ,మా బ్యానర్‌లో వస్తున్న మూడవ సినిమా అన్నారు. కల్యాణ్‌గారు, ప్రసన్నగారు సపోర్ట్‌గా నిలుస్తూ వచ్చారన్నారు. రాఘవరెడి జనవరి 5న రిలీజ్ అవుతుందన్నారు. దీన్ని పెద్ద సక్సెస్ చేయాలని అన్నారు. కార్యక్రమంలో కోప్రొడ్యూసర్ శ్రీధర్‌రెడ్డి, దర్శకుడు సంజీవ్ మేగోటి తదితరులు మాట్లాడారు.. శివ కంఠమనేని మాట్లాడుతూ, జనవరి 5న రిలీజ్ అవుతున్న మా సినిమా అన్నివర్గాల ప్రేక్షకులను మెప్పిస్తుందని అన్నారు.

# లావణ్య త్రిపాఠి, అభిజీత్ లీడ్‌రోల్స్‌లో 'మిస్ పర్ఫెక్ట్'

గత ఏడాది అతిథి, దయా, వధువు వంటి సూపర్‌హిట్ వెబ్‌సిరీస్‌లు అందించిన డిస్నీప్లస్ హాట్‌స్టార్ కొత్త ఏడాదిలో మిస్ పర్ఫెక్ట్.. అనే మరో సరికొత్త సిరీస్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది.. ప్రతి పని పర్ఫెక్ట్ గా చేసే మిస్టర్ పర్ఫెక్ట్‌ల గురించి .. ఆలోచిస్తే ఇక్కడ మిస్ పర్ఫెక్ట్ ఎంత పర్ఫెక్ట్‌గా వర్క్‌చేసింది... చేయించింది.. అనేది ఈ వెబ్‌సిరీస్‌లో హిలేరియస్‌గా చూపించబోతున్నారు దర్శకుడు విశ్వక్ ఖండేరావ్..లావణ్య త్రిపాఠి, అభిజీత్ దుద్దాల , అభిజ్ఞ ఉతలూరు కీలకపాత్రల్లో నటించారు.. ఈ వెబ్‌సిరీస్‌ను అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు.. మిస్ ఫర్ఫెక్ట్



ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈసందర ంగా లావణ్య త్రిపాటి స్పందిస్తూ న్యూఇయర్ పర్ఫెక్ట్‌గా మొదలుపెట్టబోతున్నామని ట్వీట్ చేశారు.. ఈ వెబ్‌సిరీస్ హాట్‌స్టార్ స్పెషల్స్‌గా త్వరలో స్టీమింగ్ కాబోతోంది, ఈసందర ్భంగా ప్రొడ్యూసర్ సుప్రియ యార్లగడ్డ మాట్లాడుతూ, మిస్ ఫర్ఫెక్ట్ లాంటి ఒక యూనిక్ స్టోరీని మీ ముందుకు తీసుకొస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. మన జీవితాల్లో అనుకోకుండా ఏర్పర్చుకునే కొన్ని కనెక్షన్లు ఎలాంటి మలుపులు తీసుకుంటాయి... అనే కథతో ఎంటర్‌టైనింగ్ లవ్‌స్టోరీగా రూపొందించామన్నారు.. అన్నివర్గాల ప్రేక్షకులు ఈ వెబ్‌సిరీస్‌తో కనెక్ట్ అవుతారని అన్నారు.. ప్రేక్షకులందరూ ఆదరిస్తారని ఆశిస్తున్నాని అన్నారు.




# పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవాలని..

పుట్టిన ఊరిపై మమకారంతో తన గ్రామాన్ని అభివృద్ధి చేయాలని సంకల్పించుకుంటుంది శ్రీమంతుడు సినిమాలో చారుశీల. ఈ క్రమంలోనే గ్రామ అభివృద్ధికి సంబంధించిన కోర్సు కూడా చేస్తుంది. అయితే అలాంటి కోర్సేమీ చేయకపోయినా.. తాను పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవాలనుకుంది ఛవీ రాజావత్. ఇందుకోసం లక్షలు సంపాదించే కార్పొరేట్ ఉద్యోగాన్ని సైతం వదులుకొని.. సర్పంచ్‌గా పోటీ చేసింది. రెండు పర్యాయాలు గెలిచి.. తన గ్రామంలో ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరించింది. అయితే మూడోసారి మరొకరికి అవకాశం ఇవ్వాలన్న ఉద్దేశంతో ఎన్నికల్లో పోటీ చేయకపోయినా.. ప్రస్తుతం పరోక్షంగానే తన గ్రామాభి వృద్ధికై పాటుపడుతూ ఎంతోమంది మన్ననలందుకుంటోంది. దేశంలోనే ఎంబిఎ విద్యార్హతతో సర్పంచ్‌గా పనిచేసిన తొలి మహిళగా ఘనత సాధించిన ఛవీ గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం..

రాజస్థాన్ మాల్‌పురాలోని సోడా అనే చిన్న గ్రామమది. కొన్నేళ్ల క్రితం వరకు అక్కడ నీటి సమస్యలు ఎక్కువ. మూడు నాలుగ్గంటలకు మించి కరెంట్ ఉండేది కాదు. రోడ్డు మురుగు నీటి వ్యవస్థ అంతంతమాత్రమే! ఇదే ప్రాంతానికి చెందిన రాజపుత్రుల కుటుంబంలో పుట్టిన ఛవీ రాజావత్ తన గ్రామంలో ఉన్న ఈ సమస్యలన్నింటినీ చూస్తూ పెరిగింది. తన తాతగారు బ్రిగేడియర్ రఘువీర్ సింగ్ రాజావత్ గతంలో ఆ గ్రామ సర్పంచ్‌గా పనిచేశారు. ఆయన సారథ్యంలోనే గ్రామంలో పలు అభివృద్ధి పనులు జరిగాయి. అయితే తానూ తన తాతగారి బాటలోనే నడిచి గ్రామాభివృద్ధికై పాటు పడాలనుకుంది ఛవీ.

**కార్పొరేట్ కొలువు వదిలి...** పై చదువుల కోసం కొన్నాళ్లు బెంగళూరు వెళ్లిన ఛవీ.. మధ్యమధ్యలో సెలవులున్నప్పుడు తిరిగి సొంతూరుకు వచ్చేది. ఈ క్రమలోనే అక్కడి ప్రజలతో కలవడానికి, మాట్లాడడానికి ఆసక్తి చూపేదామె. దీంతో అక్కడి సమస్యలపై ఆమెకు మరింత అవగాహన పెరిగింది. ఇక మరోవైపు చదువుపై దృష్టి పెట్టి ఛవీ. ఢిల్లీలోని 'లేడీ శ్రీరాం కాలేజీ'లో డిగ్రీ పుణేలోని 'బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మోడ్రన్ మేనేజ్‌మెంట్‌లో ఎంబిఎ పూర్తిచేసింది. ఆపై కొన్నేళ్ల పాటు ప్రముఖ కార్పొరేట్ సంస్థల్లో పనిచేసిన ఆమె. వ్యాపారవేత్తగానూ రాణించింది. ఇలా తన కెరీర్‌లో ఎంత బిజీగా ఉన్నా. ఊరిపై తనకున్న మమకారాన్ని మాత్రం వదులుకోలేదామె. ఈ మక్కువే 2010లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తనని పోటీ పడేలా చేసిందంటోంది ఛవీ.

కార్పొరేట్ కొలువు. లక్షల్లో జీతం. ఇవేవీ నాకు సంతృప్తినివ్వలేదు. కెరీర్‌లో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డా నా మనసెప్పుడూ ఊరు గురించే ఆలోచించేది. అనుక్షణం గ్రామాన్ని ఎలా అభివృద్ధి చేయాలన్న ఆలోచనలే నా మదిలో మెదిలేవి. దీంతో ఉద్యోగంలో కొనసాగలేకపోయా. 2010లో సోడా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మహిళలకు అవకాశమివ్వడంతో ఊరి పెద్దలంతా నన్ను పోటీ చేయాల్సిందిగా కోరారు. అలా ఆ ఏడాది సర్పంచ్‌గా గెలిచాను. దేశంలోనే ఎంబిఎ విద్యార్హతతో సర్పంచ్‌గా ఎన్నికైన తొలి మహిళగా నిలిచాను. అప్పటివరకు ఊర్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నాకు అవగాహన ఉంది. కానీ గ్రామ సభ ఎలా పనిచేస్తుంది? పంచాయతీలకు నిధులెలా వస్తాయి? పంచాయతీ సమావేశాల నిర్వహణ ఎలా? తదితర విషయాలన్నింటి గురించి సర్పంచ్‌గా పనిచేసే క్రమలోనే తెలుసుకున్నా. మా గ్రామంలో నీటి కరువు ఎక్కువ. నీటి వనరులున్నా అందులో మెత్తటి మట్టే పేరుకుపోయేది. ఈ నీటితో పంటలు సాగు చేయం కూడా కష్టంగా మారేది. అయితే ఏళ్లకేళ్లుగా ఉన్న ఈ సమస్యను తక్కువ కాలంలో పరిష్కరించాలంటే కాస్త సవాలుగానే అనిపించింది. ఈ క్రమంలో వర్షపు నీటి నిల్వ గురించి గ్రామ ప్రజలకు వివరిస్తూనే.. మరోవైపు నీటి వనరుల్లోని మెత్తటి మట్టిని తొలగించడానికి లక్షల కొద్దీ నిధులు సమీకరించాను. అలాగే వారం లేదా పదిహేను రోజులకోసారి మీటింగ్స్ ఏర్పాటుచేస్తూ ప్రజల అభిప్రాయాలు కూడా తెలుసుకునేదాన్ని. నీటి శుద్ధి. ఇంకుడు గుంతల నిర్మాణంతో తొలుత నీటి సమస్యను పరిష్కరించాక. గ్రామంలో ఇంటింటికీ మరుగుదొడ్డి సదుపాయం కల్పించడం, 24 గంటలు విద్యుత్ అందేలా చూడడం, బాలికల కోసం పాఠశాలను పునరుద్ధరించడం, స్వం సహాయక బృందాల్ని ఏర్పాటుచేసి.. మహిళలకు కుట్లు అల్లికలు, ఎంబ్రాయిడరీ, పెయింటింగ్, వంటి అంశాల్లో నైపుణ్యాలు నేర్పించడం, గ్రామంలో ప్రతి ఒక్కరికీ బ్యాంక్ అకౌంట్లు తెరిపించడం.. వంటి పలు అభివృద్ధి పనులు చేశా.



అంటోంది మహిళా సర్పంచ్.

**అదో పెద్ద సవాలు !....** సర్పంచ్‌గా మారాక ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలతో మమేకమవుతూ తన గ్రామంలో పలు అభివృద్ధి పనులకు అంకురార్పణ చేసింది. ఛవీ. ఈ క్రమంలోనే మంచి నీళ్లు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా. రోడ్ల పునరుద్ధరణే ప్రత్యేక అజెండాగా పెట్టుకున్న ఆమె. అన్నింటికంటే భూగర్భ జలాల్ని పెంచడం అతి పెద్ద సవాలుగా అనిపించిందంటోంది. అంటోంది ఛవీ. ఇలా 2010-20 దాకా రెండు పర్యాయాలు గ్రామ సర్పంచ్‌గా పనిచేసిన ఆమె తాను చేసిన అభివృద్ధి పనులతో ఆ గ్రామ రూపురేఖల్నే మార్చేసింది. ❑

# 19వ పాశురం



కుత్తువిళక్కెరియ క్కోట్టుక్కాల్ కట్టిన్మేల్
మెత్తెన్ర పఞ్చశయనత్తిన్ మేలేఱి,
కొత్తలర్ పూంగుళల్ నప్పిన్నై కొంగైమేల్
వైత్తుక్కిడన్ద మలర్‌మార్ పా! వాయ్ తిరవాయ్!
మైత్తడం కణ్ణినాయ్! నీ ఉన్ మణాళనై
ఎత్తనైపోదుమ్ తుయిలెళ వొట్టాయ్‌కాణ్,
ఎత్తనై యేలుమ్ పిరివాత్త కిల్లాయాల్,
తత్తువమన్ఱు తగవేలో రెమ్బావాయ్॥


## తిరుప్పావై

పంతొమ్మిదవ పాట

నలుదెసల దీపములు వెలుగుచుండ
దంత నిర్మితమైన ధవళ మంచముపైన
ఎత్తైన ఒత్తైన పట్టుపరుపుపైన
శేషతల్పము పోలు శయ్యపైన
నీలలోచన హృదయాన నిదురించు స్వామి
నీల సుమ కురులతో మునిగినావేమి?
పరవశమ్మున సోలి పలుకవా ఏమి?
కల్కి! కాటుక కంట బంధింతువా ఏమి?
ఒక్క క్షణము మాధవుని వదలవా ఏమి?
సర్వజనులకు స్వామి ఐన వాని
కట్టి ఉంచుట నీకు తగదు గాని
కరుణించి, స్వామి కృప కలుగచేయుమమ్మ!

**భావం:** ఆ గదిలో గుత్తిదీపములు వెలుగుచున్నవి. అందులో దంతకోళ్ల గల మంచము. వేసవిలో చల్లదనము శీతాకాలములో వెచ్చదనము ఇవ్వగల, తెల్లదనము, మెత్తదనము, పరిమళము గల విశాలమైన పడక ఉన్నది. కాటుకను విశాలమైన కనులకు అలంకరించుకొన్న నీలాదేవి పడుకొని యున్నది.
ఆమె స్థనములపై, విశాల వక్షము గల కృష్ణుడు తన శరీరమును ఆనించినాడు.
ఒక క్షణమైన కృష్ణుని నీ నుండి ఎడ బాటు చేయనా? అది నీ స్వభావమునకు తగదమ్మా! అని నీలాదేవితోను, ఒక మారైనా పలకవా అని కృష్ణునితోను, వెలుపలి గోపికలు అంటున్నారు **ఫలం:** పరమాత్మతత్వం. ❑

# చలికాలంలో చర్మానికి !



చలికాలం రాగానే చర్మం పొడిబారడం, నిర్జీవంగా మారడం, పగుళ్లు రావడం.. వంటి సమస్యలు సహజం. అయితే ఇంట్లోనే లభించే కొన్ని పదార్థాలతో తయారు చేసుకునే ఫేస్ ప్యాక్స్ ద్వారా ఈ సమస్యల నుంచి ఉపశమనం పొందచ్చంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి..

**అరటి, పెరుగుతో...** బాగా పండిన అరటిపండు తీసుకొని మెత్తని గుజ్జుగా చేసుకోవాలి. దానికి చెంచా చొప్పున తేనె, పెరుగు కలపాలి. ఈ మిశ్రమాన్ని నిర్జీవమైపోయిన చర్మంపై అప్లై చేసుకొని 20 నుంచి 30 నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవడం ద్వారా మంచి ఫలితం పొందచ్చు. పెరుగు, తేనె చర్మానికి తేమని అందిస్తే, అరటిపండు నిర్జీవంగా మారిన చర్మానికి తిరిగి జీవం పోస్తుంది.

**బాదంతో...** బాదంపై ఉండే పొట్టు తొలగించి కొద్దిగా పాలు జత చేసి మెత్తని పేస్ట్‌లా చేసుకోవాలిజ ఈ మిశ్రమాన్ని రోజూ ముఖం, మెడకి ప్యాక్‌లా వేసుకొని పూర్తిగా ఆరనివ్వాలి. ఆపై చల్లటి నీటితో శుభ్రం చేసుకుంటే చాలు.. ప్రకాశవంతమైన చర్మం మన సొంతమవుతుంది. అలాగే శీతాకాలంలో ఎదురయ్యే చర్మయ సమస్యల్నీ ఈ ప్యాక్ దూరం చేస్తుంది.

**శనగపిండి టొమాటోతో...** కొద్దిగా శెనగపిండి తీసుకొని అందులో తగినంత టొమాటో రసం వేసి మెత్తని పేస్ట్‌లా కలుపుకోవాలి. కావాలనుకుంటే ఇందులో కాస్త రోజ్‌వాటర్ కూడా జత చేసుకోవచ్చు. ఈ మిశ్రమాన్ని ప్యాక్‌లా అప్లై చేసుకొని 20 నిమిషాలు ఆరనిచ్చి చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇది చక్కని స్క్రబ్‌లా పనిచేసి చర్మంపై ఉన్న మృతకణాల్ని తొలగిస్తుంది. అలాగే నిర్జీవమైన చర్మానికి తిరిగి జీవం పోసి తాజాగా కనిపించేలా చేస్తుంది. చలికాలంలో నిర్జీవమైపోయిన చర్మాన్ని తిరిగి సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు.. గులాబీ రేకుల పేస్ట్, పచ్చిపాలు, రోజ్‌వాటర్, తేనె, చక్కెర, ఓట్స్, నిమ్మరసం, స్ట్రాబెర్రీ, క్యారట్స్, చాక్లెట్, వాల్‌నట్స్, కొబ్బరినూనె మొదలైన పదార్థాలు ఉపయోగించి కూడా ప్యాక్స్



తయారుచేసుకొని ఉపయోగించవచ్చు. వీటి వల్ల కూడ ఆ చలికాలంలో చర్మ సమస్యలన్నీ తొలగి పోయి ప్రకాశవంతంగా కనిపించే యచ్చు. ❑

# కోడిగుడ్డు సొనతో నిగనిగలాడే కురులు..

నిగ నిగలాడే నల్లటి వాలు కురులు అంటే ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి. ఈ రోజుల్లో ఆహారపు అలవాట్లతో పాటు మారుతోన్న జీవనశైలి ప్రభావం కురులపై కూడా పడుతోంది. వీటికి తోడు స్టైలింగ్ కోసం ఉపయోగించే ఉత్పత్తులు కేశాలను నిర్జీవంగా మార్చేస్తున్నాయి. దీనికి పరిష్కారంగా ఇంట్లోనే సులభంగా చేసుకునే హెయిర్‌ప్యాక్‌ను ప్రయత్నించి చూడండి.



**కావాల్సినవి :** కోడిగుడ్డు సొన-1, తేనె-ఒక చెంచా, ఆలివ్ ఆయిల్-ఒక చెంచా, ఆముదం నూనె-ఒక చెంచా, ఆర్గన్ ఆయిల్- ఒక చెంచా,

**తయారీ :** ముందు కోడిగుడ్డు సొన ఒక పాత్రలో వేసుకుని బాగా గిలకరించాలి. తర్వాత తేనె, ఆలివ్ ఆయిల్, ఆముదం నూనె, ఆర్గన్ ఆయిల్ కూడా ఏవసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకి పట్టించి అరగంట పాటు ఆరనివ్వాలి. తర్వాత మంచి షాంపూ, కండిషనర్‌తో జుట్టుని శుభ్రపరుచుకుంటే సరి. నిగనిగలాడే కురులు సొంతమవుతాయి. ❑

# ఈ కాలంలో చిన్నారి జాగ్రత్త

శీతకాలం వచ్చిందంటే చాలు.. జలుబు, దగ్గు, ఫ్లూ, జీర్ణ సంబంధిత సమస్యలు పిల్లల్ని వేధిస్తాయి. వీటి బారిన పడకూడదంటే చలికి చిక్కకూడదు. ఇందుకోసం కొన్ని జాగ్రత్తలు తప్పక తీసుకోవాలి.

చలికాలంలో చిన్నారులను



వెచ్చగా ఉంచే మందంగా ఉండే దుస్తుల్ని ఎంచుకోవాలి. వీటిల్లో కొన్ని గరుకుగా ఉండి అసౌకర్యం కలిగిస్తాయి. అందుకే, వీటిని వేసుకోవడానికి ఇష్టపడరు. బదులుగా మెత్తటి ఉన్నిరకాలైతే మేలు. ఈ కాలంలో పాదాలకూ, చేతులకూ మాయిశ్చరైజర్ రాసి గ్లవుజులు, సాక్సులూ వేయండి టోపీ కూడా తప్పనిసరి. మరీ తక్కువ ఉష్ణోగ్రతల మధ్య ఉండాల్సి వస్తే రూమ్ హీటర్‌ని వాడండి. బయటి ప్రాంతాలకు వెళ్లేటప్పుడు వారి పాకెట్లలో, సాక్సుల్లో బాడీవార్మర్ పౌచెస్ పెట్టండి. ఇవి చల్లదనాన్ని అడ్డుకుని వెచ్చగా ఉంచుతాయి.

❖. ఈ కాలంలో పిల్లలకి నువ్వులూ, అవిసెగింజల నూనెలతో మర్దనా చేయడం మంచిది. ఇవి శరీర ఉష్ణోగ్రతల్ని పెంచి జీర్ణ ప్రక్రియ వేగాన్ని పెంచుతాయి. మనసునీ ఉల్లాసంగా ఉంచుతాయి. శరీరానికి వసరమైన పోషకాలు అందించి చర్మం నిగనిగలాడేలా చేస్తాయి.

❖. చలి చిక్కుల్ని తప్పించుకోవడానికి పైపై జాగ్రత్తలు తీసుకుంటే సరిపోదు. పోషకాహారం తీసుకోవాలి. ముఖ్యంగా పసిపిల్లలైతే తప్పక తల్లిపాల ఇవ్వడం కాస్త ఎదిగినవారైతే పసుపు పాలు, అల్లం, నీళ్లు, పప్పుల సూపు, దుంప కూరలు, మొక్కజొన్న వంటివన్నీ ఆహారంలో భాగం చేస్తే చాలు. ఇవన్నీ ఒంటికి పోషకాలు అందించి చలి చిక్కుల్ని తప్పిస్తాయి. ఆరోగ్యంగా ఉంచుతాయి. ❑

# అతినిద్రకు అనేక కారణాలు



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,
సైకాలజిస్టు

**ప్రశ్న :** నాకు అతినిద్ర ఒక సమస్యగా పరిణమించింది. ఎప్పుడు పడితే అప్పుడు, ఎక్కడపడితే అక్కడ నిద్రవస్తోంది. నేను ఒక కంపెనీలో అనలిస్టుగా పనిచేస్తున్నాను. అతి నిద్రవల్ల సకాలంలో చేయాల్సిన పని చేయలేకపోతున్నాను. ఇంటి నుంచి మా ఆఫీసు 15 కిలో మీటర్ల దూరం ఉంటుంది. రోజు బస్సులు ఆటోలలో వెళ్లడం వల్ల ఆలస్యం అవుతున్నది. దీనివల్ల స్కూటీ కొనుక్కున్నాను. అయితే పది కిలోమీటర్లు ప్రయాణం చేయడం కూడ కష్టంగా ఉంటోంది. అంతలో నిద్ర వస్తోంది. బండి ఆపి కొంతసేపు ఎక్కడైనా కూర్చుని కునుకుతీయాల్సి వస్తోంది. దీంతో బస్సులోనే శ్రేయస్సు అనుకుని ప్రయాణం సాగించడం ప్రారంభించాను. అయితే నిద్రవల్ల దిగాల్సిన స్టేజి దాటి పోతున్నాను. ముందుకు వెళ్లిన తరువాత మేల్కొని బస్సుదికి వెనక్కి ఆటోలో వెళ్ళాల్సి వస్తోంది. అందుకని ఆటో మాట్లాడుకుని వెళ్తున్నాను. దీనివల్ల ఖర్చు పెరుగుతున్నది. ఇక ఆఫీసులోను నా పరిస్థితి అలాగే ఉంటోంది. పని చేస్తూ, చేస్తూ నిద్రలోకి జారుకుంటున్నాను. నా వయస్సు 31 సంవత్సారాలు బి.టెక్‌చదివాను నాకు ఆరోగ్య సమస్యలు లేవు. ఇంకా పెళ్ళి కాలేదు. ప్రభుత్వ ఉద్యోగం చేయాలని ఉంది. గ్రూప్ ఒన్ పరీక్షలకు సిద్ధం అవుతున్నాను. ఉన్నతమైన స్థితికి వెళ్ళాలన్న లక్ష్యంతో ఉన్నాను. రోజు శారీరక వ్యాయామాలు ధ్యానం చేస్తాను. ఎత్తు అయిదడుగులా మూడు అంగుళాలు ఉన్నాను. బరువు 5.4 కిలోలు ఉన్నాను. పని చేసినంత సేపు చలాకీగానే ఉంటాను. అయితే పని చేస్తూ చేస్తూ ఉండగానే నిద్రలోకి జారుకుంటున్నాను. ఇటీవల ఒక డాక్టరును సంప్రదించాను. ఆయన సంప్రదించాను. ఆయన ప్రాథమిక పరీక్షలు చేసారు. బిఎంఐ రక్తపోటు, నాడీస్పందన ఆకలి, జీర్ణం ప్రక్రియ లాంటివి అన్ని సాధారణంగా ఉన్నాయని చెప్పారు. ఏదైనా మానసిక ఆందోళన, ఒత్తిడి లేదా డిప్రెషన్ ఉండవచ్చని అసమానం వ్యక్తం చేశారు. ఒకసారి సైకియాట్రిస్టు లేదా సైకాలజిస్టును కలవమని సలహా ఇచ్చారు. నాకు అలాంటి మానసిక సమస్యలు ఏవీ లేవు. యే సమస్య లేకుండా అతి నిద్ర సమస్య ఎందుకు వచ్చిందో అర్థం కావడం లేదు. దీనికి తగిన పరిష్కార మార్గం చెప్పగలరు.

\- ఒక సోదరి, వెంకటగిరి



**జావాబు :** అమ్మా యే సమస్యా లేకుండా నిద్ర సమస్యలు తలెత్తవు. మీలో తప్పకుండా ఏవో శారీరక, మానసిక సమస్యలు ఉంటాయి. పూర్తి స్థాయి పరీక్షలు చేస్తేకాని స్పష్టంగా చెప్పలేరు. మీ సమస్యను హైపర్ సోమ్నియా అంటారు. దీనికి అనేక కారణాలు ఉంటాయి. రాత్రులలో తగినంత నిద్ర లేకపోతే పగటి నిద్రవచ్చే అవకాశం ఉంది. రాత్రుల్లో ఎక్కువ సేపు మేల్కోవడం లేదా కలత నిద్రవల్ల నిద్ర సరిపోదు. కనీసం ఎనిమిది గంటల నిద్ర అవసరం. అయితే ఆందోళన ఒత్తిడి, గురక, ఇతర సమస్యలవల్ల తగినంత హాయిగా లేదా ఘాఢంగా నిద్రపట్టదు. దీనితో రోజంతా నిద్రలేమి వెంటాడుతుంది. అలాగే అతిగా శ్రమించడం వల్ల కూడ శరీరం నీరసం నిస్సత్తువకు గురై నిద్ర ఆవహిస్తుంది కొందరిలో తక్కువ రక్తపోటు వల్ల కళ్ళుతిరగడం, నీరసం ఆవహించి పడుకోవాలనిపిస్తుంది. కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్న తరువాత సాధారణ స్థితికి వస్తారు. చెవిలో హోరు (టినటస్) సమస్య ఉన్న వారికి కూడ వేళాపాల లేకుండా నిద్రవచ్చే అవకాశాలు ఉన్నాయి. అలాగే థైరాయిడ్, ఇతర హార్మోన్ల అసమతుల్యత వల్ల కూడ అతినిద్ర సమస్య తలెత్తే అవకాశాలు ఉన్నాయి. పర్యావరణ, కాలుష్య సమస్యలు కూడ శరీరం, మనసుపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయి. కొంతమందిలో షిఫ్ట్ మార్పుల సమస్యగా పరిగణమించవచ్చు. దీనివల్ల జీవ గడియారం దెబ్బతింటుంది. మత్తు పదార్థాలు నిద్రమాత్రలు, యాంటి హిస్టమిన్ లాంటి మందులు వాడే వారిలోను నిద్ర మత్తు కలుగుతుంది. అలాగే తీవ్రమైన మానసిక ఒత్తిడి, ఆందోళన డిప్రెషన్ ఉన్న వారిలో అతినిద్ర లేదా నిద్ర పట్టకపోవడం జరుగవచ్చు. సాధారణంగా రోజులో తొమ్మిది గంటల కంటే ఎక్కువ నిద్రపోయే వారిలో డిప్రెషన్ లేదా ఏదైనా శారీరక లోపం ఉంటుంది. కాబట్టి ఒకసారి పూర్తి పరీక్షలు చేసుకుంటే కాని సమస్య అర్థం కాదు. ఇక మీ విషయానికి వస్తే మీరు శారీరకంగా ఆరోగ్యవంతంగా ఉన్నారని భావించాలి. ఏదైనా అనుమానం ఉంటే డాక్టరు ఇతర పరీక్షలు చేయించుకోమని సలహా ఇచ్చేవారు. కాబట్టి మీరు మానసిక సమస్యల కోణంలో ఆలోచించండి. మీరు చేస్తున్న ఉద్యోగం పట్ల అసంతృప్తితో ఉన్నారా? అధికంగా పనిచేయవలసి వస్తోందా? దీనివల్ల ఒత్తడికి గురవుతున్నారా విశ్లేషించుకోండి. అలాగే గ్రూప్ ఒన్ పరీక్షల పట్ల ఆందోళన చెంది ఒత్తిడి పెంచుకుంటున్నారా అన్నది పరిశీలించండి. ఉద్యోగం, పెళ్ళి ఆలస్యం కావడం లాంటి అంశాల వల్ల అంతర్లీనంగా డిప్రెషన్‌కు గురి అవుతున్నారేమో పరిశీలించండి. ముందు సైకాలజిస్టును కలిసి కౌన్సెలింగ్ తీసుకోండి. తరువాత అవసరం అనిపిస్తే సైకియాట్రిస్టును కలవవచ్చు. ❑

వ్యధ

# ముత్యాల ముగ్గు



21 చుక్కలు1 వచ్చేవరకు సరిచుక్క



జె. శివాని
హైద్రాబాద్





కామిడి శ్రీదేవిరెడ్డి
పరకాల, వరంగల్

21 చుక్కలు 1 వచ్చేవరకు సరి చుక్క

**ముగ్గులకు ఆహ్వానం:** మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్ : cheli@vaartha.com

# 153 పరుగులకే భారత్ ఆలౌట్

## రెండో టెస్ట్‌లో చెలరేగిన భారత్ పేసర్లు




**కేప్‌టౌన్:** దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 34.5 ఓవర్లలో 153 పరుగులకే ఆలౌట్ అయింది. ఈక్రమంలో భారత్ 98 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. మొదటి ఇన్నింగ్స్‌లో ఆతిథ్య జట్టు 55 పరుగులకేచేతులెత్తేసిన సంగతి తెలిసిందే. టీ విరామసమయానికి 111/4 స్కోరుతో నిలిచిన టీమిండియా చివరి సెషన్‌లో అనూహ్యంగా కుప్పకూలింది. భారత్ తన చివరి ఆరువికెట్లను 11 బంతుల వ్యవధిలో 153 పరుగులవద్దనే కోల్పోవడం విశేషం. లుంగి ఎంగిడి, రబాడ వరుసగా వికెట్లు తీసి మ్యాచ్‌ను మలుపుతిప్పారు. ఎంగిడి ఒకే ఓవర్‌లో కెఎల్‌రాహుల్‌ను 8 పరుగులవద్ద, రవీంద్రజడేజా, జస్‌ప్రీత్ బుమ్రాలను పరుగులు లేకుండానే పెవిలియన్‌కు పంపించాడు. రాహుల్ వికెట్‌కీపర్ వెరినేకు క్యాచ్ ఇవ్వగా జడేజా, బుమ్రా స్లిప్‌లో మార్కో జాన్‌సెన్‌కు చిక్కారు. రబాడా వేసిన తర్వాతి ఓ వర్‌లో కోహ్లీ 46 పరుగులుచేసాడు. 59 బంతుల్లో ఆరుఫోర్లు ఒకిసిక్స్‌చేసి మార్క్‌క్రమ్‌కు క్యాచ్ ఇచ్చాడు. అదే ఓవర్‌లో సిరాజ్ పరుగులు లేకుండా రనౌట్ అయ్యాడు. ప్రసిద్‌కృష్ణ చివరి వికెట్‌గా క్రీజును వీడాడు. భారత బ్యాటర్లలో కోహ్లీతోపాటురోహిత్‌శర్మ 39 పరుగులుచేసాడు. శుభ్‌మన్‌గిల్ 36 పరుగులుచేసాడు. మిగిలిన బ్యాటర్లు సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితం అయ్యారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో రబాడా, ఎంగిడి, నంద్రీ బర్గర్ మూడేసి వికెట్లుతీసారు. కాగా ఆతిథ్య జట్టు 55 పరుగులకే చేతులెత్తేసింది. 135ఏళ్ల కిందటి చెత్తరికార్డును తిరగరాసుకుంది. 1889లో ఇంగ్లండ్‌పై 84 పరుగులు తర్వాత స్వదేశంలో టాస్‌గెలిచి తొలుత బ్యాటింగ్‌చేస్తూ స్వల్ప స్కోర్‌చేసిన ఘనత దక్షిణాఫ్రికాదే. భారత్‌పేసర్లు మహనమద్‌సిరాజ్ వికెట్ల పరంపరను కొనసాగించారు. ముకేష్‌కుమార్, జస్ప్రీత్ బుమ్రా నిప్పులు చెరుగుతూ టెస్ట్‌క్రికెట్‌ను అవమానించినందుకు సఫారీలపై ప్రతీకారం తీర్చుకున్నారు. భారతపేస్‌త్రయం ధాటికి సఫారీలు లంచ్‌విరామంలోపే కుప్పకూలారు. ఇప్పటివరకూ పటిష్టంగా కనిపించిన సౌతాఫ్రికా టెస్ట్‌లను అవమానించిన తర్వాత ఇలా కుప్పకూలడంతో టెస్ట్‌క్రికెట్ ఫ్యాన్స్ ఆనందంతో ఉన్నారు. టెస్ట్‌లంటే గౌరవం లేనివారికి లాంటి శాస్తి జరగాల్సిందేనని చురకలువేసారు. తొలి ఇన్నింగ్స్‌లో 55 పరుగులకే ఆలౌట్ చేసిన తర్వాత భారత్ 153 పరుగులకు ఆలౌట్ అయింది.



# టీమిండియా చెత్తరికార్డు

## ఆరుగురు బ్యాటర్లు డకౌట్

**కేప్‌టౌన్:** ప్రొటీస్‌జట్టుతోజరుగుతున్న రెండో టెస్ట్‌లో టీమిండియా చెత్తరికార్డు నమోదుచేసింది. ఆరుగురు బ్యాటర్లు ఒకే టెస్ట్‌లో డకౌట్ కావడంతో 153 పరుగులకే టీమిండియా ఆలౌట్ అయింది. పేస్‌కు అనుకూలంగా ఉన్న పిచ్‌పై బౌలర్లు చెలరేగడంతో బ్యాటర్లు బెంబేలెత్తిపోయారు. కగిసో రబాడా 3/38, లుంగి ఎంగిడి 3/30, సంద్రే బర్గర్ 3/42 మూడేసి వికెట్లతో భారత్ పతనాన్ని శాసించారు. టీమిండియాలో కోహ్లీ 59 బంతుల్లో ఆరుఫోర్లు సిక్స్‌తో 46 చేస్తే శుభ్‌మన్‌గిల్ 55 బంతుల్లో ఐదుఫోర్లతో 36 చేసాడు. రోహిత్‌వర్మ 50 బంతుల్లో ఏడుఫోర్లతో 39 రెండంకెల స్కోరుచేసాడు. మిగిలినవారంతాకూడా దారుణంగా విఫలం అయానయరు. కెఎల్‌రాహుల్ ఒక్కడే ఎనిమిది పరుగులుచేసాడు. మిగిలిన వారంతా కూడా ఖాతా తెరవలేదు. మొత్తం ఆరుగురు బ్యాటర్లు డకౌట్ అయ్యారు. 153పరుగులతో పటిష్టంగానేకనిపించిన భారత్ తర్వా 11 బంతుల వనయవధిలో ఒక్కపరుగు కూడా జోడించకుండా చివరి ఆరువికెట్లునష్టపోయింది. ఇలా ఒకేస్కోర్‌వద్ద ఆరువికెట్లు కోల్పోవడం ఇదే మొదటిసారి. వీరిలో రవీంద్రజడేజా, జస్‌ప్రీత్‌బుమ్రా, మహనమద్‌సిరాజ్, ప్రసిద్‌కృష్ణలు అసలు ఖాతా తెరవలేకపోయారు.

# బిగ్‌బాష్ లీగ్‌లో లారీ ఇవాన్స్ తూఫాన్!



**లండన్:** బిగ్‌బాష్ లీగ్ 2023-24లో మరో మెరుపు ఇన్నింగ్స్ నమోదయింది. అడిలైడ్ స్ట్రైకర్స్‌తో ఈరోజు జరిగిన మ్యాచ్‌లో పెర్త్ స్కార్చర్స్ ఆటగాడు లారీ ఇవాన్స్ సుడిగాలిఇన్నింగ్స్ ఆడాడు. ఈ మ్యాచ్‌లో 289 బంతులు ఎదుర్కొన్న ఈవాన్స్ ఏడు ఫోర్లు, ఏడు సిక్సర్ల సాయంతో అజేయమైన 85 పరుగులుచేసాడు. ఇవాన్స్ తన అర్ధసెంచరీని కేవలం 18 బంతుల్లోనే పూర్తిచేసాడు. బిబిఎల్‌లో పెర్త్ స్కార్చర్స్ తరపున ఇదే ఫాస్టెస్ట్ ఫిఫ్టీ కావడం విశేషం.ఇవాన్స్ విధ్వంసానికి తొలుత బ్యాటింగ్‌చేసిన స్కార్చర్స్ నిర్ణీత 20ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 211 పరుగులు భారీ స్కోర్‌చేసింది. ఈవాన్స్‌తోపాటు వైట్‌మాన్ 31, ఆరోన్ హార్డీ34, జోస్‌ఇంగ్లిస్ 26లు ఒకమోస్తరు స్కోర్లుచేసారు. స్ట్రైకర్స్ బౌలర్లలో థార్టన్ ఓవర్టన్ తలో 2వికెట్లుతీసారు. తర్వాత భారీ లక్ష్యఛేదనలో స్ట్రైకర్స్ కెప్టెన్ మాథ్యూ 74పరుగులు చేసాడు. షార్ట్ ఔట్ అయిన తర్వాత వరుసక్రమంలో జట్టు వికెట్లునష్టపోయింది. 19.2 ఓవర్లలో 169 పరుగులకు ఆలౌట్ అయి 42 పరుగుల తేడాతో ఓటమి పాలయింది. లాన్స్ మోరిస్ ఐదు వికెట్లతో స్ట్రైకర్స్ పతనం శాసించాడు. జైరిచర్‌డ్సన్ రెండువికెట్లు, ఆండ్రూ టై రెండు వికెట్లు, బెహ్రెన్‌డబార్ఫ్ ఒక వికెట్ తీసి స్ట్రైకర్స్‌ను దెబ్బతీసారు. స్ట్రైకర్స్ ఇన్నింగ్స్‌లో క్రిస్ లిన్27, థామస్ కెల్లీ29,చ ఆడమ్ హోస్ 13 పరుగులు మాత్రమే చేయలిగారు.



# కేప్‌టౌన్‌లో చెలరేగిన సిరాజ్

## 15 పరుగులిచ్చి 6 వికెట్లు డౌన్

**కేప్‌టౌన్:** కొత్తఏడాదిలో టీమిండియాకి అదిరే బోణీ దక్కింది. 2023లో ఆడిన చివరిటెస్టు మ్యాచ్‌లో చిత్తుగా ఓడించిన దక్షిణాఫ్రికాకు రెండో టెస్టు ఆటలో తొలిరోజే చుక్కలుచూపించింది. మహ్మద్ సిరాజ్ నిప్పులు చెరిగే బంతులు వేయడంతో దక్షిణాఫ్రికాను 55 పరుగులకే ఆలౌట్‌చేసింది.కేప్‌టౌన్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా డీన్ ఎల్గార్ ఏమాత్రం సంకోచించకుండా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. గత మ్యాచ్‌లో ఆడినట్లే భారీ స్కోరు టార్గెట్ అయినా టీమిండియా పేసర్ మహ్మద్‌సిరాజ్ కకావికలంచేసాడు. ప్రొటీస్ బ్యాటర్లను పెవిలియన్‌కు క్యూకట్టించాడు. రెండో ఓవర్‌లోనే ఎయిడెన్‌మార్‌క్రమ్‌ను ఔట్‌చేసాడు. తర్వాత మరో ఓవర్‌లో దక్షిణాఫ్రికా కెప్టెన్ డీన్ ఎల్గార్‌ను క్లీన్‌బౌల్డ్‌చేసాడు. సిరాజ్‌తో జతకలిసిన బుమ్రాకూడా డెబ్యూ ప్లేయర్‌ట్రిస్టన్ స్టబ్స్‌ను మూడు పరుగులకే ఔట్‌చేసాడు. తర్వాత వెంటనే సిరాజ్ టోనీ డీజోర్జిని రెండుపరుగులవద్ద ఔట్‌చేయడంతో దక్షిణాఫ్రికా పీకల్లోతు కష్టాల్లో పడిపోయింది. తర్వాత బెడింగ్‌హామ్‌ను 12 పరుగులవదనద పెవిలియన్‌కు చేర్చాడు. మార్కోజాన్సెన్‌సైతం అదే ఓవర్‌లో ఔట్ అయ్యాడు. దీనితో 16 ఓవర్లుముగిసేసరికి దక్షిణాఫ్రికా ఆరువికెట్లనష్టానికి 34 పరుగులుచేసింది. ఏకధాటిగా 9 ఓవర్లు వేసిన సిరాజ్ మొత్తంగా 15 పరుగులు ఇచ్చి ఆరువికెట్లుతీసాడు.

# జంతర్‌మంతర్‌లో ముగ్గురు రెజ్లర్లపై నిరసన




**న్యూఢిల్లీ:** దేశరాజధాని ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద అనూహ్యనిరసన మొదలైంది. తమ కెరీర్‌లోకీలకమైన ఒకేడాదినికోల్పోయామంటూ వందల సంఖ్యలో జూనియర్ రెజ్లర్లు ఆందోళనచేసారు. దిగ్గజ కుస్తీయోధులయిన భజరంగ్‌పూనియా, సాక్షిమాలిక్, వినేశ్‌పొగాట్లే కారణమని వారు ఆరోపించారు. ఉత్తరప్రదేశ్, హరియాణా, ఢిల్లీకి చెందిన జూనియర్ రెజ్లర్లు బస్సుల్లో జంతర్‌మంతర్‌కు చేరుకున్నారు. వారంతా పూనియా, సాక్షి, వినేశ్‌కు వ్యతిరేకంగా నినాదాలుచేసారు. ఈ ముగ్గురు రెజ్లర్ల నుంచి మారెజ్లింగ్‌ను కాపాడండి అనియునైటడ్ వరల్డ్ రెజ్లింగ్‌ను అభ్యర్థిస్తూ బ్యానర్లు ప్రదర్శించారు. ఏడాదిక్రితం స్టార్ రెజ్లర్లు ఇదే వేదిక వదనద నిరసనకు దిగారు.

భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్‌పై లైంగిక ఆరోపణలుచేస్తూ ఆందోళన చేపట్టారు. ఫలితంగా సమాఖ్య కార్యకలాపాలు తాత్కాలిక కమిటీచేతిలోకి వెళ్లిపోయాయి. బ్రిజ్‌భూషణ్ రెజ్లింగ్ రాజకీయాలకు దూరం అయ్యాడు. ఏడాది తర్వాత ఆముగ్గురిపై జూనియర్ రెజ్లర్లు ఇపుడు నిరసనకు దిగారు.



# టాప్ టెన్‌లోకి విరాట్ కోహ్లీ!

**దుబాయి:** ఐసిసి టెస్ట్‌ర్యాంకులు విడుదలచేసింది. భారత స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లీ టాప్10లోకి అడుగుపెట్టాడు. దాదాపు రెండేళ్ల తర్వాత తొలి పదిస్థానాల్లోకి రావడం విశేషం. చివరిసారిగా 2022మార్చిలో టాప్10లో ఉన్నాడు. ప్రస్తుతం విడుదలచేసిన ర్యాంకుల్లో విరాట్‌కోహ్లీ తొమ్మిదోస్థానానికి చేరుకున్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన తొలిటెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో 38 పరుగులు రెండో ఇన్నింగ్స్‌లో 76 పరుగులు చేయ డంతో నాలుగు స్థానాలను మెరుగుపరిచాడు. టాప్ పదిలో ఉన్న ఏకైకభారత బ్యాటర్ విరాట్‌కోహ్లీకావడం గమనార్హం. కెప్టెన్ రోహిత్‌శర్మ పదినుంచి 14వ ర్యాంకుకు పడిపోయాడు. గత సంవత్సరంనుంచి క్రికెట్‌కు దూరంగా ఉంటున్న రిషబ్‌పంత్ 15వ స్థానంలో నిలిచాడు. దక్షిణాఫ్రికాపై సెంచరీసాధించిన కెఎల్‌రాహుల్ 11 స్థానాలు మెరుగుపరుచుకుని 51వ ర్యాంక్‌కు చేరుకున్నాడు. ఇక టెస్టు బౌలింగ్ విభాగంలో రవిచంద్రన్ అశ్విన్ 872 పాయింట్లుతో అగ్రస్థానంలో ఉన్నాడు. భారత్‌పై తొలతి టెస్టులో ఐదు వికెట్లప్రదర్శనచేసిన దక్షిణానరఫికా పేసర్‌కగిసో రబాడా 854 రెండోస్థానానికి చేరాడు. పాక్‌పై అద్భుతప్రదర్శనచేసిన పాట్‌కమ్మిన్స్ 841 మూడోస్థానంలో ఉన్నాడు. టెస్టు క్రికెట్ ఆల్‌రౌండర్ల జాబితాలో రవీంద్ర జడేజా 774పాయింట్లుతో అగ్రస్థానంలో ఉండగా అశ్విన్ 348 పాయింట్లతో రెండోస్థానంలోకొనసాగుతున్నాడు. యువ ఆల్‌రౌండర్ అక్షర్‌పటేల్ 291 పాయింట్లతోఐదోస్థానంలోకి వచ్చాడు.

# వాణిజ్యం

# చమురు ధరల తగ్గింపు పుకార్లే: కేంద్ర మంత్రి క్లారిటీ




**న్యూఢిల్లీ, జనవరి 3:** సార్వత్రిక ఎన్నికల ముందు చమురు ధరలను కేంద్రం తగ్గిస్తుందంటూ వస్తున్న ప్రచారాన్ని కేంద్రం ఖండించింది. చమురు ధరల తగ్గింపుపై జరుగుతున్న ప్రచారం అనేది పూర్తిగా ఊహాజనితమని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పురీ పేర్కొన్నారు. చమురు ధరల తగ్గింపుపై ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో ఎలాంటి చర్చలూ జరగలేదని బుధవారం విలేకరుల సమావేశంలో స్పష్టతనిచ్చారు. ఓ వైపు అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గడం, మరోవైపు సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతుండడంతో కేంద్రం పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తుందంటూ వార్తలు వచ్చాయి. లీటరుకు రూ.6 మేర తగ్గే అవకాశం ఉందని ప్రచారం జరిగింది. ఒకప్పటితో పోలిస్తే చమురు ధరలు గరిష్టాల నుంచి భారీగా తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో ఆ మేర వినియోగదారులకు ప్రయోజనాన్ని బదిలీ చేయాలని ప్రభుత్వం యోచిస్తోందంటూ వార్తలు వచ్చాయి. అయితే అలాంటిదేమీ లేదంటూ ప్రచారానికి పురీ చెక్ పెట్టారు. అంతర్జాతీయంగా చమురు ధరలు మార్కెట్‌లో ఎప్పటికప్పుడు చమురు ధరలు తీవ్రమైన ఒడుదుడుకులు ఎదుర్కొంటూ ఉంటాయని చెప్పారు. అలాంటి స్థితిలో ఏ ప్రభుత్వానికి అయినా చమురు ధరలు తగ్గించడం కష్టంతో కూడుకున్న వ్యవహారమన్నారు. ఒడుదుడుకుల కారణంగా అటు అభివృద్ధి చెందిన పొరుగు దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు అమాంతం పెరిగాయని అన్నారు. భారత్‌లో మాత్రం ధరలు స్థిరంగా ఉన్నాయని గుర్తుచేశారు. దక్షిణాసియా దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు 40-80 శాతం మేర పెరిగాయని, పశ్చిమ దేశాల్లోనూ ధరలు పెరిగాయని చెప్పారు. అదే సమయంలో భారత్‌లో 2021 నవంబర్, 2022 మే నెలలో రెండుసార్లు చమురు ధరలు తగ్గాయని మంత్రి గుర్తు చేశారు. భారత్ ప్రస్తుతం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద చమురు, ఎల్‌పిజి దిగుమతిదారుగా ఉందని పురీ చెప్పారు. ఎల్‌ఎన్‌జి దిగుమతి, రిఫైనరీ, ఆటోమొబైల్ మార్కెట్‌పరంగా నాలుగో స్థానంలో ఉందన్నారు. ప్రపంచ

**న్యూఢిల్లీ, జనవరి 3:** అదానీ-హిండెన్‌బర్గ్ వివాదం విషయంలో అదానీ గ్రూపునకు సుప్రీం కోర్టులో ఊరట లభించింది. ప్రముఖ బిలియనీర్ జార్జ్ సోరోస్ నేతృత్వంలోని ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ నివేదిక ఆధారంగా మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి దర్యాప్తును అనుమానించలేమని బుధవారం కోర్టు వెల్లడించింది. ఈ మేరకు సెబి చేస్తోన్న దర్యాప్తులో జోక్యం

## సెబి దర్యాప్తులో జోక్యం చేసుకోలేం: అదానీ-హిండెన్ బర్గ్ కేసులో సుప్రీం

చేసుకోవడానికి నిరాకరించింది. ఈ కేసు విచారణను సెబి నుంచి సిట్‌కు బదిలీ చేయడానికి తగిన ఆధారాలు లేవని పేర్కొంది. మిగిలిన దర్యాప్తును మూడు నెలల్లోగా పూర్తి చేయాలని నియంత్రణ సంస్థను ఆదేశించింది. హిండెన్‌బర్గ్ వివాదానికి సంబంధించి 24 కేసుల్లో 22 కేసుల విచారణను సెబి పూర్తి చేసింది. మిగతా రెండు కేసుల్లో మూడు నెలల్లోగా దర్యాప్తు పూర్తి చేయాలని సుప్రీం ఆదేశాలు జారీచేసింది. అలాగే షార్టింగ్ విషయంలో హిండెన్‌బర్గ్ మార్కెట్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిందా? లేదా? అని తనిఖీ చేయాలని ప్రభుత్వాన్ని, సెబిని ఆదేశించింది. 'వార్తా పత్రికలు, థర్డ్ పార్టీ నివేదిక ఆధారంగా సెబీని ప్రశ్నించలేం. వాటిని ఇన్‌పుట్స్‌గా పరిగణించవచ్చు. సెబి దర్యాప్తును అనుమానించడానికి అవి ఆధారాలు కావు అని కోర్టు వ్యాఖ్యానించింది. అదానీ గ్రూప్ తన షేర్లలో అవకతవకలకు పాల్పడుతోందని, ఖాతాల్లోనూ మోసాలు చేస్తోందంటూ హిండెన్ బర్గ్ ఇచ్చిన నివేదిక తీవ్ర దుమారానికి దారి తీసిన విషయం విదితమే. దీనికి సంబంధించి దాఖలన పలు పిటిషన్లను విచారించిన సుప్రీంకోర్టు, నాలుగు పిటిషన్లపై తీర్పును వెలువరించింది. తీర్పుపై అదానీ గ్రూప్ స్పందించింది. చివరకు సత్యమే గెలిచిందంటూ చైర్మన్ గౌతమ్ అదానీ సంతోషం వ్యక్తం చేశారు. అదానీ-హిండెన్‌బర్గ్ వివాదంపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో గ్రూప్‌లోని నమోదిత కంపెనీల షేర్ల విలువ బుధవారం గణనీయంగా పెరిగింది. అత్యధికంగా అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ షేరు ధర ఓ దశలో 18శాతం వరకు లాభపడింది. గ్రూప్‌లోని ప్రధాన కంపెనీ అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరు 9శాతానికిపైగా పుంజుకుంది. ఈ ఒక్కరోజు 10 నమోదిత సంస్థల మార్కెట్ విలువ ఓ దశలో రూ.1.18లక్షల కోట్ల వరకు పెరిగినట్లు మార్కెట్ వర్గాలు వెల్లడించాయి.

# శ్రీ బాలాజీ వాల్వ్ లిస్టింగ్ ర్యాలీ

**ముంబై, జనవరి 3:** శ్రీ బాలాజీ వాల్వ్ కాంపోనెంట్స్ సంస్థ కొత్త సంవత్సరంలో వచ్చిన ఎస్ఎంఇ ఐపిఒ బలమైన లిస్టింగ్ నమోదు చేసింది. దీంతో ఇన్వెస్టర్లకు విపరీతమైన రాబడులను అందించింది. షేర్లు బిఎస్ఇలో 90శాతం ప్రీమియం ధరతో రూ.190 వద్ద జాబితాఅయింది. అయితే లిస్టింగ్ తర్వాత కంపెనీ షేర్ ధర రూ.199.50కి చేరుకుంది. దీంతో పెట్టుబడిదారులు డబ్బు కొన్ని క్షణాల్లోనే 100శాతం లాభాన్ని అందించింది. బిఎస్ఇఎస్ఎంఇ కేటగిరీలో వచ్చిన ఐపిఒను కంపెనీ గరిష్ట ప్రైస్ బ్యాండ్ దర రూ.100 వద్ద అలాట్ చేసింది. వాస్తవానికి ఐపిఒ ఇష్యూ డిసెంబరు 27న తెరవబడి డిసెంబరు 29న ముగిసింది. ఈక్రమంలో బుధవారం బిఎస్ఇ ఎస్ఎంఇ కేటగిరీలో షేర్లు జాబితా అయ్యాయి. ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ పరిశీలిస్తే, రిటైల్ కేటగిరీలో 169.95 రెట్లు, అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారుల విభాగంలో 70.04 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల విభాగంలో 799.70రెట్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ మార్కెట్ నుంచి రూ.21.60 కోట్లను సమీకరించింది. ఇందుకోసం పూర్తిగా తాజా ఈక్విటీ షేర్లను ఇష్యూ చేసింది. ఐపిఒ నుంచి సేకరించిన నిధులను సాధారణ కార్పొరేట్ అవసరాలు, వర్కింగ్ కేపిటల్ అవసరాలు, అదనపు ప్లాంట్ యంత్రాల ఏర్పాటు కోసం ఉపయోగించాలని కంపెనీ యోచిస్తోంది.

# భారత్ విదేశీ చెల్లింపుల సమతౌల్యం భేష్: గోల్డ్‌మన్ శాక్స్

**ముంబై, జనవరి 3:** భారత్ విదేశీ చెల్లింపుల సమతౌల్య పరిస్థితులు పటిష్టంగా ఉన్నాయని వాల్‌స్ట్రీట్ బ్రోకరేజ్ సంస్థ గోల్డ్‌మన్ శాక్స్ పేర్కొంది. మార్చితో ముగిసిన ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత్ కరెంట్ అకౌంట్ లోటు (క్యాడ్) ఒక శాతానికి పరిమితం అయ్యే అవకాశాలు, దేశంలోకి భారీగా విదేశీ పెట్టుబడుల ప్రవాహం, తగిన విదేశీ మారకద్రవ్య నిల్వలు, తక్కువ స్థాయి రుణభారం తమ అంచనాలకు కారణంగా పేర్కొంది. ఆయా అంశాల నేపథ్యంలో చెల్లింపుల సమతౌల్య మిగులు 39బిలియన్ డాలర్లుగా ఉంటుందని అంచనా వేస్తున్నట్లు తెలిపింది. ఈ సంవత్సరం ఐదుసార్లు అమెరికా ఫెడ్ ఫండ్ రేటును తగ్గించే అవకాశం ఉందని అంచనా. ఇది డాలర్ బలహీనతకు దారితీస్తుంది. దేశీయ విదేశీ సమతౌల్య పరిస్థితులకు ఇది మంచి పరిణామం. పలు సానుకూల అంశాల నేపథ్యంలో 2023-24 ఆర్థిక సంవత్సరం భారత్ క్యాడ్ అంచనాను ఒక దేశంలోకి నిర్దిష్ట కాలంలో వచ్చే విదేశీ మారకద్రవ్యం-దేశం నుంచి వెళ్లే విదేశీ మారకద్రవ్యం విలువల మధ్య నికర వ్యత్యాసం క్రితం 1.3శాతం నుంచి 1 శాతానికి తగ్గిస్తున్నాం. 2024-25 అంచనాలను 1.9శాతం నుంచి 1.3శాతానికి తగ్గిస్తున్నాం. 2024లో క్రూడ్ బ్యారల్ ఆయిల్ 90డాలర్ల పైన ఉంటుందన్న తొలి అంచనాలను 81 డాలర్లకు తగ్గిస్తున్నాం. 2023 జనవరి-నవంబరు కాలంలో చమురు దిగుమతుల విలువ 164 బిలియన్ డాలర్లు. 2022 ఇదే కాలంలో ఈ విలువ 189 బిలియన్ డాలర్లు. తాజా సమీక్షాకాలంలో క్రూడాయిల్ ధరలు 18శాతం తక్కువగా ఉండడం విశేషం. సేవల ఎగుమతులు కూడా క్రితం అంచనాల కన్నా ఎంతో బాగున్నాయి. ఆయా అంశాలు ఎకానమీ విదేశీ చెల్లింపుల పటిష్టతకు దోహదపడే అంశాలు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ సరళతర ద్రవ్య విధానానికి శ్రీకారం చుట్టినప్పుడు, భారత్‌లోని బలమైన ఈక్విటీ పోర్ట్‌ఫోలియో ప్రవాహాలు జరుగుతాయి. జూన్ 2024 నుంచి జెపి మోర్గాన్ గ్లోబల్ గవర్నమెంట్ బాండ్ ఇండెక్స్‌లో బాండ్‌లు చేర్చినందున, బలమైన రుణ ప్రవాహాలకూ అవకాశం ఉంది. ప్రాంతీయ సప్లై చైన్ వైవిధ్యం నుంచి ప్రయోజనం పొందడం కొనసాగుతుంది. దీని వల్ల దేశంలోకి అధిక విదేశీ ప్రత్యక్ష ప్రవాహాలు కొనసాగుతాయి. బంగారం దిగుమతులు 2022-23లో 37 బిలియన్ డాలర్లు కాగా, 2023-24లో 44 బిలియన్ డాలర్లకు చేరవచ్చు. నవంబరు వరకూ ఈ విలువ 39.6 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అయితే క్రూడాయిల్ ధరలు తగ్గుదల, సేవల ఎగుమతుల కారణంగా బంగారం దిగుమతుల భారం సర్దుబాటు కానుంది. మొత్తంగా ఎగుమతుల పరిస్థితిలు స్థిరంగా ఉండే వీలుంది. చమురు, బంగారం యేతర దిగుమతులు మునుపటి అంచనాల కంటే స్వల్పంగా ఎక్కువగానే ఉన్నాయి. ఎలక్ట్రానిక్ వస్తువులు, యంత్రాల దిగుమతుల ఇందులో ప్రధానమైనవి. భారత్ విదేశీ మారకద్రవ్యనిల్వలు 11 నెలల దిగుమతులకు సరిపోతాయి. కొవిడ్‌కు ముందు కన్నా పరిస్థితి మెరుగుపడింది.



550 బిలియన్ డాలర్ల పైగా 10 సంవత్సరాల కనిష్టస్థాయిలో దేశీయ విదేశీ నిల్వలు కొనసాగడం హర్షణీయ పరిణామం. రూపాయితక్కువ అస్థిరతఉన్న కరెన్సీగా భావించవచ్చు. అయితే 'గోల్డిలాక్స్' పరిస్థితులు ఉన్నప్పటికీ, రూపాయి పలు ఆసియా కరెన్సీలతో పోలిస్తే దిగువ స్థాయి పనితీరును ప్రదర్శించే అవకాశం ఉంది. రాబోయే మూడు నుంచి ఆరు నెలల్లో డాలర్‌లో రూపాయి మారకపు విలువ 83-82 శ్రేణిలో ఉండే అవకాశం ఉంది.

# మస్క్ టేకోవర్‌పై వొడాఫోన్ క్లారిటీ

**వాషింగ్టన్, జనవరి 3:** ప్రపంచ కుబేరుల్లో ఒకరైన ఎలాన్ మస్క్ కంపెనీ స్టార్‌లింక్ అప్పుల్లో ఉన్న వొడాఫోన్ ఐడియా సంస్థలో వాటాను కొనుగోలు చేస్తుందనే వార్తలు వైరల్ అవుతున్నాయి. అందుకు సంబంధించిన ఫోటోలు, క్లిప్‌లు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. దాంతో టెలికం ఆపరేటర్ వొడాఫోన్ ఐడియా స్పందించింది. స్టార్‌లింగ్ తమ కంపెనీలో వాటా కొనుగోలు చేయడానికి సంబంధించి ఎలాంటి చర్చలు జరగడం లేదని టెలికం ఆపరేటర్ వొడాఫోన్ ఐడియా ప్రకటించింది. వాటా కొనుగోలుకు అవకాశం ఉందంటూ వచ్చిన వార్తల్లో నిజం లేదని స్పష్టం చేసింది. తాము కంపెనీకి సంబంధించిన అన్ని వివరాలను ఎప్పటికప్పుడు స్టాక్ ఎక్ఛేంజీలకు తెలియచేస్తామని పేర్కొంది. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలు నమ్మకూడదని చెప్పింది. ఏ సమాచారమైన అధికారిక వెబ్‌సైట్‌లో సరిచేసుకోవాలని తెలిపింది.



దేశంలో తొలి సారి టెలికం రంగంలో ప్రవేశించేందుకు స్టార్‌లింక్ వొడాఫోన్ ఐడియాతో జతకట్టవచ్చనే ప్రచారం వల్ల విఐ షేర్లు ఇటీవల భారీగా ర్యాలీ అయ్యాయి. స్టార్‌లింక్ భారత మార్కెట్‌లోకి ప్రవేశించేందుకు వీలుగా ప్రభుత్వం విఐలో తన 33.1 శాతం వాటాను మస్క్‌కు విక్రయించవచ్చని ఊహాగానాలు వచ్చాయి. మస్క్ వచ్చే వారం వైబ్రెంట్ గుజరాత్ బిజినెస్ సమ్మిట్‌కు హాజరయ్యేందుకు భారత్ రానున్న నేపథ్యంలో ఈ వార్తలకు ప్రాధాన్యం సంతరించుకుంది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు, గరిష్టాల వద్ద ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో సూచీలు వరుసగా రెండోరోజూ నష్టపోయాయి. మరోవైపు సుప్రీం తీర్పు నేపథ్యంలో అదానీ గ్రూప్ షేర్లు పుంజుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 535.88 పాయింట్లు నష్టపోయి 71,356.60 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 148.45 పాయింట్లు నష్టపోయి 21,517.35 పాయింట్ల వద్ద నిలిచింది. సెన్సెక్స్‌లో జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, ఇన్ఫోసిస్, విప్రో, టెక్ మహీంద్రా వంటి షేర్లు నష్టపోయాయి.




ఇండస్‌ఇండ్ బ్యాంకు, ఐటిసి, భారతీఎయిర్‌టెల్, ఎస్‌బిఐ, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు స్వల్పంగా పుంజుకున్నాయి. డాలరుతోమారకంలో రూపాయి విలువ రూ.83.28గా ఉంది. బ్యారెల్ బ్రెంట్‌చమురు ధర 75.42 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ షేరు 11శాతం, అదానీ టోటల్ గ్యాస్ 10శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 2.45శాతం, అదానీ గ్రీన్ ఎనర్జీ 6.08శాతం, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ 1.53శాతం, అదానీ పవర్ 4.99శాతం, అదానీ విల్మర్ 4.02శాతం, అంబుజా సిమెంట్ 0.76శాతం లాభపడ్డాయి. ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ బజాజ్ ఆటో షేర్ల బైబ్యాక్ చేపట్టే యోచనలో ఉంది. జనవరి 8న జరిగే బోర్డు సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకోనున్నట్లు బజాజ్ ఆటో తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. బైబ్యాక్ ప్రతిపాదన నేపథ్యంలో కంపెనీ షేర్లు ఒకే రోజు రూ.302 చొప్పున లాభంతో రూ.6,968 వద్ద స్థిరపడ్డాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.